# భారత శక్తి ®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 20 సంచిక:52 హైదరాబాద్, 8-8-2025, శుక్రవారం పేజీలు: 12 వెల: 1.00


## ఆ ఒక్క నియోజకవర్గంలోనే లక్ష నకిలీ ఓట్లు - రాహుల్ ఆరోపణలు

: కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. అనేక రాష్ట్రాల ఓటర్ల జాబితాలో నకిలీ వ్యక్తుల పేర్లు ఉన్నాయని ఆరోపించారు. ఎగ్జిట్ పోల్స్, ఒపీనియన్ పోల్స్‌కు వ్యతిరేకంగా ఎన్నికల ఫలితాలు వస్తున్నాయని, హరియాణా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర ఫలితాలు తమ అనుమానాలకు బలం చేకూర్చాయని చెప్పారు. ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయని ఆరోపించిన ఆయన.. ఇందుకు సంబంధించి మీడియా సమావేశంలో ఆ వివరాలు వెల్లడించారు.“మహారాష్ట్రలో ఐదు నెలల్లోనే 40 లక్షల మంది ఓటర్లు నమోదయ్యారు. ఐదేళ్లలో నమోదైన వారి కంటే.. ఐదు నెలల్లో నమోదైన ఓటర్లే ఎక్కువ.

## నేటి భారతం...

ఒక వ్యక్తి పొగరుగా ఉన్నాడంటే..
ఆ వ్యక్తికి గర్వం ఎక్కువ అనుకోవడం పొరబాటు..
ఎందుకంటే అలాంటి వ్యక్తులే నిజాయితీగా ఉంటారు..
నిజాయితీకి పొగరు ఎక్కువ.. మొండితనం ఎక్కువ..
ఆత్మ గౌరవం కూడా ఎక్కువే..
ఇది చూడటానికి కొంచం కఠినంగా అనిపిస్తుంది..
కానీ అలాంటి వారి మనసు ఎంతో స్వచ్ఛంగా ఉంటుంది..
అదే దుర్మార్గులు ఎంతో వినయంగా ఉంటారు..
అణిగిమణిగి ఉంటారు.. కానీ ఎప్పుడోసారి కాటేస్తారు..
ఎదుటివారి జీవితాలను నిర్దయగా చిదిమేస్తారు..
ఇలాంటి వారిని గుర్తించడం చాలా కష్టం..
సరిగా ఎదుటివారిని అంచనా వేయకపోతే..
ఒక నిజాయితీ పరుడిని కోల్పోతాం..
లేదా ఒక దుర్మార్గుడికి బలైపోతాం..
సో.. బీ కేర్ ఫుల్..

**– బోయినపల్లి రమణా రావు, సీనియర్ జర్నలిస్ట్..**

# ఆధునిక ప్రపంచంలో విషమ సంస్కృతి..

## (పసి మొగ్గలను చిదిమేస్తున్న భయంకర ఆచారం)

బాల్యవివాహాలు.. ఇంత భయంకరమైన ఆచారం వేళ్ళూనుకుపోయింది.. కొంతమేర తల్లిదండ్రులకు అవగాహన వచ్చినా చాలా చోట్ల ఇంకా కొనసాగుతూనే ఉంది.. ప్రపంచమంటే సరిగా అర్థం కానీ వయసులో ఆడపిల్లలు పశువుల్లాంటి మొగవారి చేతుల్లో నలిగిపోతూనే ఉన్నారు.. ఇది ఒకప్పుడు ఆడపిల్లలకు సరైన రక్షణ లేకపోవడం.. ఆడపిల్లలు యవ్వనంలోకి ప్రవేశిస్తే కామాంధుల చేతుల్లో బలైపోతారనే భయంతో అప్పట్లో తల్లి దండ్రులు తమ బిడ్డలకు చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేసి అత్తారింటికి పంపుతూ ఉండేవారు.. అప్పటికే పెళ్లి అయిపోయుంటుంది కాబట్టి ముష్కరుల దృష్టి తమ పిల్లలపై పడకుండా వుంటుందనే ఉద్దేశ్యంతో బాల్యవివాహాలు చేసేవారు.. అయితే వారి ఉద్దేశ్యం మంచిదైనప్పటికీ.. ఎంతో వయసు తారతమ్యం ఉండటంతో భర్తలు చనిపోయే సమయానికి ఆడపిల్లలు మంచి వయసుకు వచ్చేవారు.. అప్పటినుండి భర్త కోల్పోయిన ఆడదానిగా జీవితాన్ని మోడువారిన వృక్షంలా, జీవచ్ఛవంలా గడపాల్సి వచ్చేది.. అదీ కాకుండా ఏమీ తెలియని వయసులో పెళ్లిళ్లు అవడం వలన భర్త అనే అధికారంతో ఆ పసిపిల్లలను అనుభవించేవారు.. ఆ వయసులో నరకాన్ని చూపించేవాళ్ళు.. దీంతో వయసుకు మించి భారం అనుభవించడం.. పిల్లల్ని కనడం, ఆరోగ్యాలు చెడిపోవడం లాంటి దారుణాలు జరుగుతుండేవి.. ఈ పద్ధతిని వ్యతిరేకించిన కొందరు మహానుభావులు బాల్యవివాహాలు వ్యతిరేకంగా పోరాటం చేసి కొంతమేర పరివర్తన తేగలిగారు.. కానీ ఈ దురాచారం ఇంకా కొన్ని ప్రాంతాల్లో కొనసాగుతుండటం దురదృష్టకరం.. దీనిని అందరూ వ్యతిరేకించాలని, ఆడ పిల్లల భవిష్యత్తును కాపాడాలని కోరుకుంటోంది “ ఫోరం ఫర్ యాంటి కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ “..



12లో

**అడ్డదారుల్లో ఉద్యోగాలు రావు.. 3038 పోస్టుల భర్తీకి కసరత్తు**



- ఇప్పటికీ పలు ప్రాంతాల్లో బాల్య వివాహాలు..
- చట్టాలు ఎన్ని ఉన్నా మూఢ నమ్మకాలు ఎక్కువ..
- చదువులేని వారికంటే.. చదువుకున్న వారిలోనే ఈ జాడ్యం..
- యుక్తవయసు వచ్చేలోగా ఒక అయ్యా చేతిలో పెట్టాలనే ఆత్రుత..
- వయసొచ్చిన ఆడపిల్లలు చెడిపోకూడదనే అంధవిశ్వాసం..
- ఇటీవల కూడా తెలంగాణాలో వెలుగు చూసిన దౌర్భాగ్యం..
- ఎవరెన్ని చెప్పినా తమ మొండి వైఖరి మార్చుకొని తల్లి దండ్రులు..
- కఠిన శిక్షలు ఆమలవుతున్నా మార్పు రాని వింత పోకడ..
- కొన్ని చోట్ల జరుగుతున్న బాల్య వివాహాలను అరికట్టడానికి తల్లిదండ్రుల్లో చైతన్యం తీసుకురావడానికి ప్రయత్నిస్తోంది “ ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ “



12లో




## ట్రాఫిక్ చక్రబంధంలో సైబర్ సిటీ

హైదరాబాద్:ఆగష్టు 07 ( భారత శక్తి ) :

నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. కూకట్‌పల్లి, మూసాపేట, అమీర్‌పేట, ఎస్ఆర్ నగర్, మధురానగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, ఖైరతాబాద్, కోఠి, మలక్‌పేట, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ తదితర ప్రాంతాల్లో వర్షం పడుతోంది. రోడ్లపైకి వరదనీరు చేరడంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. సైబర్ సిటీ ట్రాఫిక్ చక్రబంధంలో చిక్కుకుంది. మాదాపూర్, హైటెక్‌సిటీ, ఐకియా, బయోడైవర్సిటీ, గచ్చిబౌలి, రాయదుర్గం, కొండాపూర్ ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఖైరతాబాద్ నుంచి జూబ్లీహిల్స్, కొండాపూర్ మార్గంలో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్నారు. భారీ వర్షంతో జనజీవనం అస్తవ్యస్థమైంది.



**మెడికల్ కాలేజీలో గంజాయి కలకలం.. 9 మంది విద్యార్థులకు డ్రగ్స్ పాజిటివ్**

12లో



**బీసీ రిజర్వేషన్లను ఆ రెండు పార్టీలు అడ్డుకుంటున్నాయి: సీఎం**



## త్వరలో భారత పర్యటనకు పుతిన్..

త్వరలో భారత్ పర్యటనకు రానున్నట్లు తెలుస్తోంది. ఆయన పర్యటన తేదీలు ఖరారు చేస్తున్నట్లు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దొభాల్ వెల్లడించారు. ప్రస్తుతం రష్యా పర్యటనలో ఉన్న దొభాల్.. రష్యా భద్రతామండలి సెక్రటరీ సెర్గీ షోయిగుతో సమావేశమైన అనంతరం ఈ ప్రకటన చేశారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్ల నేపథ్యంలో భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌సుంకాలు విధించిన వేళ ఈ ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ ఏడాది చివర్లో పుతిన్ భారత్‌కు వచ్చే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై దండయాత్ర అనంతరం ఆయన భారత్‌కు రావడం ఇదే మొదటిసారి అవుతుంది. ఇదిలా ఉండగా.. గత ఏడాది ప్రధాని మోదీ, పుతిన్ రెండుసార్లు కలుసుకున్నారు. జులైలో ఇరుదేశాల శిఖరాగ్ర సమావేశానికి ప్రధాని మోదీ మాస్కోకు వెళ్లారు. ఆ సందర్భంలో ఆయన ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారం ‘ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆండ్రూ ది అపోస్టల్’ అందుకున్నారు. అక్టోబరులో బ్రిక్స్ సదస్సు సందర్భంగా కజాన్‌లో మరోసారి సమావేశమయ్యారు.




: రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నారనే కారణంతో భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 50శాతం సుంకాలు విధించడాన్ని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ తీవ్రంగా తప్పుబట్టారు. అమెరికా దిగుమతులపై కూడా భారత ప్రభుత్వం అలాంటి చర్యలే తీసుకోవాలన్నారు. గురువారం పార్లమెంటు వెలుపల ఆయన మీడియాతో మాట్లాడారు. అమెరికా విధించిన సుంకాలు మనపై కచ్చితంగా ప్రభావం చూపిస్తాయన్నారు. దాదాపు 90 బిలియన్ డాలర్ల మేర ఎగుమతులు జరుగుతున్నాయన్నారు. సుంకం ఎక్కువగా ఉన్నప్పుడు భారత్ వస్తువులు ఎందుకు కొనాలి అని కొనుగోలుదారులు కూడా ఆలోచిస్తారన్నారు.

# గ్రేట్ అమెరికానా... గ్రేవ్ అమెరికానా...

మేక్ అమెరికా గ్రేట్ అగైన్' నినాదంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశాలపై భారీగా ప్రతీకార సుంకాలు విధిస్తున్నారు. తమ దేశ ఆర్థిక పరిస్థితి మెరుగుపర్చుకోవాలని చూస్తున్నారు. ఎవడేమైపోతే నాటకేంటి అనుకుంటూ.. మిత్ర దేశాలను శత్రువుగా మార్చుకుంటున్నారు. ఇప్పటికే భారత్, చైనా వంటి దేశాల నుంచి దిగుమతులపై 25 శాతం వరకు సుంకాలు విధించారు. అయితే, ఈ ధోరణి అమెరికా ఆర్థిక వ్యవస్థపై విపరీత పరిణామాలను కలిగించే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ సుంకాలు అమెరికా స్టాక్ మార్కెట్లను దెబ్బతీసిన దాఖలాలు ఇప్పటికే కనిపించాయి, దీర్ఘకాలంలో ఇవి ఆర్థిక సంక్షోభానికి దారితీసే ప్రమాదం ఉంది. 25 శాతం సుంకాలు విధించడం వల్ల దిగుమతి వస్తువుల ధరలు గణనీయంగా పెరుగుతాయి, దీని ఫలితంగా అమెరికాలో ద్రవ్యోల్బణం స్వల్పకాలంలో 2.4 శాతం, దీర్ఘకాలంలో 1.2 శాతం పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ ధరల పెరుగుదల సామాన్య అమెరికన్లపై ఏడాదికి సుమారు రూ. 2 లక్షల అదనపు ఖర్చును మోపుతుంది. దిగుమతులు తగ్గినప్పటికీ, అమెరికా సొంతంగా ఈ వస్తువులను ఉత్పత్తి చేయలేకపోతే, అధిక ధరలకు దిగుమతులు చేసుకోవడం తప్పనిసరి అవుతుంది. ఈ భారం అమెరికా వినియోగదారులపైనే పడుతుంది, జేపీమోర్గాన్‌చేజ్ ఇన్‌స్టిట్యూట్ అంచనా ప్రకారం, ఈ సుంకాల వల్ల అమెరికా కంపెనీలపై సుమారు రూ. 7 లక్షల కోట్ల భారం పడవచ్చు. ఈ ఒత్తిడిని తట్టుకోవడానికి కంపెనీలు రెండు మార్గాలను ఎంచుకోవచ్చు. ఒకటి, వస్తువుల ధరలను పెంచడం.. రెండు, లాభాలను తగ్గించుకోవడం. ధరలు పెంచితే, వినియోగదారులపై భారం మరింత పెరుగుతుంది, లాభాలు తగ్గితే, కంపెనీల ఆర్థిక స్థిరత్వం దెబ్బతింటుంది. ఈ రెండు పరిస్థితులు అమెరికా ఆర్థిక వృద్ధిపై ప్రతికూల ప్రభావితం చూపుతాయి. ట్రంప్ సుంకాలకు ప్రతిగా ఇతర దేశాలు కూడా అమెరికాపై ప్రతీకార సుంకాలు విధించే అవకాశం ఉంది. ఇది అమెరికా ఎగుమతులను తగ్గించి, ఆర్థిక వ్యవస్థలో కీలక రంగాలను బలహీనపరుస్తుంది. నిపుణుల అంచనా ప్రకారం, అంతర్జాతీయ వాణిజ్యం 50 శాతం వరకు క్షీణించవచ్చు. అమెరికా ఎగుమతులు తగ్గడం వల్ల ఉపాధి అవకాశాలు, ఆర్థిక ఉత్పత్తి, మొత్తం జీడీపీపై తీవ్రమైన ప్రభావం పడుతుంది. ఈ వాణిజ్య యుద్ధం అమెరికా ఆర్థిక వ్యవస్థను మరింత ఒత్తిడిలోకి నెట్టవచ్చు. సుంకాల వల్ల జీడీపీ తగ్గడం, ద్రవ్యోల్బణం పెరగడం వల్ల అమెరికన్ డాలర్ విలువ బలహీనపడే అవకాశం ఉంది. కొందరు నిపుణులు డాలర్ విలువ 50 శాతం వరకు తగ్గవచ్చని అంచనా వేస్తున్నారు. ఈ సందర్భంలో బ్రిక్స్ దేశాలు (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా) స్వంత వాణిజ్య కరెన్సీని అభివృద్ధి చేసే అవకాశం ఉంది, ఇది డాలర్‌ను ప్రపంచ రిజర్వ్ కరెన్సీగా ఉన్న స్థానం నుంచి దిగజార్చవచ్చు. ఇది అమెరికా ఆర్థిక వ్యవస్థకు దీర్ఘకాలిక నష్టం కలిగిస్తుంది. దీంతో గ్రేట్ అమెరికా కాస్త గ్రేవ్(శ్మశానం) అమెరికాగా మారే ప్రమాదం ఉంది అమెరికా అధ్యక్షుడు.. ప్రస్తుత అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ తన అసహనం మరోసారి చూపించారు. భారత్‌పై ఇప్పటికే విధించిన 25 శాతం దిగుమతి సుంకాలను రెట్టింపు చేస్తూ.. వాటిని 50 శాతానికి పెంచనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఈ ప్రకటన భారత్‌కు ఆర్థికంగా భారీ షాక్‌గా మారనుంది. వైట్‌హౌస్‌కు చెందిన వర్గాల ప్రకారం.. రష్యా నుంచి భారత్ భారీగా చమురు దిగుమతి చేస్తోందన్న కారణంతో ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అమెరికా విధించిన ఆంక్షలను పక్కనబెట్టి, భారత్ రష్యాతో వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తోందన్నదే ప్రధాన కారణంగా పేర్కొంటున్నారు. భారతీయ ఉత్పత్తులపై 50 శాతం దిగుమతి సుంకం విధిస్తే.. టెక్స్‌టైల్, ఆటోపార్ట్స్, కెమికల్స్, స్టీల్, ఫార్మాస్యూటికల్స్ వంటి రంగాలు తీవ్రంగా ప్రభావితమవుతాయి. ఇప్పటికే అమెరికా మార్కెట్‌లో పోటీ పెరుగుతున్న నేపథ్యంలో, ఈ సుంకం పెంపుతో భారత దిగుమతులు మరింత ధర పెరిగి, వినియోగదారులకు దూరమవుతాయి.

ట్రంప్ నిర్ణయం అంతర్జాతీయ రాజకీయ వర్గాల్లో కూడా చర్చనీయాంశంగా మారింది. రష్యా?ఉక్రెయిన్ యుద్ధంతో ఇప్పటికే ప్రపంచ వాణిజ్యంలో గందరగోళం నెలకొన్న సమయంలో, భారత్‌పై ఈ విధమైన ఆర్థిక ఒత్తిడిని పెంచడం ప్రస్తుత పరిణామాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇందుకు సంబంధించి అధికారికంగా భారత ప్రభుత్వం నుంచి స్పందన ఇంకా రాలేదు. అయితే గతంలో కూడా ఇలాంటి పరిస్థితుల్లో భారత్ సంయమనం పాటిస్తూ వ్యూహాత్మకంగా వ్యవహరించిన సందర్భాలున్నాయి. తాజా నిర్ణయం నేపథ్యంలో కూడా కేంద్రం ఆర్థిక, విదేశాంగ శాఖలు తగిన చర్యలు తీసుకుంటాయని భావిస్తున్నారు. ట్రంప్ మరోసారి తన 'అమెరికా ఫస్ట్' విధానాన్ని పదిమార్లు బలంగా వెల్లడించారు. అయితే ప్రపంచ మిత్ర దేశాలతో సంబంధాలు పాడుచేయడం ఎంతవరకు సరైన విధానమో అనేది ప్రశ్నార్థకంగా మారింది. భారత్‌పై పెరిగిన ఈ సుంక భారం.. రెండు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలకు గండికొడతుందా? లేక భారత్ వ్యూహాత్మకంగా దీన్ని అధిగమిస్తుందా? అన్నది చూడాల్సి ఉంది.

# బరితెగిస్తున్న మద్యం మాఫియా

కాకినాడ, ఆగస్టు 7,

అబ్కారీ శాఖ, మద్యం దుకాణదారుల మధ్య అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వార్ జరుగుతోంది. ఇది చివరకు జిల్లా అబ్కారీశాఖ కార్యాలయం ముందు నిరసనకు దిగేలా చేసింది. బాబోయ్ వీళ్ల లంచాలు దోపిడీని మేము తట్టుకోలేకపోతున్నాం. నెలకు లక్ష రూపాయలు తెచ్చి ఇవ్వాలంటే ఎక్కడ తేవాలంటూ బహిరంగ విమర్శలకు మద్యం షాపు యజమానులు దిగారు. ఏకంగా దుకాణాలు బంద్ చేసి ఆపై షాపుల తాళాలు పట్టుకొచ్చి ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో అప్పగించి నిరసనకు దిగడం పెద్ద హైడ్రామాను తలపించింది. ఇదిలా ఉంటే మద్యం షాపుల పరిధిలో అనధికార బెల్ట్‌షాపులను విచ్చలవిడిగా నడుపుతున్నరని, ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు అమ్ముతుంటే చూస్తూ కూర్చోవాలా అన్నది ఎక్సైజ్‌శాఖ అధికారుల వాదన. మొత్తం మీద అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురంలో మాత్రం వీరి మధ్య యుద్ధం మామూలుగా జరగడం లేదని స్థానికులు చెవులు కొరుక్కుంటున్నారు. మద్యం దుకాణదారులమైన తమ నుంచి ఇష్టానుసారంగా డబ్బులు వసూళ్లు చేస్తున్నారంటూ మద్యం దుకాణదారులు తమ షాపులకు తాళాలు వేసి జిల్లా ఎక్సైజ్ శాఖ కార్యాలయం వద్ద? ధర్నాకు దిగారు. లక్షల రూపాయలు వెచ్చించి మద్యం షాపులు దక్కించుకున్న తమను ఎక్సైజ్ శాఖ అధికారులు తరచూ వేధింపులకు గురి చేస్తున్నారంటూ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలోని వైన్ షాపు నిర్వహకులు సోమవారం ఆందోళన చేపట్టారు. షాపులకు తాళాలు వేసి అమలాపురంలోని ఎక్సైజ్ శాఖ కార్యాలయం వద్దకు చేరుకుని తాళాలు ఎక్సైజ్ ఆఫీసులో ఇచ్చేసిన మద్యం షాపుల నిర్వాహకులు తమ నిరసన వ్యక్తం చేశారు. ఎక్సైజ్ అధికారుల వేధింపులు భరించలేకపోతున్నామని ప్రతి నెల షాపునకు రూ. లక్ష ఇవ్వాలని ఎక్సైజ్ అధికారుల డిమాండు చేస్తున్నారంటూ ఆరోపించారుప్రతినెల ఎక్సైజ్ అధికారులకు మామూళ్లు ఇవ్వకపోతే ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ మద్యం వ్యాపారాలు వాపోయారు. తరచూ తమపై ఎక్స్‌సైజ్ అధికారులు బెదిరింపులకు పాల్పడుతున్నారని కార్యాలయం అందోళన చేపట్టారు. షాపుల వద్ద మద్యాన్ని కొనుగోలు చేసే వారిని సైతం అరెస్టులు చేసి షాపులపై కేసులు కడుతున్నారని, ఇలాగైతే షాపులు మేము నడపలేమని ఎక్సైజ్ సిఐ కు తాళాలు అప్పగించి షాప్



యజమానులు తమ నిరసన తెలిపారుమద్యం దుకాణాల పరిధిలో విచ్చలవిడిగా అనధికార బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్నారని, ఎమ్మార్పీ రేటు కంటే అధికంగా లిక్కర్ విక్రయాలు జరుగుతున్నాయని, మా దాడుల్లో దొరికిన పలువురిపై కేసులు నమోదు చేశామని చెబుతున్నారు. అయితే ఈ దాడుల నేపథ్యంలోనే మద్యం దుకాణదారులు తమపై కక్షకట్టి నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నరని మండిపడుతున్నారు. మద్యం దుకాణదారుల నుంచి తాము లక్షల రూపాయలు వసూళ్ల చేస్తున్నారని కొందరు మద్యం దుకాణదారులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని చెప్పుకొస్తున్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మద్యం షాపు నిర్వహకులమైన తమ నుంచి భారీ ఎత్తులో మామూళ్లు వసూళ్లకు అధికారులు పాల్పడుతున్న?రని మద్యం షాపుల నిర్వాహకులు మండిపడుతున్నారు. మేమంతా సిండికేట్‌గా ఏర్పడి లక్షల రూపాయలు పోగేసి అధికారులుకు ఇవ్వాలట.. ఎమ్మార్పీ రేటు కంటే అధికంగా అమ్ముకున్నా మాట్లాడరట అని చెప్పు కొస్తున్నారని మద్యం షాపు నిర్వాహకులు చెబుతున్నారు. దీనిపై ఎక్సైజ్ సూపరింటెండెంట్ వివరణ కోరగా ఇది నిరాధారమైన ఆరోపణలని కొట్టి పడేశారు.. మద్యం దుకాణాల పరిధిలో విచ్చలవిడిగా బెల్టషాపులను నిర్వహిస్తున్నారన్న సమాచారంతో మాత్రమే తాము దాడులు చేశామని ఆయన చెప్పారు.

# సెప్టెంబర్ 1 నుంచి కొత్త బార్ పాలసీ

విజయవాడ, ఆగస్టు 7,

మద్యం పాలసీ అనగానే దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వాలైనా ఆదాయం గురించి చూస్తాయని... కానీ మద్యం పాలసీ అంటే ఆదాయమే కాదని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రజల ఆరోగ్యమే ముఖ్యమనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని స్పష్టం చేశారు. ఆల్కహాల్ కంటెంట్ తక్కువ ఉన్న మద్యం ద్వారా మద్యం వినియోగదారుల ఆరోగ్యాన్ని చాలా వరకు కాపాడవచ్చు అని సీఎం అన్నారు. మద్యం పాలసీ అంటే ఆదాయం మాత్రమే అని భావించొద్దని...ప్రజల ఆరోగ్యాలు ప్రధానమైన అంశమనే విషయాన్ని కూడా గుర్తుపెట్టుకోవాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో నాణ్యత లేని మద్యం కారణంగా కొన్ని లక్షల కుటుంబాలు నష్టపోయాయన్న విషయాన్ని గుర్తుచేశారు. పేదల ఇల్లు, ఒల్లు గుల్ల కాకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. సీఎం చంద్రబాబు సచివాలయంలో ఆబ్కారీ శాఖపై రివ్యూ చేశారు. మంత్రులు కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్, అధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు. ప్రస్తుతం ఉన్న బార్ పాలసీ గడువు తీరడంతో.... సెప్టెంబర్ 1 నుంచి కొత్త బార్ పాలసీ రావాల్సి ఉంది. అధికారులు సీఎంకు కొత్త పాలసీపై ప్రతిపాదనలు వివరించారు. మంత్రివర్గ ఉపసంఘం ఇచ్చిన నివేదిక, ప్రతిపాదనల ఆధారంగా కొత్త పాలసీకి రూపకల్పన చేసినట్లు సీఎం తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 840 బార్లు ఉన్నాయి. కొత్త పాలసీలో లాటరీ పద్ధతి ద్వారా బార్లకు అనుమతులు ఇస్తారు. 50 వేల లోపు జనాభా ఉంటే రూ. 35 లక్షలు, 5 లక్షల లోపు జనాభా ఉంటే రూ. 55 లక్షలు, 5 లక్షల పైన జనాభా ఉంటే రూ. 75 లక్షల చొప్పున లైసెన్స్ ఫీజు ఏడాదికి పెట్టాలనే సూచన మంత్రివర్గ ఉప సంఘం నుంచి వచ్చింది. కొత్త పాలసీలో అప్లికేషన్ ఫీజ్, లైసెన్స్ ఫీజు ద్వారా రూ. 700 కోట్ల ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేశారు. ప్రతి బార్ కు కనీసం 4 అప్లికేషన్లు రావాలనే నిబంధనను పెట్టనున్నారు. బార్ పాలసీలో కూడా గీత కులాలకు 10 శాతం బార్లు దక్కేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. లిక్కర్ షాపుల్లో ఎలా అయితే 10 శాతం వారికి ఇచ్చారో... అదే విధంగా బార్లలో కూడా ఆ వర్గాలకు బార్లు కేటాయించనున్నారు. పొరుగు రాష్ట్రాల పరిధిలో సరిహద్దుల్లో లిక్కర్ సేల్స్ పెరగడానికి గల కారణాలు కూడా అధికారులు సీఎంకు వివరించారు. ఏపీలో రేట్లు తగ్గడం, అన్ని బ్రాండ్లు అందుబాటులో ఉండడం, నాణ్యమైన మద్యం దొరకడంతో మన రాష్ట్రానికి చెందిన మద్యం వినియోగదారులు ఇక్కడే మద్యం కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. దీంతో మన దగ్గర సరిహద్దు ప్రాంతాల్లోని లిక్కర్ షాపుల్లో సేల్స్ పెరగగా.... పొరుగు రాష్ట్రాల్లో సేల్స్ తగ్గాయని అధికారులు తెలిపారు. గతంలో మన రాష్ట్రంలో నాణ్యమైన మద్యం లేకపోవడం, అధిక ధరలు, మంచి బ్రాండ్లు దొరక్క పోవడం వల్ల పొరుగు రాష్ట్రాలకు వెళ్లి మద్యం తాగేవాళ్లని గుర్తు చేశారు. మరోవైపు దీన్ని సొమ్ము చేసుకోవడానికి అక్రమంగా ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తెచ్చే వాళ్లని... ఇప్పుడు ఆ సమస్య లేకుండా పోయిందని అధికారులు చెప్పారు. అయితే ఇప్పుడు 12 జిల్లాల్లో పూర్తి స్థాయిలో ఐడీ లిక్కర్ ఫ్రీ జిల్లాలుగా ప్రకటించామని... ఈ నెలలో మరో 8 జిల్లాలను ఇల్లిసిట్లీ డిస్టిల్డ్ లిక్కర్ ( ఐడి లిక్కర్) ఫ్రీ జిల్లాలుగా ప్రకటిస్తామన్నారు. సెప్టెంబర్ నాటికి మిగిలిన 6 జిల్లాలను కూడా ఐడీ లిక్కర్ ఫ్రీ జిల్లాలుగా ప్రకటిస్తామని అధికారులు సీఎంకు వివరించారు.

# 14 శాతం విజయం

విజయవాడ, ఆగస్టు 7

సంపద సృష్టించి వాటితో పథకాలు, అభివృద్ధి పనులు చేస్తామని చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో చెప్పారు. తొలి ఏడాదిలో ఈ విషయంలో 14 శాతం విజయాన్ని సాధించారు. జీఎస్టీని వసూళ్లలో 14 శాతం వృద్ధి కనిపించింది. ఆంధ్రప్రదేశ్‌లో ఐదు సంవత్సరాల పాటు ఓ రకమైన నీరసం కనిపించింది. ప్రజలకు ఉపాధి ఉండేది కాదు. ఇసుక కొరతతో నిర్మాణాలు ఉండేవి కావు. ప్రభుత్వ పనులు లేకపోవడం, ఆర్థిక వ్యవహారాలు సాగకపోవడంతో వ్యవస్థ అంతా నీరసంగా ఉండేది. ఎవరిలోనూ ఉత్సాహం ఉండేది కాదు. చిరు వ్యాపారుల నుంచి పెద్ద వ్యాపారుల వరకూ అంతా ఉస్సూరుమంటూ ఉండేవారు. అక్రమ మద్యం వ్యాపారులు, ఇసుక స్మగ్లింగ్ చేసే బిజినెస్ మాత్రమే సాగేవి. వాటిని వైసీపీ నేతలు చూసుకునేవారు. కానీ వైసీపీని పాతాళంలోకి నెట్టేసిన ఏడాదికే ఏపీలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ఎక్కడ చూసినా పనులు జరుగుతున్నాయి. ప్రజలకు ఉపాధి పెరిగింది. ఆర్థిక కార్యకలాపాలు ఊపందుకున్నాయి. ఆంధ్రప్రదేశ్ జీఎస్టీ వృద్ధి పెద్ద రాష్ట్రాల్లో అత్యధికంగా ఉంది. గత ఏడాది జూలైతో పోలిస్తే ఈ ఏడాది జూలైలో జీఎస్టీ వసూళ్లు 14శాతం పెరిగినట్లుగా తాజాగా లెక్కలు వచ్చాయి. మంత్రి నారా లోకేష్ ఈ విషయాన్ని సోషల్ మీడియాలో ప్రకటించారు. పెద్ద రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఏపీ ముందు ఉంది. జీఎస్టీని పెరుగుదల .. అంటే.. ఆర్థిక వ్యవహారాలు, లావాదేవీల్లో భారీగా పెరుగుదల ఉండటమే. ఇవి ఎంత ఎక్కువగా ఉంటే ప్రజలకు అంత ఎక్కువగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి. వారికీ ఉపాధి అందుతుంది. ప్రభుత్వం తరపున అభివృద్ధి పనులకు ఖర్చు పెట్టే నిధుల్లో 30 శాతం వరకూ పన్నుల రూపంలో ప్రభుత్వానికే వస్తాయి. అందుకే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ప్రభుత్వాలకు ఎంతో మేలు చేస్తుంది.



ప్రస్తుతం అమరావతి, పోలవరం సహా రాష్ట్రంలో రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. నిధుల సమీకరణకు .. ఎన్ని మార్గాలుంటే అన్ని మార్గాల ద్వారా నిధులు సేకరించి పనులు చేయిస్తున్నారు. గ్రామాల్లో, నగరాల్లో చిన్న చిన్న సందుల్లోనూ సిమెంట్ రోడ్లు వేస్తున్నారు. ఇలాంటి పనుల వల్ల ఎంతో మందికి ఉపాధి లభిస్తుంది. ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుంది..ఏపీలో వ్యాపారవర్గాలకూ హుషారు వచ్చింది. గతంలో ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో..ఐదు వేలో.. పదివేలో అకౌంట్లలో వేసినప్పుడు ఆ డబ్బులతో మాత్రమే ప్రజలు కొనుగోళు చేసేవారు. ఉపాధి అవకాశాలు తక్కువగా ఉండేవి. అయితే ఇప్పుడు అన్ని చోట్లా వ్యాపార వ్యవహారాలు పెరుగుతున్నాయి. రైతులకు ప్రభుత్వం తరపున మద్దతు లభిస్తోంది. మొత్తంగా ఏపీ ఇప్పుడు కాస్త తేరుకుంటోంది. గతంలోలా హుషారుగా పరుగెత్తేందుకు శక్తిని కూడదీసుకుంటోంది. మూడేళ్లలో ఎవరూ ఊహించనంత అభివృద్ధిని చేసి చూపించాలని ప్రభుత్వం పట్టుదలగా ఉంది. సంపద సృష్టి అంటే.. ప్రభుత్వ ఆదాయం పెంచడమే కాదు.. ప్రజల ఉపాధిని పెంచడం కూడా.

# బర్త్ సర్టిఫికెట్ కు దరఖాస్తు చేస్తే.. మరణ ధ్రువీకరణ జారీ

కూసుమంచి తహసీల్దార్ కార్యాలయంలో ఘటన

ప్రశ్నించిన బాధితులపై దుర్భాషలాడిన సెక్షన్ అధికారి

ఖమ్మం

అధికారుల నిర్లక్ష్యంగా బతికుండగానే డెత్ సర్టిఫికేట్ జారీ చేసిన ఘటన ఖమ్మం జిల్లా కూసుమంది తహసీల్దార్ కార్యాలయంలో చోటుచేసుకుంది. చేసిన తప్పును సదరు సెక్షన్ అధికారి సరిదిద్దకోకపోగా తమనే దబాయించి మందలించాడని బాధితులువాపోయారు. బతికున్న కూతురుకు డేట్ సర్టిఫికెట్ ఇవ్వడంతో అవాక్కయ్యారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం మండలంలోని గట్టుసింగారం గ్రామానికి చెందిన కడారి ఉపేందర్, మమత దంపతులు తమ కూతురు మాదవిద్య జనన సర్టిఫికెట్ కోసం పుట్టిన ఆరునెలల తర్వాత దరఖాస్తు చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డులు లేనందున తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కార్యదర్శి చెప్పారు. దీంతో బాలిక తల్లితండ్రులుగత ఏడాది డిసెంబరు 17న బాలిక జనన సర్టిఫికెట్ కోసం తహసీల్దార్ కార్యాలయంలో చలానా కట్టారు. అప్పటినుంచి అవి జతపర్చిన ధృవీకరణ పత్రాలు సరిగా లేవంటూ కాలాయాపన చేశారు. అనంతరం ఆగస్టు నాలుగో తేదీన సర్టిపికెట్ చేతికందించారు. బాలిక తల్లి పరిశీలించగా బర్త్ సర్టిఫికెట్ బదులు డెత్ సర్టిఫికెట్ జారీచేసినట్లు గమనించింది. ఇదేంటని ప్రశ్నించడంతో వెంటనే లాక్కొన్న సెక్షన్ ఆఫీసర్ దానిని చింపివేశారు. డెత్ బదులు మరల బర్త్ సర్టిఫికెట్ బందించారు. కానీ అందులో ఎక్కడ డెలివరీ అయిన వివరాలు లేకపోవడంతో.. సర్ హాస్పిటల్ వివరాలు నమోదు చేయాలని అడగ్గా దుర్భాషలాడాడు. దీంతో వారు తహసీల్దారు ను కలిసేందుకు వెళ్లగా అందుబాటులో లేకపోవడంతో ఇంటికి వెళ్లిపోయారు. ఉన్నతాదికారులు విచారణ జరిపించాలని కోరారు. తహసీల్దార్ రవికుమార్ ను వివరణ కోరగా తాను కార్యాలయానికి రాలేదని, కోర్టు పనిమీద హైదరాబాద్ వెళ్లానని తెలిపారు. బాలిక తల్లితండ్రులు ఫోన్లో విషయం తన దృష్టికి తీసుకవచ్చారని తెలిపారు. పొరపాటు జరిగితే సరి చేసి బర్త్ సర్టిఫికెట్ తిరిగి జారీ చేస్తామని తెలిపారు.

# తెల్లవారుజామునుంచే యూరియా కోసం రైతుల ఎదురుచూపులు

మహబూబాబాద్

యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు. ...తెల్లవారుజామున రెండు గంటలకే ప్రాథమిక వ్యవసాయ కేంద్రాల చేరుకుని, అక్కడే సేద తీరి, అక్కడే మొఖాలు కడుగుతు యూరియా కోసం వేచి చూస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ గంగారం ఉమ్మడి మండలాల కు చెందిన రైతుల దుస్థితి ఇది. . ఉమ్మడి మండలాలకు చెందిన రైతులు మొక్కజొన్న పత్తి తో పాటు వరి నాట్లు వేసుకొన్న పంటలకు సకాలంలో యూరియా వేయాలని తెల్లవారుజామున రెండు గంటలకి ప్రాథమిక వ్యవసాయ కేంద్రానికి చేరుకొని అక్కడే సేద తీరి ముఖాలు కడుక్కుంటూ క్యూ లైన్లో అధారు కార్డులు పెట్టి ఎప్పుడు యూరియా ఇస్తారు అంటూ ఎదురు చూస్తున్నారు. గత నెల 25 రోజుల నుండి యూరియా కోసం రైతులు ప్రాథమిక వ్యవసాయ కేంద్రాల చుట్టూ తిరుగుతూ... గంటల తరబడి లైన్లో నిలబడి ఒకటో రెండో యూరియా బస్తాలు దొరికితే ఇంటికి వెళ్లే పరిస్థితి నెలకొంటుంది. రెండు మూడు అంతకంటే ఎక్కువ ఎకరాలు సాగు చేసిన రైతులకు ఆ యూరియా బస్తాలు సరిపోక ఎప్పుడు యూరియా వస్తుంది...ఎప్పుడు యూరియా ఇస్తారు అంటూ ప్రాథమిక వ్యవసాయ కేంద్రాల వద్ద అర్ధరాత్రి నుండి అక్కడే బస చేస్తున్న రైతులు. ఓ పక్క అధికారులు యూరియా కొరత లేదని చెప్తున్నప్పటికీ... సరిపడా యూరియా దొరకక పోవడంతో పంటలు దెబ్బతినే పరిస్థితుల ఉన్నాయని, రైతులందరికి సరిపడ యూరియా అందించాలని రైతులు అధికారులను వేడుకుంటున్నారు. అటు పాలకుల నిర్లక్ష్యం అధికారుల పట్టింపు లేకపోవడం వలన రైతన్న ఆగమయ్యే పరిస్థితి నెలకొంది వ్యవసాయ సీజన్ మొదలయ్యి నెల న్నర అవుతున్నప్పటికి రైతు లకు ఎరువులు సరఫరా చేయడం లో పూర్తిగా విఫలం అయిందని రైతు లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా సింధూర్ సాముహిక కుంకుమర్చన

ఖమ్మంజలాంజనేయ స్వామి ఆలయంలో దుర్గావాహిని ఆధ్వర్యంలో సింధూర్ సామూహిక కుంకుమార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కుంకుమార్చన కార్యక్రమం లో సుమారు వెయ్యి మంది మహిళలతో సామూహిక కుంకుమార్చన కార్యక్రమం చేపట్టారు. అర్చకులు భక్తి శ్రద్ధలతో అమ్మవారికి అర్చన చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి కుంకుమార్చన కార్యక్రమానికి వచ్చిన మహిళలు. అన్యమత ప్రచారం, ఆడపిల్లలను ఓ కంట కనిపెట్టుకుని ఉండాలని సూచన చేశారు. కుంకుమార్చన కార్యక్రమం లో పాల్గొన్న వారికి నాణెం, పూజా సామాగ్రిని ఉచితంగా అందించిన నిర్వాహకులు. కుంకుమార్చన కార్యక్రమం విశిష్టత గురించి తెలిపిన ఆలయ అర్చకులు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు విశ్వ హిందూ పరిషత్ దుర్గావాహిని అధ్యక్షురాలు కనగంటీ నాగమణి ధన్యవాదాలు తెలిపారు.

## రెండు రోడ్డు ప్రమాదాలు.. ఏడుగురికి గాయలు

ఏలూరు

లారీని వెనుక నుండి కారు ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న ఆరుగురికి గాయాలయ్యాయి ఈ ఘటన గురువారం తెల్లవారుజామున ఏలూరు జాతీయ రహదారిలో తాళ్ళముడి సమీపంలో చోటుచేసుకుంది. విజయవాడ నుండి ఏలూరు వస్తున్న లారీని వెనుకగా వచ్చిన ఈ కారు ఢీకొనడంతో ప్రమాదం చోటుచేసుకుంది క్షతగాత్రులను హైవే సిబ్బంది అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్రేన్ సహాయంతో కారును తొలగించారు

మరో ఘటనలె లారీని వెనుక నుండి తులసి ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీకొంది. ఘటనలో బస్సు డ్రైవర్ తీవ్ర గాయాల పాలయ్యాడు పోలసానిపల్లి వంతెనపై ప్రమాదం చోటుచేసుకుంది. ఆ సమయంలో బస్సులో మొత్తం 30 మంది ప్రయాణికులు ఉన్నారు. వారికి ఎటువంటి గాయాలు కాలేదు. హైవే సిబ్బంది క్షతగాత్రుడిని అంబులెన్స్ లో ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## కేసీఆర్ ను తిట్టుడే రేవంత్ పని హరీష్ రావు

మెదక్

సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి రెండు రకాల కమిషన్లకు అలవాటు పడ్డారు. ఒకటి ప్రతిపక్షంపై విచారణకు కమిషన్, రెండోది బిల్లులు ఇవ్వాలంటే మరో కమిషన్. కమిషన్లు, కేసులు, ఢిల్లీకి మూటలు మోయడమే సీఎం రేవంత్ పని. మేడిగడ్డను ఎండబెట్టి బనకచర్లకి గోదావరి జలాల తరలింపు కోసం సీఎం ప్రయత్నాలు చేస్తున్నాడు. ఎపి సీఎం చంద్రబాబుకు గురుదక్షిణ చెల్లించడానికి కంకణం కట్టుకున్నాడు. సీఎం రేవంత్ బిల్లులు చెల్లించడానికి చేతకాక హాస్టళ్లల్లో ఏసీబీ తనిఖీలు చేయిస్తున్నారు. కమిషన్ కోసం రెండేళ్లుగా కోడిగుడ్డు టెండర్ ని పక్కన పెట్టారు. ఈ 20 నెలల్లో మాజీ సీఎం కేసీఆర్ ని తిట్టుడే పనిగా సీఎం రేవంత్ పనిపెట్టుకున్నారు. ఇలా తిడితే ప్రజలు ఊరుకోరు...ఈ విషయం మీ పార్టీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డినే చెప్పారు. ఈ విషయం మీ పార్టీ ఎమ్మెల్యేకి అర్థం అయ్యింది... సీఎంకి మాత్రం అర్థం కావడం లేదని అన్నారు.

## లక్కపురుగులతో ప్రజల వణుకు.. అధికారులకు ఫిర్యాదు

అదిలాబాద్

బేల మండలం కేంద్రంలో లక్కపురుగుల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సాయంత్రం వేళల్లో ఈ పురుగులు ఇళ్లపై దాడి చేస్తున్నాయి. మార్కెట్ యార్డు గోదాముల్లో నిల్వ ఉన్న సరుకులకు లక్కపురుగులు పట్టడంతో అవి కాలనీల్లోకి ప్రవేశించి ప్రజలను నిద్రలేకుండా చేస్తున్నాయి. పురుగుల బెడదను తట్టుకోలేక బాధితులు పోలీసులను, గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఆశ్రయించి, సమస్య పరిష్కారం కోరారు.

## మామిండ్లవాడ లో పోలీసులు కార్డాన్ అండ్ సెర్చ్

హుజూరాబాద్

చెడు వ్యసనాలకు పాల్పడకుండా ఉండాలంటే ప్రజల సహాయ సహకారాలు అవసరమని, ఎవరైన అనుమానాస్పదంగా కనపడితే 100 కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని కరీంనగర్ జిల్లా అడిషనల్ డి సి పి వెంకటరమణ అన్నారు.

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మామిండ్లవాడ లో పోలీసులు కార్డాన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. గురువారం వేకువజామునే పోలీసులు మామిండ్ల వాడ లో ప్రతి ఇంటిని తనిఖీ చేశారు. వాహనాల రిజిస్ట్రేషన్ పేపర్లను తనిఖీ చేసి సరైన ధృవ పత్రాలు లేని 55 బైక్ లు, 9 ట్రాక్టర్ లు, 7 అటో లు,1 కారును స్వాధీన చేసుకున్నారు. ఈ కార్డాన్ సెర్చ్ లో కరీంనగర్ అడిషనల్ డి సి పి వెంకటరమణ, ఏ సి పి, ఆరుగురు సి ఐ లు, ఏడుగురు ఎస్సైలు 100 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. సైబర్ మోసాలు, డ్రగ్స్ దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, అసాంఘిక కార్యకలాపాలు కొనసాగిన పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## యాదాద్రిలో రామచంద్రరావు ప్రత్యేక పూజలు

యాదాద్రి

యాదాద్రి-భువనగిరి జిల్లా పరిధిలో.. తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు పర్యటించారు. మొదటసారిగా జిల్లాకు వచ్చిన ఆయనకు బీబీ నగర్ సమీపంలో జిల్లా బీజేపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. తరువాత అయన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. స్వామివారి ప్రత్యేక పూజాది కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం పాడిపంటలతో.. సుఖ సంతోషాలతో తులతూగాలని ఆయన స్వామి వారిని వేడుకున్నట్లు అన్నారు.

# పెరుగుతున్న దూరం...

గుంటూరు, ఆగస్టు 7, (

ఏపీలో అధికారం పోయిన తర్వాత బీజేపీకి దగ్గరయ్యేందుకు తీవ్రప్రయత్నాలు చేస్తున్నారు మాజీ సీఎం జగన్. బెంగుళూరు వేదికగా అక్కడి నేతల ద్వారా తనవంతు ప్రయత్నాలు చేశారు. ఈ విషయంలో బీజేపీ నుంచి ఎలాంటి సంకేతాలు రాలేదు. దీంతో జగన్ జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టారు. దాని ద్వారా బల ప్రదర్శన చేశారు. జగన్‌కు మద్దతుగా ఉండే ఏపీలో కొందరు బీజేపీ నేతలు హైకమాండ్‌కి దృష్టికి పంపించినట్టు సమాచారం. ఎన్నికల్లో ఓడినా, మాజీ సీఎంకు ప్రజల్లో ఆదరణ ఉందన్నది అందులోని సారాంశం. ఈ విషయం లో కమలనాధుల నుంచి ఎలాంటి సంకేతాలు వచ్చేయో తెలీదు. మంత్రి సత్యకుమార్ ఎదురుదాడి చూసి షాకయ్యారు వైసీపీ నేతలు. ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ నేతలకు కౌంటరిస్తున్నారు టీడీపీ-జనసేన నేతలు. కానీ బీజేపీ నుంచి ఎలాంటి కౌంటర్లు పడలేదు. హైకమాండ్ సంకేతాలు ఏమో తెలీదుగానీ మంత్రి సత్యకుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. మద్య కుంభకోణం సూత్రధారి జగన్ అరెస్టు కానున్నారంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు కూటమి ఏడాది పాలనపై చర్చకు సిద్ధమేనంటూ ఎటాకింగ్ మొదలుపెట్టారు. ఉన్నట్లుండి మంత్రి సత్యకుమార్ కామెంట్స్‌పై వైసీపీలో అప్పుడే చర్చ మొదలైంది. మంత్రి మాటల వెనుక బీజేపీ హైకమాండ్ ఉండవచ్చని అంటున్నారు. అందువల్లే నేరుగా లిక్కర్ స్కామ్‌లో జగన్ అరెస్టు కావడం ఖాయమని ఓపెన్‌గా చెప్పారని అంటున్నారు. మంత్రి సత్యకుమార్ గురించి చెప్పనక్కర్లేదు. హోంమంత్రి అమిత్ షాకు సత్యకుమార్ నమ్మినబంటుగా చెబుతారు ఆ పార్టీ నేతలు. సమయం, సందర్భం వచ్చినప్పుడు ఆఫ్ ద రికార్డులో చెబుతుంటారు. అందువల్లే మొన్నటి ఎన్నికల్లో ఆయన ధర్మవరం నుంచి గెలవడం, ఆ తర్వాత చంద్రబాబు కేబినెట్‌లో మంత్రి కావడం చకచకా జరిగిపోయిందని అంటున్నారు. దీనికితోడు లిక్కర్ కేసు వ్యవహారం వైసీపీని కకావికలం చేసింది. దాని మూలాలు ఏకంగా అధినేత మెడకు చుట్టుకున్నాయి. జరిగిన.. జరుగుతున్న పరిణామాలను గమనించిన బీజేపీ పెద్దలు మంత్రి సత్యకుమార్ ద్వారా ఎదురుదాడికి దిగేలా చేశాయని అనుకుంటున్నారు వైసీపీ నేతలు. ఈ లెక్కన వైసీపీకి కమలం నుంచి కష్టాలు తప్పవని అంటున్నారు. రాబోయే రోజుల్లో ఇంకా ఏం జరుగుతుందో చూడాలి.

# విశాఖ రాయ్ పూర్ గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే

విజయనగరం, ఆగస్టు 7,

కేంద్రం ఏపీకి ఎనలేని ప్రాధాన్యమిస్తోంది. కీలక ప్రాజెక్టులను మంజూరు చేస్తోంది. ముఖ్యంగా రైల్వే తో పాటు జాతీయ రహదారులకు సంబంధించిన ప్రాజెక్టులను ఏపీకి కేటాయిస్తోంది కేంద్రం. భవిష్యత్తులో అమెరికా తరహాలో ఏపీ రోడ్లు ఉంటాయని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇటువంటి పరిస్థితుల్లో విశాఖ రాయ్ పూర్ గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణం పనులు వేగవంతం అయ్యాయి. ప్రధాని నరేంద్ర మోడీ 2022 నవంబరులో ఈ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మొత్తం 464 కిలోమీటర్ల దూరం ఉన్న ఈ రహదారిని 2024 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే వివిధ కారణాలతో ఈ రోడ్డు నిర్మాణం పూర్తి కాలేదు. దీంతో ఈ ఏడాది డిసెంబర్ వరకు గడువు పొడిగించారు. అయితే తాజా పరిస్థితుల దృష్ట్యా వచ్చే ఏడాదికి ఈ పనులు పూర్తయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఎట్టి పరిస్థితుల్లో గడువులోగా రహదారి నిర్మాణ పనులు పూర్తి చేయాలని జాతీయ రహదారుల సంస్థ నిర్ణయించినట్లు తెలుస్తోంది.మూడేళ్ల కిందట ఈ హైవే నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయి. ప్యాకేజీ 4 కింద విజయనగరం జిల్లా కంటకాపల్లి, విశాఖ జిల్లా సబ్బవరం మధ్య 19.562 కిలోమీటర్ల పొడవునా పనులు జరుగుతున్నాయి. అయితే ఓ రెండు కిలోమీటర్లు మినహా రోడ్డు పనులు తుది దశకు వచ్చాయి. రూ.638 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఈ ప్యాకేజీ పనులు జరుగుతున్నాయి. మరోవైపు ఉత్తరావల్లి కంటకాపల్లి మధ్య రెండు కిలోమీటర్ల హైవే పనులు ఇప్పటివరకు మొదలు పెట్టలేదు. అయితే ఇక్కడ పరిహారం సమస్య ఉంది. నిర్వాసితులు కోర్టుకు వెళ్లారు. కోర్టు పరిధిలో ఉ ఒడడం వల్లే ఇక్కడ రోడ్డు పనులు ప్రారంభం కాలేదు. ఇంకోవైపు విశాఖ అరకు నేషనల్ హైవే పక్కన గాంధీనగర్ దగ్గర లింక్ రోడ్డు పనులు కొనసాగుతున్నాయి. అలాగే కొత్తవలస కిరుండాల్ రైల్వే లైన్ పై ఫ్లై ఓవర్ నిర్మాణం కూడా జరుగుతోంది.ఇదే మార్గంలో గులివిందాడ, కొండ డాబాలు ప్రాంతంలో నేషనల్ హైవే పనులు నిలిచిపోయాయి. అక్కడ టోల్ ప్లాజా నిర్మాణం వల్ల పనులకు ఆటంకం కలిగింది. సమీపంలో బ్రిడ్జి నిర్మాణం కూడా ఆగిపోయింది. అయితే విద్యుత్ లైన్ల మార్పు, భూ సేకరణ సమస్యల వల్ల ఆగినట్లు తెలుస్తోంది. వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించి పనులు మొదలు పెడతామని అధికారులు చెబుతున్నారు. గులివిందాడ దగ్గర్లో 400 కె.వి విద్యుత్ లైన్ మార్చాల్సి ఉండగా.. దీనికి అనుమతులు రావడంతో త్వరలో పనులు మొదలు పెడతామంటున్నారు అధికారులు. బ్రిడ్జి కోసం హైవేకు ఇరువైపులా స్తంభాలు వేశారు. అయితే అక్కడ 400 కే.వి విద్యుత్ లైన్ ను మార్చాల్సి ఉంది.విశాఖ నుంచి రాయపూర్ వరకు నిర్మిస్తున్న ఈ రహదారి.. మధ్యలో విజయనగరం, పార్వతీపురం మన్యం మీదుగా వెళుతుంది. మధ్యలో ఒడిస్సా కూడా ఉంటుంది. ఈ హైవే అందుబాటులోకి వస్తే ఒడిస్సా తో పాటు చత్తీస్గడ్ వెళ్లేందుకు ప్రయాణించే సమయం తగ్గుతుంది. 12 గంటల్లో కాకుండా ఆరు గంటల్లోనే వెళ్లొచ్చు. విశాఖ నుంచి పారిశ్రామిక ఉత్పత్తులు, వనరులు తరలించేందుకు ఎంతగానో దోహదపడనుంది.

# హైదారాబాద్ లోనే ఇంకా ఏపీ ఆఫీసులు

అమరావతి, ఆగస్టు 7,

రాష్ట్ర విభజన జరిగి 11 సంవత్సరాలు దాటుతోంది. కానీ ఇంతవరకు విభజన హామీలు అమలుకు నోచుకోవడం లేదు. సమస్యలు పరిష్కరించడం లేదు. రాజకీయ భిన్న ప్రభుత్వాలు, విభేదించే నాయకుల పుణ్యమా అని విభజన హామీలు అమలుకు నోచుకోవడం లేదు. ముఖ్యంగా తెలంగాణ నుంచి ఏపీకి రావాల్సిన రెండు కార్యాలయాల జాడలేదు. దీంతో ఏపీ ప్రజలు పడుతున్న బాధలు వర్ణనాతీతం. ప్రధానంగా ఆధార ప్రాంతీయ కార్యాలయం, జనాభా లెక్కల సేకరణ కార్యాలయం ఇప్పటికీ తెలంగాణ నుంచి పనిచేస్తున్నాయి. దీంతో ఏ చిన్న సమస్యకు పరిష్కారం కావాలన్నా.. హైదరాబాదులోని ప్రాంతీయ కార్యాలయాలకు సంప్రదించాల్సి వస్తోంది. అసలు ఈ కార్యాలయాలు ఏపీలో కార్యకలాపాలు ప్రారంభించేలా చేయడంలో పాలకులు విఫలమయ్యారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఆ వచ్చే ఏడాది ద్వితీయార్థంలో జనగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అయితే జనాభా లెక్కల సేకరణ కార్యాలయం తెలంగాణ నుంచే పని చేస్తుంది. ఏపీ జనగణన ఆపరేషన్ డైరెక్టర్గా ఐఏఎస్ అధికారి నివాస్ ను నియమిస్తూ జూలై 16న కేంద్ర హోం శాఖ నోటిఫికేషన్ ఇచ్చింది. అందులోనూ హైదరాబాద్ కేంద్రంగా పనిచేయాలని నిర్దేశించిందిరాష్ట్ర విభజ జరిగినా.. ఏపీ మాత్రం దేశంలో పెద్ద రాష్ట్రంగానే ఉంది. విభజన హామీల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు ఏపీకి తరలించాల్సి ఉంది. 11 ఏళ్లు గడుస్తున్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు మాత్రం ఏపీ వైపు చూడడం లేదు. దానికి కారణం లేకపోలేదు. ఏపీకి రాజధాని లేకపోవడమే ప్రధాన కారణం. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాల జనాభా గణన కార్యాలయాలకు సొంత వెబ్ సైట్లు ఉన్నాయి. అందులో ఆయా రాష్ట్రాలు, జిల్లాల వారిగా జనాభా లెక్కల వివరాలు, గెజిట్ నోటిఫికేషన్లు ఉంటాయి. మన పక్కనే ఉన్న తమిళనాడు, ఒడిస్సా, కర్ణాటక కార్యాలయాలకు సైతం వెబ్సైట్లు ఉన్నాయి. తెలంగాణలో కొనసాగుతున్న ఏపీకి సంబంధించిన కార్యాలయానికి మాత్రం సొంత వెబ్సైట్ లేదు. ఇది ముమ్మాటికి ఇబ్బందికరమే.ప్రస్తుతం దేశ పౌరుడికి గుర్తింపు ఆధార్ విశిష్ట ప్రాధికార పత్రంగా దానికి గుర్తింపు ఉంది. అయితే ఆధార్ వ్యవహారాలను పర్యవేక్షించే యుఐడిఏఐ ప్రాంతీయ కార్యాలయం కూడా ఏపీలో లేదు. ఏపీకి సంబంధించిన ప్రాంతీయ కార్యాలయం హైదరాబాదులో కొనసాగుతోంది. దేశవ్యాప్తంగా యుఐడిఏఐ కి ఎనిమిది ప్రాంతీయ కార్యాలయాలు ఉన్నాయి. ప్రజల సౌలభ్యం కోసం ఆర్వోల పరిధిలో రాష్ట్ర కార్యాలయాలు ఏర్పాటు చేశారు. అయితే దక్షిణాది రాష్ట్రాల్లో ఏర్పాటైన ఈ కార్యాలయం.. ఏపీలో మాత్రం లేదు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఉన్నా హైదరాబాదులోని అధికారులనే సంప్రదించాలి. ఫోన్ చేసి అడిగితే అధికారులు అందుబాటులో లేరనే సమాధానం వస్తుంటుంది. దీంతో ప్రజలు చాలా అసౌకర్యానికి గురవుతున్నారు.

## రౌడీయిజం సహించం మంత్రి అనగాని సత్యప్రసాద్

తిరుపతి

పులివెందులలో రౌడి యిజం మాకు వద్ద అని కూటమి వైపు ప్రజలు నడుస్తున్నారు. ప్రశాంతమైన తిరుపతిలో రౌడియుజం చేయడం ఎంటని మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రశ్నించారు. కఠినమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించాం. బైక్ అద్దెకు తీసుకుని డబ్బులు ఇవ్వలేదని వైసిపి నేతలు దళిత యువకుడు పవన్ పై దారుణం కోట్టారు. గతంలో కూడా డాక్టర్ సుధాకర్,దళిత యువకుడిని చంపి డోర్ డెలివరీ చేశారు. దాడి చేసిన వైసిపి నేతలు అనిల్ , జగదీష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ఇంట్లో దాకున్నారు.. భూమన ఇంట్లో ఉంటే వారిని పోలిసులు అరెస్టు చేశారు. దళితులపై వైసిపి నేతల దౌర్జన్యాలు ఎక్కువయ్యాయి. భూమన అనుచరులు ప్రజలపై దాడులు చేస్తున్నారు. ఒక దళిత యువకుడ్ని బంధించి కొట్టారు. పవన్ ఎమీ అయ్యాడో...ఎక్కడ ఉన్నాడో తెలియని పరిస్థితి . పవన్ ఆచూకీ కోసం పోలిసులు గాలిస్తున్నారని అన్నారు.

## ఎమ్మెల్సీ బెదిరిస్తున్నాడు

విజయవాడ

శాతవాహన కళాశాల వివాదం మరోసారి తెరమీదకి వచ్చింది. కళాశాల ప్రిన్సిపల్ వంకాయలపాటి శ్రీనివాస్ టీడీపీ ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ తనను బెదిరిస్తున్నారని సీపీకి ఫిర్యాదు చేసారు. ఆలపాటి కాల్ రికార్డ్ ఆడియో మీడియాకు విడుదల చేసారు. వంకాయలాటి శ్రీనివాస్ మాట్లాడుతూ టీడీపీ ఎమ్మెల్సీ ఆలపాటి నాకు ఫోన్ చేసి బెదిరిస్తున్నారు. నా ఫోన్ సీఐడీతో ట్యాపింగ్ చేయిస్తున్నారని చెబుతున్నారు. గతంలో ఒకసారి ఫ్యామిలీ అందరినీ చంపేస్తాను అని ఆలపాటి బెదిరించారు. వారం క్రితం ఆలపాటి నాకు ఫోన్ చేసి నన్ను వదలను అని బెదిరిస్తున్నారని అన్నారు. సీపీనీ కలిసి నన్ను రక్షించాలని కోరాను. గతంలో ఒకసారి కూడా నన్ను కిడ్నాప్ చేసి గుంటూరు ఇంటికి తీసుకు వెళ్ళారు. ఆ సమయంలో కూడా పోలీసులకి నా కుమారుడు ఫిర్యాదు చేస్తే అర్ధరాత్రి నన్ను విడిచి పెట్టారు. సీఎం దృష్టికి ఈ విషయం చెప్పానని ఆలపాటి నన్ను

బెదిరిస్తున్నారు. నేను ఆలపాటి పై డీజీపీకి కూడా ఫిర్యాదు చేశాను. శాతవాహన కళాశాల విషయంలో ఆలపాటి కి సంబంధం లేకపోయినా ఆయన చెప్పినట్టు వినాలని నన్ను బెదిరిస్తున్నారు. అధికార పార్టీ కాబట్టి నేనేం చేయలేక రక్షణ కోసం పోలీసులని ఆశ్రయించాను. నాకేమన్నా జరిగితే అది ఆలపాటి కారణమని అన్నారు.

## ట్రంప్ విధానాలతో ప్రపంచ దేశాలు అల్లాడిపోతున్నాయి

ఒంగోలు

ఒంగోలు ఛాయ్ పే చర్చ కార్యక్రమం లో బీజేపీ చీఫ్ మాధవ్ మాట్లాడారు. కోవిడ్ సమయంలో వాణిజ్య రంగం సంక్షోభంలో ఉండడంతో పొగాకు పంటకు మంచి ధర లభించింది తద్వారా తదుపరి ఏడాదిలో పంట విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. పొగాకుకు ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టి సారించాల్సిన సమయం ఇది. ట్రంప్ విధానాలతో ప్రపంచ దేశాలు అల్లాడిపోతున్నాయి ప్రత్యామ్నాయం వైపు చూస్తున్నాయి . ట్రంప్ విధిస్తున్న అడ్డదిడ్డమైన సుంకాలతో మన వాణిజ్య రంగం పైన తీవ్రమైన ప్రభావం పడుతుంది. రాష్ట్రంలో కూటమి ఆధ్వర్యంలో మెరుగైన పరిపాలన జరుగుతోంది ప్రజల సంక్షేమం అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తుందని అన్నారు. కేంద్రం సహకారంతో ఏడాది రాష్ట్రానికి పదిలక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయి వీటి ద్వారా సంపద సృష్టి జరుగుతుంది. లిక్కర్ స్కాంలో ఎంత పెద్ద తలకాయలు ఉన్నా చర్యలు తప్పవు. అరువు తెచ్చుకున్న జనాలతో జగన్ రాష్ట్రంలో పర్యటనలు చేస్తూ శాంతి భద్రతల సమస్య సృష్టిస్తున్నారు . రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీలు కలిసి పోటీ చేస్తాయని అన్నారు.

# ట్రబుల్ షూటర్ కోసం.. హైరానా

నెల్లూరు, ఆగస్టు 7,

విజయసాయి రెడ్డి విషయంలో జగన్ ఎటూ తేల్చుకోలేకపోతున్నారా? వైసీపీలోకి రీఎంట్రీ కి గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేకపోతున్నారా? అసలు వైసీపీ అధినేత మదిలో ఏముంది? సాయి రెడ్డి విషయంలో ఎలాంటి ఆలోచనతో ఉన్నారు? ఇప్పుడు పొలిటికల్ వర్గాల్లో ఇదే చర్చ నడుస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పునాది నుంచి ఉన్నారు విజయసాయిరెడ్డి. అధినేత కష్టసుఖాల్లో సైతం పాలుపంచుకున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు అహర్నిశలు శ్రమించారు. అటువంటి నేత ఇటీవల పార్టీకి దూరమయ్యారు. ఇంతవరకు ఏ పార్టీలో కూడా చేరలేదు. అయితే ఇప్పుడు విజయసాయిరెడ్డిని పార్టీలోకి రప్పించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా అటు విజయసాయి రెడ్డికి, ఇటు జగన్మోహన్ రెడ్డికి మధ్య సన్నిహితంగా ఉన్న రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. అయితే విజయసాయిరెడ్డి పై కొంతమంది నేతల అభ్యంతరం ఉండడంతోనే జగన్ నిర్ణయం తీసుకోవడంలో ఆలస్యం జరుగుతోందన్న ప్రచారం నడుస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావంలో విజయసాయిరెడ్డి పాత్ర స్పష్టంగా ఉంది. సాయి రెడ్డి వైయస్సార్ కుటుంబ ఆడిటర్ గా ఉండేవారు. అలా జగన్మోహన్ రెడ్డికి దగ్గరయ్యారు. జగన్ తో పార్టీ అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్నారు. అవినీతి కేసుల్లో 16 నెలల పాటు జైలు జీవితం అనుభవించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటుకు బీజం వేసింది విజయసాయిరెడ్డి అని అప్పట్లో టాక్ నడిచింది. అందుకు తగ్గట్టుగానే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడ్డారు విజయసాయిరెడ్డి. తొలిసారి పార్టీ అధికారంలోకి రాకపోయినా.. ఇబ్బందికర పరిస్థితులు ఎదురైనా.. ఢిల్లీ స్థాయిలో లాబీయింగ్ చేసి.. పార్టీ అధికారంలోకి వచ్చేందుకు కారణమయ్యారు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తన హవాను చెలాయించారు. అయితే ఈ ఎన్నికల్లో ఓటమి తర్వాత ఒక ప్రత్యేక పరిస్థితుల్లో బయటకు వెళ్లారు విజయసాయిరెడ్డి.అయితే ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంక్లిష్ట పరిస్థితుల్లో ఉంది. పార్టీకి దారుణ పరాజయం ఎదురయింది. కూటమి ప్రభుత్వ ఉక్కు పాదం మోపుతోంది. జగన్ చుట్టూ ఉన్న నేతలంతా అరెస్టు అయ్యారు. రాష్ట్రంలో ఇతర పార్టీల నుంచి సహకారం లేదు. జాతీయ స్థాయిలో సైతం మద్దతు తెలిపేవారు కరువయ్యారు. జాతీయ పార్టీలతో లాబీయింగ్ చేసే నేత కూడా కనిపించకుండా పోయారు. విజయసాయిరెడ్డి లేని లోటు స్పష్టంగా కనిపిస్తోంది. ఇదే విషయాన్ని జగన్ మోహన్ రెడ్డి సన్నిహిత నేత ఆయనకు గుర్తు చేసినట్లు తెలుస్తోంది. పార్టీలోకి విజయసాయిరెడ్డిని తీసుకొస్తే మంచిదని ఆయన సలహా ఇచ్చినట్లు సమాచారం. అయితే జగన్మోహన్ రెడ్డి మాత్రం ఈ విషయంపై ఏమీ మాట్లాడలేదని తెలుస్తోంది. అయితే ఏదైనా విషయాన్ని ముఖం మీద తేల్చేయడం జగన్ కు ఉన్న అలవాటు. దీంతో విజయసాయిరెడ్డి విషయంలో ఆలోచన చేస్తున్నట్లు అర్థమవుతోంది.అయితే విజయసాయిరెడ్డి విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోని చాలామంది నేతలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. కాకినాడ సి పోర్టు కేసు విచారణకు హాజరైన ఆయన మాట్లాడిన తర్వాతే.. మద్యం కుంభకోణం కేసులో సిట్ చర్యలను వేగవంతం చేసింది. నేతల అరెస్టు ప్రారంభమైంది. కేవలం విజయసాయిరెడ్డి ఇచ్చిన సమాచారంతోనే ప్రత్యేక దర్యాప్తు బృందం పట్టు బిగించిందన్న అనుమానాలు ఉన్నాయి. అటువంటి నేతను ఎలా పార్టీలోకి తీసుకుంటారని చాలామంది అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే జగన్మోహన్ రెడ్డి విజయసాయిరెడ్డి విషయంలో ఎలా అడుగు ముందుకు వేయాలో తెలియడం లేదు. అందుకే తన నిర్ణయాన్ని వాయిదా వేసినట్లు ప్రచారం నడుస్తోంది. మొత్తానికి అయితే పరిస్థితులు చూస్తుంటే విజయసాయిరెడ్డి వైసీపీలోకి రీఎంట్రీ ఖాయమని తెలుస్తోంది.

# కొలిచిన వారికి కొంగు బంగారమై వరాలనిచ్చే మహాలక్ష్మే ఈ వరలక్ష్మి

## -సాక్షాత్తు లక్ష్మి స్వరూపులైన అక్కాచెల్లెళ్లకు నేటి వరలక్ష్మి వ్రత శుభాకాంక్షలు

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

శ్రావణమాసం శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మీ వ్రతంగా జరుపుకోవడం ఒక హిందూ ఆచారం. వరలక్ష్మీ దేవత విష్ణు మూర్తి భార్య. హిందూ మతం ప్రకారం ఈ పండగ విశిష్టమైనది. వరాలు యిచ్చే దేవతగా వరలక్ష్మీ దేవిని కొలుస్తారు. ఈ పూజలు తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ , కర్ణాటక రాష్ట్రాల్లో అధికంగా స్త్రీలు కొలుస్తారు. ఈ పండగను ముఖ్యంగా వివాహమైన మహిళలు నిర్వహిస్తారు. ఈ రోజున దేవతను పూజిస్తే అష్టలక్ష్మీ పూజలకు సమానం అనే నమ్మకంతో కుటుంబ సభ్యులు కూడా పాలుపంచుకుంటారు. ముఖ్యంగా మంచి భర్త, కుమారులు కలగాలని కూడా అమ్మాయిలు పూజిస్తారు. ఈ దేవతను పూజిస్తే అష్టైశ్వర్యాలు అయిన సంపద, భూమి, శిక్షణ, ప్రేమ, కీర్తి, శాంతి, సంతోషం మరియు శక్తి వంటివి లభిస్తాయని ప్రగాఢ విశ్వాసం. ఈ రోజున భారత దేశంలో ఐచ్ఛిక సెలవు దినాన్ని ప్రకటిస్తారు. ప్రార్థన నమస్తేస్తు మహామాయే శ్రీ పీఠే సుర పూజితేశంఖచక్ర గదా హస్తే మహాలక్ష్మీ నమోస్తుతేతాత్పర్యంమహామాయారూపిణి, శ్రీపీఠవాసిని, దేవతలు నిరంతరం సేవించే లోకమాత, శంఖ, చక్ర, గదల్ని ధరించిన మహాలక్ష్మీ దేవి అష్టైశ్వర ప్రదాయిని. అష్ట సంపదల్ని అందించే జగన్మంగళ దాయిని. అష్టైశ్వరాల్నీ కలగజేసే అష్టలక్ష్మి రూపాన్నే వరలక్ష్మీ దేవిగా మనం ఆరాధిస్తాం. భక్తితో పూజించినవారికీ, కొలిచినవారికీ కొంగుబంగారమై వరాలనిచ్చే మహాలక్ష్మే వరలక్ష్మి. పురాణ గాథ స్కాంద పురాణం లో పరమేశ్వరుడు వరలక్ష్మీ వ్రతం గురించి పార్వతీదేవికి వివరించిన వైనం ఉంది. లోకంలో స్త్రీలు సకల ఐశ్వర్యాలనూ, పుత్రపౌత్రాదులనూ పొందేందుకు వీలుగా ఏదైనా ఓ వ్రతాన్ని సూచించమని పార్వతీదేవి ఆది దేవుణ్ని కోరుతుంది. అప్పుడు శంకరుడు, గిరిజకు వరలక్ష్మీ వ్రత మహాత్మ్యాన్ని వివరించాడని చెబుతారు. అదే సందర్భంలో శివుడు ఆమెకు చారుమతీదేవి వృత్తాంతాన్ని తెలియజేశాడంటారు. భర్త పట్ల ఆదరాన్నీ, అత్తమామల పట్ల గౌరవాన్నీ ప్రకటిస్తూ చారుమతి ఉత్తమ ఇల్లాలుగా తన బాధ్యతల్ని నిర్వహిస్తూ ఉండేది. మహాలక్షీదేవి పట్ల ఎంతో భక్తిశ్రద్ధలు కలిగిన చారుమతి, అమ్మవార్ని త్రికరణ శుద్ధిగా పూజిస్తుండేది. ఆ మహా పతివ్రత పట్ల వరలక్ష్మీదేవికి అనుగ్రహం కలిగి, స్వప్నంలో ఆమెకు సాక్షాత్కరిస్తుంది. శ్రావణ శుక్ల పూర్ణిమకు ముందు వచ్చే శుక్రవారాన తనను ఆరాధిస్తే కోరిన వరాలన్నీ ఇస్తానని ఆమెకు దేవదేవి అభయమిస్తుంది. అమ్మ ఆదేశానుసారం వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించి చారుమతి సమస్త సిరి సంపదల్ని అందుకుందని ఈశ్వరుడు, గౌరికి విశదపరచాడని పురాణ కథనం. దాంతో పార్వతీ దేవి కూడా ఈ వ్రతాన్ని ఆచరించి, వరలక్ష్మీ కృపకు పాత్రురాలైందని చెబుతారు.ఎందుకు ఈ వ్రతం అష్టలక్ష్ముల్లో వరలక్ష్మీదేవికి ఓ ప్రత్యేకత ఉందంటారు. మిగిలిన లక్ష్మీ పూజలకంటే వరలక్ష్మీ పూజ శ్రేష్ఠమని శాస్త్ర వచనం. శ్రీహరికి ఇష్టమైన, పైగా విష్ణువు జన్మనక్షత్రమైన శ్రవణం పేరిట వచ్చే శ్రావణ మాసంలో ఈ వ్రతాన్ని చేస్తే విశేష ఫలితాలు లభిస్తాయంటారు. సర్వమంగళ సంప్రాప్తి కోసం, సకలాభీష్టాలకోసం, నిత్య సుమంగళిగా తాము వర్ధిల్లాలని పుణ్యస్త్రీలు ఈ వ్రతం చేస్తారు. దక్షిణ భారతదేశంలో ఈ వరలక్ష్మీ వ్రతాన్ని వివిధ సంప్రదాయాల్లో ఆచరిస్తారు. ఎవరు ఏ పద్ధతులు పాటించినా శ్రీ లక్ష్మిని కొలిచే తీరు మాత్రం అందరిదీ ఒక్కటే! సకల శుభంకరమైన, సన్మంగళదాయకమైన వరలక్ష్మీదేవి పూజ జగదానందకరమైనదని భక్తులందరి ప్రగాఢ విశ్వాసం. వరలక్ష్మీ వ్రతం పూజ సామగ్రి పసుపు, కుంకుమ, తమల పాకులు, వక్కలు,అరటి పండ్లు, ఊదు బత్తీలు/దూపం కలికెలు, హారతి కర్పూరము, పసుపు అక్షతలు, పూలు, కొబ్బరి కాయ/కలశం మీదికి, కొబ్బరికాయ అర్చనకు, దీపారాధన కుంది - పెద్దది, దీపారాధన కుంది - చిన్నది, గంధం, గంట, హారతి పళ్లెము, వత్తులు, దీపారాదన నూనె ఆవునెయ్యి, అమ్మవారికి కలశము, అర్చన కలశము, పంచామృతాలు, అమ్మవారికి పీఠము/పీట, ఒక పళ్లెము - దీపారాధన హారతి పళ్లెము ఉంచుటకు, బియ్యము తో ఉన్న చిన్న పళ్లెము పసుపు గణపతికి, ఒక రవికె గుడ్డ, అమ్మవారి అలంకరణ సామగ్రి, వడపప్పు, పానకము, పతిని పావలా కసుగా చేసి కుంకుమ తో అధినవి రెండు వస్త్రాలు, పత్రితో రుద్రాక్షమాల గా చేసి పసుపు/కుంకుమ లతో అలదిన యజ్ఞ ఉపవీతము, అర్చన కలశము ప్రక్కన గిన్నె, ఆచమనమునకు గ్లాసు ప్రక్కన పల్లేము, కొద్దిగ ఏలకులు/లవంగాల పొడి, చెంచాలు, కూర్చొను వారికి తగినన్ని పీటలు, నూతన వస్త్రాలు అమ్మవారికి ధరింప దలచితే ప్రత్తి వస్త్రాలు అక్కరలేదు, మామిడి ఆకులు మందిర అలంకరణకు, చిల్లర రూపాయిలు, పన్నీరు లేక గంధము కలిపిన నీరు, నవ సూత్రములు ఎంత మంది పూజకు ఉంటే అంతమందికి తెల్లని దారములు తీసుకొని తొమ్మిది ముడులు వేసి కుంకుమలో అలధినవి. పాటకు జ్యోతులు తొమ్మిది బియ్యపు పిండి బెల్లముతో కలిపి చేసినవి, నానబోసిన శనగలు,వ్రత విధి విధానం తొలుత పసుపు తో గణపతి ని చేసి పూజించి, కలశం లోనికి వరలక్ష్మీ దేవిని ఆవాహన చేసి షోడశోపచార పూజ తరువాత అథాంగ పూజచేయవలెను. దాని తరువాత అష్టోత్తరశతనామ పూజతో నామాలను చదివి, దూప, దీప, నైవేద్యాలను తాబూలాలని సమర్పించి కర్పూర నీరాజనం, మంత్రపుష్పం సమర్పించి మంగళహారతి ఇచ్చి తోరగ్రంథి పూజ చేసి తోరబంధన మంత్రం పఠిస్తూ ఆ నవసూత్రాన్ని కుడిచేతికి కట్టుకొనవలెను. నవకాయ పిండివంటలూ, పండ్లూ మొదలైన వాటిని అమ్మవారికి సమర్పించి.

# మళ్లీ జిల్లాల పునరవ్యవస్థీకరణ

అనంతపురం, ఆగస్టు 7,

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త జిల్లాల ఏర్పాటు.. జిల్లాలు సరిహద్దులు, పేర్లు మార్పు.. మండలాల మార్పులు, చేర్పులపై కసరత్తు చేస్తోంది. ఇటీవల ఏడుగురు మంత్రులతో మంత్రివర్గ ఉపసంఘాన్ని కూడా ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్, పి.నారాయణ, వంగలపూడి అనిత, బీసీ జనార్దన్‌రెడ్డిలు సభ్యులుగా ఉన్నారు. తాజాగా కేబినెట్ భేటీలో జిల్లాలకు సంబంధించిన అంశాలన్ని చంద్రబాబు ప్రస్తావించారు. ఈ మేరకు నెల రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆ కేబినెట్ సబ్ కమిటీని ఆదేశించారు.ఈ మేరకు జిల్లాల పేర్ల మార్పు, ప్రధాన కేంద్రాలు, డివిజన్‌లు, సరిహద్దులు, మండలాల అంశంపై కమిటీ పరిశీలన ఎంతవరకు వచ్చిందని ఆరా తీశారట. అలను ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించారా అని అడిగారట. కొత్త జిల్లాల ఏర్పాటులో గత ప్రభుత్వం కొన్ని తప్పులు చేసిందన్న చంద్రబాబు.. వాటిని సరిదిద్దాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారట. ఈ నెల 12 తర్వాత ఉపసంఘం సమావేశం అవుతుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ సీఎంకు వివరించారట. అయితే డిసెంబర్ నాటికి ఈ సమస్యల్ని ఓ కొలిక్కి రావాలని ఆలస్యం చేయొద్దని సూచించారట. ఈ ఉప సంఘం జిల్లాల పేర్ల మార్పు, సరిహద్దుల మార్పు, ప్రధాన కార్యాలయాల మార్పు వంటి అంశాలను పరిశీలిస్తుంది. వీటితో పాటుగా డివిజన్లు, మండలాల అంశాలను కూడా పరిశీలిస్తుంది. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను కూడా ఉపసంఘం పరిశీలించి నివేదికను తయారు చేయనుంది.ఏపీలో పలు కొత్త జిల్లాల ఏర్పాటు, పేర్లు మార్పు, జిల్లాలు, మండలాలకు సంబంధించిన డిమాండ్‌లు తెరపైకి వచ్చాయి. ప్రధానంగా ప్రకాశం జిల్లాలో పశ్చిమ ప్రాంతాన్ని మార్కాపురం కొత్త జిల్లాగా ఏర్పాటు చేయాలనే డిమాండ్ గత ఐదేళ్లుగా వినిపిస్తోంది. ఈ మేరకు ఎన్నికల ప్రచారంలో కూడా చంద్రబాబు కొత్త జిల్లా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. యర్రగొండపాలెం, కనిగిరి, మార్కాపురం, గిద్దలూరు, దర్శి నియోజకవర్గాలు కలిపి జిల్లా ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఉంది. ఈ అంశం కూడా ప్రస్తుతం తెరపైకి వచ్చింది

అన్నమయ్య జిల్లాకు సంబంధించి రాయచోటి కాకుండా రాజంపేట ప్రధాన కేంద్రంగా ఉండాలనే డిమాండ్ వినిపిస్తోంది. పశ్చిమ గోదావరి జిల్లాకు నర్సాపురాన్ని ప్రధాన కేంద్రంగా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.. కానీ భీమవరాన్ని పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కేంద్రంగా ప్రకటించారు. ఇటు శ్రీసత్యసాయి జిల్లాకు సంబంధించి హిందూపురాన్ని జిల్లా కేంద్రంగా చేయాలని ప్రజలు అడుగుతున్నారు. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కూడా ఇదే డిమాండ్ వినిపిస్తున్నారు. ప్రస్తుతం శ్రీసత్యసాయి జిల్లా ప్రధాన కేంద్రంగా పుట్టపర్తి ఉంది.కొత్త 26 జిల్లాల్లో ఒక గిరిజన జిల్లా ఉంటుందని చెప్పిన గత ప్రభుత్వం.. రెండు జిల్లాలను ప్రకటించింది. పాడేరు ప్రధాన కేంద్రం అల్లూరి సీతారామరాజు.. పార్వతీపురం ప్రధాన కేంద్రంగా మన్యం జిల్లా ఏర్పాటైంది. అయితే మన్యం జిల్లా పేరు మార్చాలనే డిమాండ్ తెరపైకి వచ్చింది. రెవెన్యూ డివిజన్ల విభజనపై కూడా వినతులు వస్తు?న్నాయి. వీటితో పాటుగా పలు రెవెన్యూ డివిజన్లు, మండలాల అంశాలు కూడా తెరపైకి వచ్చాయి.. వాటిని సరిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

# సింగరేణి కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

## ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్

కమాన్ పూర్

సింగరేణి దీర్ఘకాలిక సమస్యల ను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన, పలు సమస్యల పరిష్కారానికైసంస్థ ఛైర్మన్ కు వినతి పత్రం ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాలతో ఓసి1 కార్మికులతో కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ మేనేజర్ కు సమస్యల వెల్లువ అందజేశారు. సింగరేణి కార్మికులు చాలా రోజులనుండి ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి సింగరేణి కోల్ మెన్స్ లేబర్ యూనియన్ ఐఎన్టియూసి సెక్రెటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ ఆదేశాలు, ఆర్జి3 ఏరియా ఉపాధ్యక్షులు కోటా రవీందర్ రెడ్డి సూచన మేరకు కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో ఓసీ1 గనిలో ఉద్యోగులు నల్ల రిబ్బన్ బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతూ మేనేజర్ ద్వారా సంస్థ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ గారికి వినతి పత్రం అందజేశారు. సంస్థలో పనిచేస్తున్న కార్మికులు సమస్యల సాధనకై ఐఎన్టియుసి గతం నుండి పోరాటం చేస్తున్నట్లు పేర్కొంటూ ఈ వినతి పత్రంలో పలు ముఖ్యమైన సమస్యలైన మెడికల్ అటెండెన్స్ రూల్స్ ను మార్చాలని, జులై 31న జరిగిన మెడికల్ బోర్డులో కార్మిక లోకానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఆ బోర్డును రద్దుచేసి తిరిగి నిర్వహించాలని, అండర్ గ్రౌండ్లో అన్ఫిట్ అయిన మైనింగ్ స్టాఫ్, ట్రేడ్ మెన్ మరియు ఈపి ఆపరేటర్లకు సర్ఫేస్ లో సూటబుల్ జాబ్ ఇవ్వాలని, ఎన్నో ఏళ్ల నాటి సొంతింటి కలను నిజం చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని, కార్మికుడి సంవత్సర జీతంలో మూడు నెలలు ఆదాయపు పన్ను కట్టడానికే సరిపోతున్నదని, అధికారుల లాగా పేర్క్ పై ఆదాయపు పన్ను మాఫీ చేయాలని, సింగరేణిలో రానున్న కొద్ది సంవత్సరాల్లో అనేక భూగర్భగనులు మూతపడే అవకాశం ఉన్నందున తక్షణం నూతన గనుల ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని, 18 నెలలుగా నిర్వహించని సేఫ్టీ ట్రైపార్టిట్ మీటింగ్ ను ఏర్పాటు చేయాలని, ఏరియాలో చాలా క్వాటర్లు శిథిలావస్థకు చేరినందున వెంటనే నూతన క్వాటర్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, నూతన బదిలీ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, మెరుగైన క్యాడర్ స్కీమ్ విధానాన్ని ప్రవేశపెట్టి నూతన ప్రమోషన్ పాలసీని తీసుకురావాలని, ఏరియా ఆసుపత్రులలో నాణ్యమైన మందులు అందుబాటులో ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని, రిఫరల్ సిస్టంను మార్చాలని మైన్ యాక్సిడెంట్ కు గురైన కార్మికుడిని ముందుగా డిస్పెన్సరీకి తీసుకువెళ్లడం తర్వాత వెంటనే ఏరియా ఆసుపత్రి నుండే డైరెక్టుగా రిఫరల్ చేసేలా తగు చర్యలు తీసుకోవాలని, 35% లాభాల వాటాను వెంటనే ప్రకటించాలని, ఎన్నో ఏళ్లుగా కార్మికులు ఎదుర్కొంటున్న మారుపేర్ల సమస్యను వెంటనే తీర్చాలని, వివిధ కారణాల వలన ఉద్యోగాలను కోల్పోయిన డిస్మిస్డ్ కార్మికులకు మరొక అవకాశం ఇవ్వాలని, కార్మికులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్న దాదాపు 3700 విజిలెన్స్ కేసులను లోక్ అదాలత్ ఏర్పాటు చేసి ఒకేసారి పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని, మహిళా కార్మికుల ప్రత్యేక అవసరాల దృష్ట్యా అన్ని గనులు మరియు విభాగాలల్లో ప్రత్యేక టాయిలెట్స్ మరియు రెస్ట్ రూమ్లు ఇతర సదుపాయాలు ఏర్పాటు చేయాలని సమస్యల పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ పేర్కొన్నారు. అలాగే ఆర్జి3 మరియు అడ్రియాలా ఏరియాలోని రోడ్డు మరమ్మతులు, నీటి సమస్యలు, సీఎంపిఎఫ్ చిట్టిలలో అవకతవకలు, ఆపరేటర్ల పదోన్నతి, ఏఎల్పి గనిలో మరుగుదొడ్లు, తాగునీటి సమస్యలు, మౌలిక సదుపాయాలు, ఓసీ1 యస్‌డిలో సైకిల్ షెడ్డు నిర్మాణం, ఓసి1 గనికి 8వ కాలనీ నుంచి వచ్చే రోడ్డు మరమ్మతులు, ఓసీ1 గనిలో యంత్రాల పనితీరు, కొరత తదితర సమస్యలను విన్నవించి పరిష్కార దిశలో సత్వర చర్యలు తీసుకోవాలని ఉద్యోగుల సమక్షంలో మేనేజర్ గారికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో గని పిట్ కార్యదర్శి గునిగంటి వెంకటస్వామి, ఏరియా కోశాధికారి కొలిపాక సారయ్య, నాయకులు సయ్యద్ సలీం, ఎం ప్రభాకర్ రెడ్డి, రవికుమార్, చంద్రయ్య, రామచంద్రారెడ్డి, ప్రవీణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పెంచికలపేట రోడ్డుకు మంత్రి శ్రీధర్ బాబుతో మహర్దశ

## ప్రారంభం కానున్న రోడ్డు పనులు.

కమాన్ పూర్

రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో పెంచికల పేట రోడ్డుకు మహర్దశ కలగనుంది.మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలతో పెంచికల పేట రోడ్డు పనులకు నేడో రేపో పనులకు మోక్షం కానుంది. ఇటీవల వ్యవసాయ మార్కెట్ కమిటీ సన్మాన సభలో సింగల్ విండో ఛైర్మన్ ఇనగంటి భాస్కరరావు మాట్లాడుతూ పెంచికలపేట రోడ్డు పనులు ప్రారంభం కాక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని పనులు ప్రారంభమయ్యేలా మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లారు. మూడు కిలోమీటర్ల రోడ్డుకు నాలుకోట్ల 5 లక్షలు మంజూరైనట్లు మంత్రి ఆ సభలో తెలియజేశారు. అలాగే ఎఫ్ సి ఐ గేట్ వరకు మరో ఏడు కోట్ల 9 లక్షలతో ప్రతిపాదనలు పంపించడం జరిగిందని మంత్రి సభలో తెలియజేశారు. ఆ నిధులు సైతం త్వరలో విడుదలవుతాయని మంత్రి సభలో తెలియజేశారు .కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీపాదరావు విగ్రహం నుండి పెంచికల్ పేట్ జంక్షన్ ( గ్రామ పంచాయతీ కి వెళ్లి రహదారి మూలమలుపు) వరకు డబుల్ రోడ్డు నిర్మాణం పనులు మరికొద్ది రోజుల్లో ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలిసింది. ఇటీవల ఆ రహదారి నిర్మాణ కాంట్రాక్ట్ సంస్థ కు చెందిన పిడిఆర్ ప్రతినిధి విజయేందర్ రెడ్డి వారితో పాటు ఇంజనీర్ అనుదీప్ రహదారిని పరిశీలించారు. ఈ రహదారి నిర్మాణానికి రూ, 4 కోట్ల 5 లక్షల నిధులు మంజూరు



అయ్యాయి. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఇప్పుడు ఈ రహదారి నిర్మాణంలో థార్ రోడ్డుతో పాటు సిమెంట్ బిట్ రోడ్లు కొన్ని చోట్ల వేయాల్సి ఉంది. ఈ క్రమంలో ఇప్పట్లో సిమెంట్ రోడ్డు పనులు నిర్వహించడం పూర్తి చేసినంకా వర్షాలు తగ్గాక థార్ రోడ్డు పనులు చేపట్టే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఈ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరుయై నెలలు గడుస్తున్న ఇంకా పనులు చేపట్టడం లేదని పీ. ఏ. సీ. ఎస్ ఛైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లగా.. ఆ కాంట్రాక్టర్ తో ఫోన్ లో మాట్లాడి త్వరిత గతిన పనులు ప్రారంభించి పూర్తి చేయాలని సూచించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలోనే ఆ కాంట్రాక్ట్ సంస్థ త్వరలోనే పనులు చేపట్టేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది.

==============================

# హైదరాబాద్ లోనే వార్2 ఈవెంట్

హైదరాబాద్, ఆగస్టు 7,

బాలీవుడ్ సినిమాల్లో ప్రీ రిలీజ్ ఈవెంట్ కల్చర్ తక్కువ. కాలేజీలకు వెళ్లి ఈవెంట్లు చేస్తారు. ముంబైలో ప్రెస్ మీట్స్ పెడతారు. కానీ, తెలుగులో అలా కాదు! సినిమాకు ముందు అభిమానుల సమక్షంలో భారీ ఎత్తున ప్రీ రిలీజ్ ఈవెంట్స్ నిర్వహిస్తారు. ఎన్టీఆర్ ఫస్ట్ హిందీ సినిమా 'వార్ 2'కు కూడా తెలుగులో భారీ ఈవెంట్ ప్లాన్ చేశారు. ఆ కార్యక్రమం గురించి నిర్మాత నాగవంశీ అప్డేట్ ఇచ్చారు.విజయవాడలో 'వార్ 2' ప్రీ రిలీజ్ ఈవెంట్ జరుగుతుందని ప్రచారం జరిగింది. అది నిజం కాదు. హైదరాబాద్ సిటీలో 'వార్ 2' ఈవెంట్ చేయనున్నట్లు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ స్టేట్స్ డిస్ట్రిబ్యూషన్ రైట్స్ తీసుకున్న సూర్యదేవర నాగవంశీ తెలిపారు. ఆదివారం... అంటే ఆగస్టు 10న హైదరాబాద్ సిటీలో 'వార్ 2' ప్రీ రిలీజ్ ఈవెంట్ చేయనున్నట్లు నాగవంశీ స్పష్టం చేశారు. అయితే ఇంకా అనుమతులు రాలేదని తెలిపారు. పోలీసుల నుంచి అనుమతులు లభించిన తర్వాత వెన్యూ డీటెయిల్స్ అనౌన్స్ చేయనున్నారు.: 'వార్ 2' రిలీజ్ డేట్ అందరికీ తెలిసిందే. ఆగస్టు 14న ఈ సినిమా థియేటర్లలోకి వస్తోంది. అంత కంటే ముందు హీరోలు మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్ మీద తెరకెక్కించిన పాట మీద అందరి ఆసక్తి నెలకొంది.ఆ సాంగ్ గ్లింప్స్ విడుదల చేయనున్నారు. ఫుల్ సాంగ్ థియేటర్లలో చూడాలని యష్ రాజ్ ఫిల్మ్స్ సంస్థ పేర్కొంది. తెలుగుతో పాటు తమిళ, హిందీ భాషల్లో సినిమా విడుదల అవుతోంది.

# తహసిల్దార్ జ్యోతి ఆత్మకు శాంతి కలగాలి.

కమాన్ పూర్

తహసిల్దార్ జ్యోతి ఆత్మకు శాంతి కలగాలని అంతర్గాంతహసిల్దార్ గెజిటెడ్ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షుడు తూము రవీందర్ పటేల్ కోరారు. ఈ మేరకు ఆమె సంతాప సభను అంతర్గంలో బుధవారం నిర్వహించారు. పని ఒత్తిడి వల్ల అధికారుల వత్తిళ్ల వల్లనే మంగళవారం రాత్రి జ్యోతి గుండెపోటుతో మరణించిందని తూము రవీందర్ ఆరోపించారు. గతంలో పాలకుర్తి తాసిల్దారుగా వచ్చి విధులను నిర్వహిస్తున్నప్పుడు కూడా పై అధికారులు ఒత్తిడి గురి చేస్తున్నట్లుగా తనకు గతంలో తెలపడం జరిగిందని తూము రవీందర్ తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు ఇద్దరు అధికారులు గుండెపాడుతో మరణించడం జరిగిందని అలాగే ఉద్యోగులు అధికారుల ఒత్తిడికి లోను కాకుండా ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని ఈ సందర్భంగా అన్నారు. అలాగే ఉద్యోగులకు భద్రత కరువైందని తూము రవీందర్ పటేల్ అన్నారు. ఇప్పటికైనా అధికారులు ఉద్యోగస్తులపై ఒత్తిడి తీసుకురావద్దని ఆయన కోరారు.

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవం జయప్రదం చేయండి

చింతపల్లి/అరకులోయ

ఆదివాసీగిరిజన సంఘం మండల ప్రధాన కార్య దర్శి సాగిన చిరంజీవి చింతపల్లి మండలం చౌడుపల్లి పంచాయతీ పిన్న కొత్తూరు గ్రామంలోప్రపంచ ఆదివాసీ వార్సోత్స వాలుపురస్కరించుకుని గిరిజన సంఘం ఆధ్వర్యంలో జెండా అవిష్క రణచేయడ మైన్నది.ఈ సందర్భంగాగిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి మాట్లాడుతూ ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవం రోజున జీవో నెంబర్ 3 స్థానంలో ఏజెన్సీలో 100% ఉద్యోగ ఉపాధ్యా య రిజర్వేషన్ ను జీవో ను తీసుకుని వచ్చి ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఆగస్ట 9న గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ప్రకటన చేయాలి. జీవో నెంబర్ 3 స్థానంలో ఏజెన్సీలో 100% ఉద్యోగ ఉపాధ్యాయ నియామక చట్టం చేసి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలి ఏజెన్సీ షెడ్యూల్ ప్రాంతంలో జీవో నెంబర్ 3 చట్టబద్ధంగా ఉండగా 19 శాఖల్లో 35 రకాల ఉద్యోగాలు ఆదివాసుల హక్కుగా పొందేవారు 2020లో సుప్రీం కోర్ట్ జీవో నెంబర్ 3 రద్దు చేయడంతో ఏజెన్సీలో హక్కు గా పొందే ఉద్యోగ అవకాశాలు లేకుండా పోయింది రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్ లో ఆరు శాతం రూల్ ఆఫ్ రిజర్వేషన్ పట్టించడంతో ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరిగింది రాష్ట్ర ఏజెన్సీ ఐటీడీఏ పరిధిలో 766 నోటిఫికేషన్ చేస్తే ఆదివాసులకు దక్కేది కేవలం 42 పోస్టులు మాత్రమే ఆదివాసీ ప్రాంతంలో 94 శాతం నివాసం ఉన్న ఆదివాసులకు ఆరు శాతం పోస్టులు ఆరు శాతం నివాసం ఉన్న గిరిజన నేతలకు మాత్రం 94 శాతం పోస్టులు దక్కడాన్ని ఆదివాసులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు ఆదివాసీ గిరిజన సంఘం ఏజెన్సీ స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ మరియు ఇతర ఆదివాసి సంఘాల పోరాటలతో అటూ కార్యాలయంలో చర్చలు అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి గిరిజన సంక్షేమ శాఖ రివ్యూ సమావేశం అనంతరం ఏజెన్సీలో 100% ఉద్యోగాలు ప్రకటనకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటన చేస్తారు ప్రభుత్వం రంపచోడవరం పార్వతిపురం మన్యం పాడేరులో ఐటిడిఏ లో జీవో నెంబర్ 3 చట్టబద్ధతపై ప్రజాభిప్రాయం సేకరణ చేసినప్పుడు ఏజెన్సీలో 100% ఉద్యోగ ఉపాధ్యాయ నియమక చట్టం చేసి రాజ్యాంగ రాజ్యాంగంలో తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేసింది ప్రభుత్వం మాత్రం జీవో నెంబర్ 3 చట్టబద్ధతకు 3 ఆప్షన్లను పరిశీలన చేస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది ఆదివాసి ప్రాంతంలో 100% ఉద్యోగం కల్పిస్తేనే ఆదివాసులకు న్యాయం జరుగుతుందని మిగతా ఆప్షన్ లైన 50% మరియు జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ అమలు చేస్తే ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేస్తున్నది.

# విలీనం ప్రచారంతో విలవిల

అదిలాబాద్, ఆగస్టు 7,

భారతీయ జనతా పార్టీ తన ప్రాభావాన్ని చాటుకునే ప్రయత్నంలో భాగంగా బీఆర్ఎస్ పై విలీనాస్త్రం సంధించింది. పార్టీలో అంతర్గత పోరు, కేసులతో సతమతమవుతూ క్రమక్రమంగా క్షీణిస్తున్న దశలో చేరికల పర్వానికి తెరలేపింది. దక్షిణ తెలంగాణలోని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాపై కన్నువేసింది. అక్కడ గతంలో క్రియాశీలకంగా వ్యవహరించి, కేసీఆర్ కు బలమైన మద్దతునిచ్చే నాయకత్వంను తమవైపుకు తిప్పుకునేందుకు వేసిన పాచిక పారింది. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసి ఓడిన ఎమ్మెల్యే లను చేర్చుకునేలా వేసిన ప్లాన్ విజయవంతమైంది. పార్టీ అధికారంలో ఉండగానే వీరిని బీజేపీ వైపు ఆకర్షించేందుకు చేసిన ప్రయత్నం చివరి క్షణంలో కేసీఆర్ గండికొట్టిన విషయం తెలిసిందే. కానీ ఆ ఎపిసోడ్ లో ఉన్న అప్పటి ఎమ్మెల్యేలందరూ ప్రస్తుతం మాజీలుగా బీజేపీ కి జై కొట్టడం ఆశ్చర్యానికి దారితీస్తోంది.దక్షిణ తెలంగాణ లోని జిల్లాల్లో గతంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి ఎన్నికైన నాయకులు తమ నివాసాన్ని దాదాపు హైదరాబాద్ కు మార్చుకున్నారు. దీంతో స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించలేక, వారు పట్టుకోల్పోయి గత ఎన్నికల్లో ఓటమి చవిచూశారు. అయితే గత ఒకటిన్నర సంవత్సరాలుగా పార్టీలో అంతర్యుద్ధం, లుకలుకలతో పాటు, కవిత జైలుపాలు కావడం, పార్టీ కార్యకలాపాలు తగ్గుముఖం పట్టడం, వరుస కేసుల్లో పార్టీ పెద్ద నాయకులు విచారణలు ఎదుర్కోవడం అనే అంశాలతో పాటుపార్టీ బీజేపీ తో విలీనమౌతున్నది అనే ప్రచారం హోరెత్తింది.జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకొని ముందు చూపు ప్రదర్శించాలనే ఆలోచన చేస్తున్న సమయంలో బీజేపీ లో చేరేందుకు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. తాము పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు అధినాయకుడు కేసీఆర్ దృష్టికి

# నేత కార్మికులు మహిళల ఆర్థిక సంక్షేమానికి పూర్తి సహకారం

సిద్దిపేట

నేత కార్మికులు మహిళల ఆర్థిక సంక్షేమానికి పూర్తి సహకారం అందిస్తానని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు. గురువారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా చేనేత మరియు జౌళిశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ కె. హైమావతి విశిష్ట అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో మొదటగా చేనేత ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.మన గత నాగరికతకు ఆనవాళ్ళు మనం వేసుకునే వస్త్రాలేనని, ఒక చీరను తయారు చేయడం వెనుక ఎంతోమంది కృషి, కష్టం దాగుంటుందనీ, ఒక చీరను తయారు చేయడంలో మీ సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని అభివర్ణించారు. నేతన్నల సంక్షేమం, అభివృద్ధి కొరకు మీరందరు కలిసి సొసైటీలను ఏర్పాటు చేసుకోవాలని, అందుకొరకు ఎలక్షన్ నిర్వహించుకోవాలని సూచించారు. ఈ సొసైటీలు కొందరి కొరకు కాకుండా నేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వారి సంక్షేమం కోసం పనిచేయాలని కోరారు. జిల్లాను గొల్లభామ ఉత్పత్తులకు బ్రాండ్ గా నిలపడంలో మీరందరు కృషి చేయాలని పిలుపు నిచ్చారు, ప్రతి నేత కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించే విధంగా, ప్రస్తుత మార్కెట్ ట్రెండ్ కు అనుగుణంగా ఉత్పత్తులు రావాలని, ఇందుకొరకు జాతీయ ఉత్పత్తి సంస్థల సహకారం తో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నూతన వస్త్రాలను ఉత్పత్తి చేయాలన్నారు, ఇందుకొరకు ప్రభుత్వం తరపున తన పూర్తి సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఇకపై ప్రతి సోమవారం నేను కాటన్ వస్త్రాలను ధరించడంతో పాటు జిల్లా యంత్రాంగం కూడా కాటన్ దుస్తులు ధరించేలా చూస్తానని తెలిపారు. చేనేత వస్త్రాల తయారీలో మహిళలు సంఘంగా ఏర్పడితే వారందరికీ స్థలం ఇవ్వడంతో పాటు ఆర్థిక తోడ్పాటు కొరకు బ్యాంకర్ల ద్వారా సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ మాట్లాడుతూ. మహేశ్వరి చీరల్ని నా జిల్లా, మధ్యప్రదేశ్ నుండి వస్తాయని, మీద్వారా తయారు చేయబడే ఒక చీర వారం నుండి 10 రోజులు కృషి ఫలితమని , సిద్దిపేట చేనేతకు ప్రాధాన్యం ఇవ్వాడానికి కృషి అందిస్తానని, సిద్దిపేట గొల్లభామ కు ప్రాచుర్యం కల్పించడంలో నా వంతు కృషి చేస్తానని అన్నారు. మనమందరం వారంలో ఒకరోజు చేనేత వస్త్రాలను ధరించాలని అప్పుడే సమాజంలో నేత వస్త్రాలపై ఆసక్తి పెరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో చివరగా గత 40 నుండి 50 సంవత్సరాలుగా చేనేత వృత్తిలో కొనసాగుతున్న పలువురు నేత కార్మికులను సన్మానించారు. అనంతరం వ్యాసరూప రచన మరియు స్పీచ్ కార్యక్రమంలో పాల్గొని ప్రతిభను చాటిన విద్యార్థినులను సత్కరించారు. తదనంతరం నేతన్న పొదుపు పథకం కింద 550 మంది లబ్ధిదారులకు 15,84,000 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత మరియు జౌళి శాఖ అధికారి సాగర్, జిల్లా పంచాయితీ అధికారి దేవకీదేవి, ఉద్యానవన శాఖ అధికారి, జడ్పీ సిఈఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చైనా పర్యటనకు మోడీ...

న్యూఢిల్లీ, ఆగస్టు 7,

భారత్ మంచితనాన్ని ఆసరాగా చేసుకుని పన్నుల పేరుతో బెదిరిస్తున్న ట్రంప్‌కు షాకిచ్చిందేకు ప్రధాని మోదీ రెడీ అయ్యారు. ఇప్పటికే రష్యాతో స్నేహం వదులుకునేది లేదని ఇండియా స్పష్టం చేసింది. ఇప్పుడు చైనాతోనూ సన్నిహితమవుతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎస్‌సీఓ సమ్మిట్ కోసం చైనాకు వెళ్లనున్నారు. గల్వాన్ ఘర్షణ తర్వాత మొదటి సారి భారత ప్రధానమంత్రి బీజింగ్ యాత్రకు వెళ్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1, 2025 వరకు చైనాలోని టియాంజిన్‌లో జరిగే షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) సమ్మిట్‌లో పాల్గొనేందుకు చైనా సందర్శించనున్నారు. ఇది 2020 జూన్‌లో గల్వాన్ లోయలో భారత , చైనా సైనికుల మధ్య జరిగిన హింసాత్మక ఘర్షణ తర్వాత మొదటి పర్యటన. ఈ ఘర్షణలో 20 మంది భారత సైనికులు , కనీసం నలుగురు చైనా సైనికులు మరణించారు, దీని తర్వాత భారత్-చైనా సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. మోదీ పర్యటన ఈ సందర్శన రెండు దేశాల మధ్య సంబంధాలలో మెరుగుదలకు సూచన అనుకోవచ్చు. 2020 జూన్ 15న లడఖ్‌లోని గల్వాన్ లోయలో లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్ (ఎల్‌ఏసీ) వెంబడి భారత, చైనా సైనికుల మధ్య జరిగిన ఘర్షణ 45 సంవత్సరాలలో రెండు దేశాల మధ్య మొదటి తీవ్ర ఉద్రిక్త ఘటనగా నిలిచింది. ఈ ఘర్షణలో భారత్ 20 మంది సైనికులను కోల్పోగా, చైనా అధికారికంగా నలుగురు సైనికుల మరణాన్ని ధృవీకరించింది. ఈ సంఘటన ద్వైపాక్షిక సంబంధాలను చారిత్రక కనిష్ఠ స్థాయికి దిగజార్చింది, దీని ఫలితంగా భారత్ చైనా యాప్‌లపై నిషేధం, పెట్టుబడులపై కఠిన నియంత్రణలు, రెండు దేశాల మధ్య నేరుగా విమాన సర్వీసుల రద్దు వంటి చర్యలు తీసుకుంది. ఈ ఘర్షణ తర్వాత, రెండు దేశాలు ఎల్‌ఏసీ వెంబడి ఉద్రిక్తతలను తగ్గించేందుకు పలు దఫాల సైనిక, దౌత్యపరమైన చర్చలు జరిపాయి. 2024 అక్టోబర్‌లో రష్యాలో జరిగిన బ్రిక్స్ సమ్మిట్‌లో ప్రధానమంత్రి మోదీ, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ మధ్య జరిగిన సంక్షిప్త సమావేశం ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరచడానికి అవకాశంగా మారిందది. ఈ సమావేశంలో, ఎల్‌ఏసీ వెంబడి మిగిలిన ఉద్రిక్తతలను పరిష్కరించేందుకు ప్రత్యేక ప్రతినిధుల (ఎస్‌ఆర్) సంభాషణలను పునఃప్రారంభించాలని నిర్ణయించారు. ఎస్‌సీఓ సమ్మిట్, భారత్, చైనా, రష్యా, పాకిస్తాన్, ఇరాన్, ఇతర సభ్య దేశాల నాయకులను ఒక వేదికపై తీసుకొస్తుంది, ఇది ఉగ్రవాదం, వాణిజ్యం, కనెక్టివిటీ, ప్రాంతీయ భద్రత వంటి అంశాలపై సహకారాన్ని ప్రోత్సహిస్తుంది. మోదీ ఈ సమ్మిట్‌లో పాల్గొనడం ద్వారా, ఉగ్రవాదంపై భారత్ గట్టి వైఖరిని, ముఖ్యంగా సరిహద్దు దాటిన ఉగ్రవాదంపై దృష్టి సారించనున్నారు. ఈ సమ్మిట్‌లో చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్, పాకిస్తాన్ ప్రధాని షెబాజ్ షరీఫ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వంటి నాయకులతో మోదీ ఒకే వేదికను పంచుకోనున్నారు. ఇాఅూ సమ్మిట్‌లో మోదీ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో కూడా షేక్ హ్యాండ్ చేయనున్నారు. అమెరికా ఎన్ని ఆంక్షలు పెట్టినా భారత్ వెనక్కు తగ్గడం లేదు. 25 శాతం టారిఫ్‌తో పాటు రష్యా నుంచి ఆయిల్ కొంటే పెనాల్టీ వేస్తామని ట్రంప్ హెచ్చరించారు.. అయినా భారత్ వెనక్కు తగ్గలేదు. రష్యాతో చమురు మైత్రి దశాబ్దాల నుంచీ కొనసాగుతోందని.. దానిని వదులుకోబోమని చెప్పింది. ఇప్పుడు షాంఘైలో మరోసారి పుతిన్‌ను కలిసి అమెరికాకు స్పష్టమైన సందేశం ఇవ్వాలని భారత్ అనుకుంటోంది.భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ జూలై 13-15, 2025లో చైనా సందర్శించి, చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ, ఉపాధ్యక్షుడు హాన్ జెంగ్‌లతో సమావేశమై, ఎస్‌సీఓ సమ్మిట్‌కు మార్గం సుగమం చేశారు. జైశంకర్ ఈ సందర్శనలో, 2024 అక్టోబర్‌లో మోదీ-జీ సమావేశం తర్వాత ద్వైపాక్షిక సంబంధాలలో కనిపిస్తున్న మెరుగుదలను కొనసాగించాలని, కైలాస్ మానససరోవర యాత్ర పునఃప్రారంభం వంటి సానుకూల చర్యలను స్వాగతించారు

# వీసా కష్టాలు

హైదరాబాద్, ఆగస్టు 7,

ట్రంప్ ప్రభుత్వం అమెరికాలో అక్రమంగా ఉండేవారిని నియంత్రించేందుకు కొత్తగా వీసా బాండ్ విధానం ప్రవేశ పెట్టింది. ఎంపిక చేసిన దేశాల పర్యాటకులు, వ్యాపార వీసాదారులకు దాదాపు రూ.13 లక్షల వరకు బాండ్ చెల్లించాల్సి ఉంటుంది. గడువులోగా తిరిగి వెళితే ఆ డబ్బు తిరిగి వస్తుంది. ఈ విధానం ఆగస్టు 20 నుంచి అమల్లోకి రానుంది. దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరి ఈ కొత్త నిబంధనలు ఎలాంటి పరిణామాలకు దారితీస్తాయో వేచి చూడాలి.అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రెండోసారి పదవీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి చాలా దూకుడుగా వ్యవహరిస్తున్నారు. అమెరికాలో అక్రమంగా ఉండేవారిని వారి స్వస్థలాకు పంపించిన ఆయన కఠిన నియమ నిబంధనలు తీసుకు వస్తున్నారు. అయితే తాజాగా అమెరికాలో అక్రమంగా ఉండేవారిని (వీసా ఓవర్‌స్టే) నియంత్రించేందుకు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. బీ1, బీ2 వీసా దరఖాస్తుదారుల కోసం కొత్తగా 12 నెలల పాటు అమలు చేయనున్న వీసా బాండ్ పైలట్ కార్యక్రమాన్ని అమెరికా విదేశాంగ శాఖ ప్రారంభించింది. ఈ కొత్త నిబంధనల ప్రకారం, ఎంపిక చేసిన కొన్ని దేశాల నుంచి వచ్చే పర్యాటకులు, వ్యాపార వీసాదారులకు 15,000 డాలర్లు (భారత కరెన్సీలో సుమారు రూ.13 లక్షలు) వరకు బాండ్ చెల్లించాల్సి ఉంటుంది. ప్రయాణికులు అమెరికా నుంచి గడువులోగా తిరిగి వెళ్లినట్లయితే ఈ బాండ్ మొత్తాన్ని వారికి తిరిగి చెల్లిస్తారు.ఈ కొత్త పైలట్ కార్యక్రమం ఆగస్టు 20వ తేదీ నుంచి అమల్లోకి రానుంది. వీసా గడువు ముగిసిన తర్వాత కూడా అమెరికాలో ఉండిపోయే వారి సంఖ్యను గణనీయంగా తగ్గించడమే లక్ష్యంగా ఈ విధానాన్ని తీసుకువచ్చారు. ఈ కొత్త విధానం పౌరులు అమెరికాలో అక్రమంగా ఉండటానికి ప్రయత్నించకుండా నిరోధించగలదని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది. అయితే ఏ దేశాలకు ఈ నిబంధన వర్తిస్తుందనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. గతంలో వీసా గడువు ముగిసిన తర్వాత కూడా అమెరికాలో ఉండిపోయే వారి శాతం ఎక్కువగా ఉన్న దేశాలకు ఈ నిబంధనలు వర్తించవచ్చని నిపుణులు భావిస్తున్నారు.ఈ




బాండ్ విధానం వల్ల అమెరికాకు ప్రయాణించాలనుకునే వారికి ఆర్థికంగా పెద్ద భారం పడనుంది. పర్యాటక వీసా కోసం దరఖాస్తు చేసేవారు కూడా 15,000 డాలర్ల వరకు అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. ఈ మొత్తం చాలా మందికి అందుబాటులో లేకపోవచ్చు. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాల నుంచి వచ్చే పర్యాటకులకు, విద్యార్థులకు, చిన్న వ్యాపారవేత్తలకు ఇది ఒక పెద్ద ఆర్థిక సవాలుగా మారనుంది. ఈ నిర్ణయం వీసా దరఖాస్తు ప్రక్రియను మరింత సంక్లిష్టంగా మార్చడంతో పాటు అమెరికా పట్ల అంతర్జాతీయ పర్యాటకులలో ఉన్న ఆకర్షణను తగ్గించే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయప డుతున్నారు.ట్రంప్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వలస విధానాలు, వీసా నిబంధనలను కఠినతరం తేశారు. ఈ తాజా నిర్ణయం కూడా అదే విధానంలో భాగమని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే ఈ విధానంపై ఇప్పటికే పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇది అంతర్జాతీయ ప్రయాణాలకు ఆటంకం కలిగించడమే కాకుండా, విదేశాల నుంచి అమెరికాకు వచ్చే టాలెంట్, పెట్టుబడులను కూడా ప్రభావితం చేస్తుందని కొందరు వాదిస్తున్నారు. ఈ పైలట్ కార్యక్రమం 12 నెలల పాటు అమలులో ఉంటుంది. దాని ఫలితాల ఆధారంగా భవిష్యత్తులో శాశ్వత విధానాన్ని రూపొందించాలా వద్దా అనేది ప్రభుత్వం నిర్ణయిస్తుంది. చూడాలి మరి ముమ్ముందు ఏం జరగనుంది అనేది.

# నల్గొండ బ్రదర్స్ చెరోదారి...

నల్గొండ, ఆగస్టు 7,

తనకు మంత్రి పదవి దక్కకపోవడంపై అసంతృప్తితో ఉన్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అవకాశం దొరికినప్పుడల్లా తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంతో పాటు, పార్టీ అధిష్ఠానంపై విమర్శనాస్త్రాలు సంధిస్తూనే ఉన్నారు. మరోవైపు ఆయన సోదరుడు, మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి సీఎం రేవంత్‌రెడ్డికి అండగా నిలుస్తూ.. ఆయనకు మద్దతుగా మాట్లాడుతుండటం రాజకీయవర్గాల్లో కలకలం రేపుతోంది. ఆ క్రమంలో ఈ అన్నదమ్ములు వ్యవహారం ఉమ్మడి నల్గొండ జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది. వైఎస్ శిష్యులుగా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చిన కోమటిరెడ్డి సోదరులు. కోమటిరెడ్డి బ్రదర్స్ కాంగ్రెస్ పార్టీలో ఫైర్ బ్రాండ్స్. రాష్ర వ్యాప్తంగా మంచి గుర్తింపు ఉన్న లీడర్స్. ఉమ్మడి రాష్ట్ర కాంగ్రెస్‌లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి శిష్యులుగా రాజకీయాల్లోకి వచ్చి నల్లగొండ జిల్లాలో తనదైన ముద్ర వేసుకున్నారు. గతంలో ఇద్దరు ఎం మాట్లాడిన ఎం చేసినా కలిసి కట్టుగా ముందుకు వెళ్ళే వారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి కనిపించడం లేదనే చర్చ జరుగుతుందట. అలా అని వారిద్దరి మధ్య గొడవలు కూడా ఏమి లేవని, ఇద్దరి అభిప్రాయాలు భిన్నంగా ఉన్నాయని వారి సన్నిహితులు అంటున్నారు. అధికారంలోకి రాక ముందు పీసీసీ చీఫ్‌లపై మాటల దాడి. తెలంగాణ ఏర్పాటు తర్వాత కోమటిరెడ్డి బ్రదర్స్ తమదైన శైలిలో రాజకీయం చేశారు. కాంగ్రెస్‌లో కొనసాగుతూనే తమతమ ఎజెండాలు నడిపించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు పీసీసీ చీఫ్‌లుగా వ్యవహరించిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ,రేవంత్ రెడ్డిలని ఇద్దరు వ్యతిరేకించి మాటల దాడి చేసేవారు.. తర్వాత కాంగ్రెస్‌ను కాదనుకుని రాజగోపాల్‌రెడ్డి పార్టీని వదులుకుని బయటకు వెళ్లి తిరిగొచ్చారు. కానీ ఇప్పుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రిగా సీఎం రేవంత్ రెడ్డికి అనుకూలంగా ఉంటే?మంత్రి పదవి రాని రాజగోపాల్ రెడ్డి వ్యతిరేకంగా ఉన్నారనే టాక్ కాంగ్రెస్‌లో నడుస్తోంది. సీఎం ఎవరనేది హైకమాండ్ నిర్ణయిస్తుందని రాజగోపాల్ ట్వీట్. పదేళ్లు తానే సీఎం గా ఉంటా రాసి పెట్టుకో కెసిఆర్ అంటూ పాలమూరు నుంచి సవాల్ విసిరిన రేవంత్ రెడ్డికి ఆ మరునాడే ట్వీట్ ద్వారా కౌంటర్ ఇచ్చే ప్రయత్నం చేశారు రాజగోపాల్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ, ఎవరు సీఎం అనేది పార్టీలో నిర్ణయించి హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుందని ట్వీట్ చేశారు. రాజగోపాల్ రెడ్డి చేసిన ట్వీట్‌ను ఎవరూ పట్టించుకోనప్పటికి?ఆయన ట్వీట్ చేసిన మర్నాడే సోదరుడు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. సీఎం రేవంత్‌పై రాజ్‌గోపాల్‌రెడ్డి అసంతృప్తి రాగం వ్యక్తం చేస్తుంటే ఆయన సోదరుడు వెంకట్‌రెడ్డి సీఎంకు మద్దతుగా నిలవడం హాట్ టాపిక్‌గా మారింది. నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించాక సీఎం రేవంత్‌రెడ్డికి ఫోన్ చేశారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. తెలంగాణకు మళ్లీ మీరే సీఎం కావాలని ఆకాంక్షించారు. మరోసారి మీరు సీఎం అయ్యేందుకు గణపతి పూజతోపాటు హోమం కూడా చేశానని తన మనోగతాన్ని సీఎంతో పంచుకున్నారు మంత్రి కోమటిరెడ్డి. దీంతో అన్ని పార్టీల నేతలు కోమటిరెడ్డి బ్రదర్స్ పరస్పర వైఖరిపై చర్చించుకుంటున్నారట. అన్న ఇలా తమ్ముడు అలా మాట్లాడటం ఎవరికీ అంతు పట్టడంలేదట. అయితే సీఎం రేవంత్ కు మాత్రం కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యలు బలాన్ని చేకూర్చినట్లైందనే టాక్ పార్టీ నేతల్లో నడుస్తోందట. మంత్రి పదవి కాపాడుకోవడం కోసం ఒకరు మాట్లాడుతున్నారా?మంత్రి పదవి రాలేదనే కోపంతో మరొకరు మాట్లాడుతున్నారా అనే చర్చ పొలిటికల్ సర్కిల్స్‌లో నడుస్తోందట. మొత్తంగా అన్నదమ్ములిద్దరూ విరుద్ధంగా స్పందించడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి

# 1100 కిలోమీటర్ల కొత్త రహదారులు

హైదరాబాద్, ఆగస్టు7, (

తెలంగాణలో రహదారుల అభివృద్ధికి కేంద్రం భారీ ప్రణాళికలు సిద్ధం చేసింది. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ (మోర్త్) 15 కొత్త జాతీయ రహదారులను నిర్మించనుంది. మొత్తం 1,123 కిలోమీటర్ల పొడవు గల ఈ ప్రాజెక్టులకు రూ.33 వేల కోట్లు ఖర్చు కానుంది. రాబోయే మూడేళ్లలో ఈ పనులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ రహదారుల నిర్మాణం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు, ఉపాధి కల్పనకు ఊతమిస్తుంది.తెలంగాణ రహదారులకు మహర్దశ పట్టనుంది. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో రహదారులు కీలకం కాగా.. తెలంగాణలో కొత్తగా 15 జాతీయ రహదారులు నిర్మించేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలో కొత్త జాతీయ రహదారులు, బైపాస్ రోడ్లు, వంతెనల నిర్మాణానికి కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ (మోర్త్) భారీ ప్రణాళికలు రూపొందించింది. మొత్తం 15 కొత్త ఎన్‌హెచ్ ప్రాజెక్టులను చేపట్టనుంది. వీటిలో 12 పనులకు ఇప్పటికే డీపీఆర్ (వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక) కన్సల్టెన్సీ కోసం బిడ్‌లను ఆహ్వానించింది. మిగిలిన మూడు పనులకు త్వరలో బిడ్‌లు పిలవనుంది.ఈ ప్రాజెక్టుల మొత్తం పొడవు 1,123 కిలోమీటర్లు కాగా.. ప్రాథమిక అంచనాల ప్రకారం దీనికి రూ.33 వేల కోట్లు ఖర్చు అవుతుంది. కన్సల్టెన్సీ నివేదికలు వచ్చిన తర్వాత త్వరలోనే పనులు ప్రారంభించి, రాబోయే మూడేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ రహదారులు అందబాటులోకి వస్తే.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పుంజుకోనుంది. ఆయా ప్రాంతాల్లో భూముల ధరలకు రెక్కలు



రానున్నాయి. కొత్త పరిశ్రమలు ఏర్పాటు, ఉద్యోగ కల్పన కూడా జరగనుంది. రహదారుల నెట్‌వర్క్ గణనీయంగా మెరుగుపడి, ప్రజలకు ప్రయాణాలు మరింత సురక్షితంగా, వేగంగా మారతాయి.

ముఖ్యమైన ప్రాజెక్టుల వివరాలు

నిజామాబాద్-జగ్‌దల్‌పూర్ (ఎన్‌హెచ్-63): నిజామాబాద్-జగ్‌దల్‌పూర్ సెక్షన్‌లో రోడ్డు పనులు, బ్రిడ్జిల నిర్మాణం, బోధన్-నిజామాబాద్ సెక్షన్‌ను విస్తరించి వంతెనలు ఏర్పాటు.

జడ్చర్ల-కోదాడ (ఎన్‌హెచ్-167): జడ్చర్ల నుంచి కోదాడ వరకు నాలుగు వరుసల రహదారిగా నిర్మాణం, మహబూబ్‌నగర్ బైపాస్ రహదారి.

హైదరాబాద్-మెదక్ (ఎన్‌హెచ్-765డీ): హైదరాబాద్ ఓఆర్ఆర్-మెదక్ మధ్య నాలుగు లేన్ల రహదారి, మెదక్ బైపాస్ నిర్మాణం.

నకిరేకల్-తానంచర్ల (ఎన్‌హెచ్-365): నకిరేకల్-తానంచర్ల సెక్షన్‌లో రహదారి, బ్రిడ్జి నిర్మాణం, సూర్యాపేట-జనగామ మధ్య నాలుగు వరుసల రహదారి, ఖమ్మం-సత్తుపల్లి మధ్య రహదారి.

రుద్రంపూర్-భద్రాచలం (ఎన్‌హెచ్-30): రుద్రంపూర్-భద్రాచలం మధ్య నాలుగు వరుసల రహదారి, కొత్తగూడెం, పాల్వంచ బైపాస్‌ల నిర్మాణం.

మన్నెగూడ-రావులపల్లి (ఎన్‌హెచ్-163): మన్నెగూడ-రావులపల్లి మధ్య నాలుగు వరుసల రహదారి, హైదరాబాద్-భూపాలపట్నం మధ్య రహదారుల ఉన్నతీకరణ, వంతెనల నిర్మాణం.

కల్యాణ్-నిర్మల్ (ఎన్‌హెచ్-61): కల్యాణ్-నిర్మల్ సెక్షన్‌లో నాలుగు వరుసల రహదారి.

పరకాల-భూపాలపల్లి (ఎన్‌హెచ్-353సీ): పరకాల, భూపాలపల్లి బైపాస్ రహదారుల నిర్మాణం.

ఖమ్మం-వరంగల్ (ఎన్‌హెచ్-563): ఖమ్మం నుంచి వరంగల్ వరకు నాలుగు లేన్ల రహదారి నిర్మాణం

# కాళేశ్వరం... శాపమా...వరమా

హైదరాబాద్, ఆగస్టు 7,

రెండేళ్ల క్రితం వరకు తిరుగులేని శక్తిగా వెలుగొందిన భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ ఇప్పుడు ఇంటాబయటా పెనుసవాళ్లను ఎదుర్కొంటోందన్న చర్చ రాజకీయ వర్గాల్లో విస్తృతంగా జరుగుతోంది. ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలు, అంతర్గత కలహాలు, పార్టీ నాయకత్వం ప్రజాక్షేత్రంలోకి రాకపోవడం వంటి పరిణామాలు బీఆర్ఎస్ బలహీనపడుతుందనే అభిప్రాయానికి బలం చేకూరుస్తున్నాయి. ఈ పరిణామాలన్నీ పార్టీ హార్డ్‌కోర్ కార్యకర్తలు, అభిమానులను కలవరపెడుతున్నాయి.బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండగా ప్రతిష్టాత్మకంగా భావించిన కాళేశ్వరం ప్రాజెక్టు ఇప్పుడు ఆ పార్టీకి పెను శాపంగా మారింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికలో ప్రాజెక్టులో జరిగిన అవకతవకలకు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యక్షంగా బాధ్యత వహించాలని పేర్కొనడం కేసీఆర్ ప్రతిష్టను తీవ్రంగా దెబ్బతీసింది. ఒక ప్రాజెక్ట్ వైఫల్యం, దానిపై వచ్చిన అవినీతి ఆరోపణలు పార్టీ నైతిక బలంపై ప్రభావం చూపుతాయి. ఈ నివేదిక బీఆర్ఎస్ కేడర్‌లో ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసిందన్నది నిర్వివాదాంశం. వీటికి తోడు గొర్రెల స్కామ్, ఫోన్ ట్యాపింగ్ కేసు, కేటీఆర్‌పై ఫార్ములా కార్ రేస్ కేసు వంటివి కూడా పార్టీకి ప్రతికూలంగా మారాయి.కాళేశ్వరం సంక్షోభం ఒకవైపు ఉండగానే, మరోవైపు బీఆర్ఎస్ అధినేత కుమార్తె, ఎమ్మెల్సీ కవిత వ్యవహారశైలి పార్టీలో గందరగోళానికి కారణమవుతోంది. సొంత పార్టీ నాయకులపై, ముఖ్యంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై పరోక్ష విమర్శలు చేస్తూ ఆమె చేస్తున్న వ్యాఖ్యలు పార్టీలో అంతర్గత ఆధిపత్య పోరును స్పష్టం చేస్తున్నాయి. ఈ కుటుంబ కలహాలు క్యాడర్‌ను అయోమయానికి గురిచేస్తున్నాయి. నాయకత్వంలో ఐక్యత లేకపోవడం పార్టీ పటిష్టతకు పెద్ద అవరోధంగా మారుతుంది. లిక్కర్ కేసులో జైలుకు వెళ్లినప్పుడు తనకు పార్టీ అండగా లేదని పదే పదే చెబుతున్న కవిత, ఇప్పుడు బీసీ రిజర్వేషన్ల కోసం పార్టీకి సంబంధం లేకుండా 72 గంటల నిరాహార దీక్షకు దిగారుఅధికారం కోల్పోయిన తర్వాత ఒక రాజకీయ పార్టీకి ప్రతిపక్ష పాత్ర అత్యంత కీలకం. కానీ బీఆర్ఎస్ ఈ విషయంలో పూర్తిగా విఫలమైందనే విమర్శలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంపై బలమైన ప్రతిపక్షంగా నిలబడటంలో బీఆర్ఎస్ నాయకత్వం పెద్దగా ఆసక్తి చూపడం లేదు. ప్రభుత్వ లోపాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విషయంలోనూ నిశ్శబ్దంగా ఉంది. ఇది ప్రజల్లో పార్టీపై నమ్మకాన్ని సన్నగిల్లేలా చేస్తోంది. ఇచ్చిన ప్రధాన వాగ్దానాల్లో రైతు రుణ మాఫీ, రైతు భరోసా వంటి వాటిని కూడా కాంగ్రెస్ సంపూర్ణంగా అమలు చేయలేని పరిస్తితి ఉంటే దీనిపై కేవలం మాజీ మంత్రి హరీష్ రావు లాంటి ఒకరిద్దరు నేతలు మాత్రమే ఆందోళన చేశారు. అధికారంలో ఉన్నప్పుడు కుటుంబ పార్టీగా మారిన బీఆర్ఎస్.. ఇప్పుడు ప్రతిపక్ష పాత్ర పోషించేందుకు కుటుంబేతర నేతల వైపు చూడాల్సి వచ్చినా ఎవరూ ఆ స్థాయిలో స్పందించలేని దుస్థితి.బీజేపీలో బీఆర్ఎస్ విలీనం ఊహాగానాలు కూడా పార్టీని మరింత బలహీనపరుస్తున్నాయి. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు తన అనుచరుల వద్ద ఈ ఊహాగానాలను ప్రస్తావిస్తూ పార్టీకి రాజీనామా చేయడం దీనికి తాజా ఉదాహరణ. ఇది పార్టీ నాయకత్వం, భవిష్యత్తుపై ఉన్న సందేహాలకు అద్దం పడుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో పార్టీని నమ్ముకున్న నాయకులు ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కునే అవకాశం ఉంది. బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేయాలన్న కుట్ర జరుగుతోందంటూ స్వయంగా కేసీఆర్ కూతురు కవిత వ్యాఖ్యానించడం పార్టీ నేతలు ఇతర పార్టీలకు వలస వెళ్లేలా ప్రేరేపించినట్టయింది.బీఆర్ఎస్ రజతోత్సవ సభ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపకపోవడం, కేసీఆర్ ప్రజాక్షేత్రంలోకి రాకపోవడం వంటివి పార్టీ నాయకత్వంలో ఉన్న స్తబ్దతకు నిదర్శనాలు. పార్టీ అధ్యక్షుడిగా, మాజీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ క్రియాశీలకంగా వ్యవహరించకపోవడం కార్యకర్తల్లో నిరాశను కలిగిస్తోంది. ఒక బలమైన నాయకుడు లేకపోవడం వల్ల పార్టీని నడిపించేందుకు సరైన దిశానిర్దేశం కొరవడింది.ఈ పరిణామాలన్నీ బీఆర్ఎస్‌కు ఒక సవాల్‌గా మారాయి. కాళేశ్వరం ప్రాజెక్టుపై వచ్చిన నివేదిక, కుటుంబంలో ఆధిపత్య పోరు, బలహీనమైన ప్రతిపక్ష పాత్ర, నాయకత్వ స్తబ్దత వంటి కారణాలు బీఆర్ఎస్‌ను బలహీనపరుస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. క్షేత్రస్థాయిలో ప్రజల చర్చ కూడా ఇదే రీతిలో సాగుతోంది. పార్టీ తిరిగి పుంజుకోవాలంటే కేసీఆర్ వల్లే సాధ్యమవుతుందని ప్రజలు, కార్యకర్తల నుంచి ఆశాభావం వ్యక్తమవుతోంది. కానీ బీఆర్ఎస్‌లోని ఈ పరిణామాలను కాంగ్రెస్, బీజేపీ సొమ్ము చేసుకునే అవకాశం ఉంది. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను తమ వైపు తిప్పుకోవాలన్న వ్యూహాలను రచించే సూచనలు కనిపిస్తున్నాయి.

# అధికారులు నిర్లక్ష్యానికి మంజూరు కాని పెన్షన్.

అరకులోయ

అరకులోయ మండలంలోని బస్కి పంచాయితీ దేవరపల్లి గ్రామానికి చెందిన బాకా సుందరమ్మ( 49) వితంతువు దరఖాస్తు చేసిన పెన్షన్ రావడంలేదు.తన భర్త అయ్యిన బాకా గోపన్న మరణించడంతో వితంతువు పింఛన్లు కోసం బస్కి గ్రామ సచివాలయంలో అనేక సార్లు దరఖాస్తులు చేసిన అధికారులు ఎవరు కుడా పట్టించుకోలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది.పింఛను కోసం ప్రభుత్వ కార్యాలయాలకు పలుమార్లు దరఖాస్తులు ఇచ్చాం రేపు, మాపు పెన్షన్ వస్తాదని ఎదురు చూస్తూనే ఉన్నాం.రెండేళ్ళు కావస్తున్నా పింఛను మంజూరు కాలేదని ఆమె తెలిపారు.దరఖాస్తులు పక్కన పెట్టి అడిగితే పొంతన లేని సమాధానం చెపుతున్నారని ఆమె తెలిపారు.

# ఉపాధి హామీ అమల్లోకి కొత్త రూల్

హైదరాబాద్, ఆగస్టు 7,

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి తెలంగాణ ప్రభుత్వం కొత్తగా ఈకేవైసీ విధానాన్ని ప్రవేశపెడుతోంది. ఆగస్టు 15 నుంచి ఈ విధానం అమలులోకి వస్తుంది. ఈ కొత్త పద్ధతిలో కూలీలను ఫీల్డ్ అసిస్టెంట్లు రెండు సార్లు ఫోటోలను తీసి వాటిని సరిపోల్చి మాత్రమే వేతనాలు మంజూరు చేస్తారు. నకిలీ హాజరు, తప్పుడు ఫోటోల అప్‌లోడ్ వంటి మోసాలను నివారించి వేతనాల చెల్లింపుల్లో పారదర్శకత తీసుకురావడమే దీని ముఖ్య ఉద్దేశంమహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు చేపడుతోంది. నేషనల్ మొబైల్ మానిటరింగ్ యాప్ లో నకిలీ ఫోటోలు అప్‌లోడ్ చేసి వేతనాలు పొందుతున్నారనే విషయం ప్రభుత్వ దృష్టికి రావడంతో.. త్వరలో ఈకేవైసీ విధానాన్ని అమలు చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నిర్ణయించింది. ఈ కొత్త విధానంలో కూలీలు పనికి వచ్చినప్పుడు, నాలుగు గంటల తర్వాత రెండుసార్లు క్షేత్ర సహాయకులు ఫోటోలు తీయాలి.ఈ రెండు ఫోటోల్లోని వ్యక్తులు ఒకేలా ఉంటేనే వేతనాలు మంజూరు చేస్తారు. లేకపోతే వేతనాలు నిలిపివేయబడతాయి. ఉపాధి కూలీలు ఈ విషయాన్ని గమనించాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ విధానం ఆగస్టు 15 నుంచి అమలులోకి రానుంది. దీనిపై సిబ్బందికి త్వరలో శిక్షణ ఇవ్వనున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాను తీసుకుంటే.. 4 లక్షలకు పైగా ఉపాధి కూలీలు ఉన్నారు. చాలా గ్రామాల్లో ఒకరికి బదులు మరొకరు పనులకు వెళ్లి వేతనాలు పొందుతున్నారని సామాజిక తనిఖీల్లో వెల్లడైంది. ప్రజాప్రతినిధుల బంధువులు, క్షేత్ర సహాయకుల కుటుంబీకులు కూడా మస్టర్లలో తప్పుడు హాజరు నమోదు చేస్తున్నట్లు గుర్తించారు.ఈ అక్రమాలను అరికట్టడానికి కేంద్రం ఔఓటూ యాప్‌ను తీసుకొచ్చినా.. కొందరు దానిని కూడా దుర్వినియోగం చేస్తున్నారు. సినీ సెలబ్రెటీలు, రాజకీయ నాయకుల ఫోటోలను అప్‌లోడ్ చేసి వేతనాలు పొందుతున్నారు. ఈ కొత్త వఐజఅ విధానం ద్వారా ఈ అక్రమాలకు పూర్తిగా అడ్డుకట్ట వేయవచ్చని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ చర్యల ద్వారా వేతనాల చెల్లింపుల్లో పూర్తి పారదర్శకత వస్తుందని, నిజమైన కూలీలకు మాత్రమే ప్రయోజనం కలుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది.ఇక గతంలో విధుల నుంచి తొలగించబడిన ఫీల్డ్ అసిస్టెంట్లకు (ఈం) తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించనుంది. వారిని తిరిగి ఉద్యోగంలోకి తీసుకునేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ మేరకు, వారిని తొలగించిన సర్క్యులర్‌ను రద్దు చేసి, తిరిగి విధుల్లోకి తీసుకునే అవకాశాలను పరిశీలించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఇటీవల అధికారులను ఆదేశించారు. ఈ నిర్ణయం తమను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని చాలా కాలంగా ఎదురుచూస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లలో ఆనందాన్ని నింపింది. దీనిపై త్వరలో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

# వేములవాడ ఆలయానికి 693 కోట్లు

కరీంనగర్, ఆగస్టు 7

తెలంగాణ సర్కార్ వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించింది. దక్షిణ కాశీగా పేరుగాంచిన ఈ ఆలయాన్ని యాదాద్రి తరహాలో అభివృద్ధి చేయనున్నారు. ఇందుకోసం దాదాపు 693 కోట్ల రూపాయలు కేటాయించింది. ఈ మొత్తంతో భక్తుల సౌకర్యార్థం పార్కింగ్ స్థలం, షాపింగ్ కాంప్లెక్స్ వంటి అనేక అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఈ పుణ్యక్షేత్రం రూపురేఖలు ఎలా మారనున్నాయో తెలియాలంటే కొన్నాళ్ల పాటు వేచి చూడక తప్పదు. ఇక ఆలయం అభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు కేటాయించడపై భక్తులు హర్షం వ్యక్తం



చేస్తున్నారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత.. అధికారంలోకి వచ్చిన పార్టీలు రాష్ట్ర అభివృద్ధితో పాటుగా.. అనేక ఇతర అంశాలపై కూడా దృష్టి సారిస్తున్నాయి. మరీ ముఖ్యంగా ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ.. భారీగా నిధులు కేటాయిస్తున్నాయి. గతంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు.. యాదాద్రి కోసం కేసీఆర్ ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు రేవంత్ సర్కార్ కూడా ఇలాంటి నిర్ణయమే తీసుకుంది. వేములవాడ ఆలయ అభివృద్ధి కోసం భారీగా నిధులు కేటాయించింది. ఆ వివరాలు.తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం రూ.693.25 కోట్లు కేటాయించింది. వేముల వాడ ఆలయ అభివృద్ధితో పాటు గుడికి వచ్చే భక్తులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించడంపై తెలంగాణ సర్కార్ దృష్టి సారించింది. యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహ్మా స్వామి ఆలయం మాదిరిగా.. వేములవాడ రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు అధికారులు ప్రణాళికలు రెడీ చేస్తున్నారు.వేములవాడ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం రూ.693.25 కోట్లు కేటాయించింది. ఈమొత్తం నుంచి తొలి విడతలో భాగంగా విడుదల చేసిన రూ.108.25 కోట్లతో ఆలయంలో అభివృద్ధి పనులు చేపడుతున్నారు. రెండో విడతలో రూ.285 కోట్లు.. మూడో విడతలో రూ.100 కోట్లు విడుదల చేయనుంది. అలానే 2027-28 సంవత్సరంలో నాలుగో విడతలో రూ.250 కోట్ల నిధులు మంజూరు చేయనున్నారు.ఈమొత్తం నిధులతో.. సుమారు 20 ఎకరాల విస్తీర్ణంలో ఆలయానికి వచ్చే భక్తుల వాహనాలు నిలిపి ఉంచేందుకు పార్కింగ్ స్థలాన్ని అభివృద్ధి చేయనున్నారు. అలానే భక్తులకు సౌకర్యాల కల్పించడం కోసం వివిధ అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని మాత్రమే కాక.. పరిసర ప్రాంతాల్లోని ఆలయాలను కూడా పునరుద్దరించనున్నారు. స్వామి వారి ఆలయ ప్రాంగణ సమీపంలోని దుకాణాలు, ఇతర వ్యాపారాలు నిర్వహించే వారికి ప్రత్యేక షెడ్లు, షాపింగ్ కాంప్లెక్స్ లను నిర్మించాలని భావిస్తున్నారు. ఇప్పటికే రేవంత్ సర్కార్ వేములవాడ ఆలయం కోసం వందేళ్లకు సరిపడా మాస్టర్ ప్లాన్‌ని రెడీ చేసిన సంగతి తెలిసిందేరాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో వెలసిన శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలో పరమేశ్వరుడు.. సతీసమేతంగా లింగ రూపంలో దర్శనమిస్తాడు. ఈ ఆలయం దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందింది. వేములవాడలోని ఈ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని పశ్చిమ చాళుక్యుల కాలంలో క్రీస్తు శకం 750-973 మధ్య కాలంలో నిర్మించినట్లు చరిత్రకారులు చెబుతున్నారు. ఈ ఆలయం కోడె మొక్కులకు ప్రసిద్ధి చెందింది.

# క్యూ ఆర్ కోడ్ తో సేవలు

ఖమ్మం, ఆగస్టు 7,

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ప్రజల సమస్యల పరిష్కారానికి వినూత్నంగా క్యూఆర్ కోడ్ ఆధారిత ఆన్‌లైన్ పోర్టల్‌ను ప్రారంభించారు. ఇకపై ప్రజలు ఎమ్మెల్యే కార్యాలయం వద్ద వేచి ఉండాల్సిన అవసరం లేకుండా, ఎప్పుడైనా, ఎక్కడి నుంచైనా తమ ఫిర్యాదులను నమోదు చేయవచ్చు. ఈ పోర్టల్ ద్వారా పేరు, గ్రామం, సమస్య వివరాలతో పాటు అవసరమైన పత్రాలను కూడా అప్‌లోడ్ చేయవచ్చు. దరఖాస్తులను పర్యవేక్షించేందుకు 24 మందితో కూడిన కాల్ సెంటర్ కూడా ఏర్పాటు చేశారు.ప్రజలు తమ సమస్యలు చెప్పుకునేందుకు ఎమ్మెల్యేల ఇళ్లు లేదా కార్యాలయాల వద్ద గంటల తరబడి క్యూ కట్టడం సర్వసాధారణం. ఎమ్మెల్యే ఎప్పుడు అందుబాటులో ఉంటారో తెలియక, ఉదయాన్నే వచ్చి వేచి చూసినా ఒక్కోసారి కలిసే అవకాశం లభించదు.

ఈ నిరీక్షణకు, ప్రజల ఇబ్బందులకు ముగింపు పలకాలని సంకల్పించిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు ఒక వినూత్న పరిష్కారాన్ని ముందుకు తెచ్చారు. కేవలం ఒక క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజలు తమ సమస్యలను ఎప్పుడైనా, ఎక్కడి నుంచైనా ఫిర్యాదు చేసేలా ఒక ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు.ఈ నూతన విధానం ద్వారా ప్రజలు తమ మొబైల్ ఫోన్‌లోని క్యూఆర్ కోడ్ స్కానర్‌తో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద అతికించిన కోడ్‌ను లేదా వాట్సాప్ గ్రూపుల ద్వారా పంపే పీడీఎఫ్‌లోని కోడ్‌ను స్కాన్ చేయగానే పోర్టల్ తెరుచుకుంటుంది.

అందులో దరఖాస్తుదారులు తమ పేరు, ఊరు వంటి ప్రాథమిక వివరాలతో పాటు ఎదుర్కొంటున్న సమస్యను స్పష్టంగా వివరించవచ్చు. అంతేకాదు, సమస్యకు సంబంధించిన పత్రాలను కూడా సులభంగా అప్‌లోడ్ చేసి దరఖాస్తును సమర్పించవచ్చు. ఇలా దరఖాస్తు చేసిన ఫిర్యాదులను ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఎక్కడున్నా వెంటనే పరిశీలించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తారు.ఈ ఫిర్యాదుల పరిష్కారాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు, ప్రజల సందేహాలను నివృత్తి చేసేందుకు ఎమ్మెల్యే ఒక ప్రత్యేక కాల్ సెంటర్‌ను కూడా నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే ఈ కాల్ సెంటర్‌లో మండలానికి ముగ్గురు చొప్పున మొత్తం 24 మంది సిబ్బంది పనిచేస్తారు. వీరు దరఖాస్తుల స్థితిని పర్యవేక్షిస్తూ, పరిష్కార ప్రక్రియను వేగవంతం చేస్తారు.

మంగళవారం లాంఛనంగా ప్రారంభించిన ఈ నూతన విధానానికి అనూహ్య స్పందన లభించింది. మొదటిరోజే సుమారు 160 మంది వివిధ సమస్యలపై ఈ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేశారు. ఇది సాంకేతికతను ఉపయోగించుకొని ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఎమ్మెల్యే చూపుతున్న చిత్తశుద్ధికి, దూరదృష్టికి నిదర్శనం కాగా, ఆయన ఐడియాకు ప్రజలు హ్యాట్సాప్ చెబుతున్నారు.

==========================

# రాజీవ్ స్వగృహ వేలం రూ.100 కోట్లు

హైదరాబాద్, ఆగస్టు 7

సొంత ఇల్లు అనేది ప్రతీ ఒక్కరి కల. దీనిని నెరవేర్చుకోవడానికి చాలా మంది తమ సంపాదనలో సేవింగ్స్ చేసుకుంటున్నారు. ప్రతీ నెల 30 శాతం వరకు డబ్బులను ఆదా చేసుకొని.. ఫ్లాట్ లేదా ఇండిపెండెంట్ హౌస్‌లను కొనుగోలు చేస్తుంటారు. ఇలా వారి సొంతింటి కలను సాకారం చేసుకుంటారు. అయితే ప్రభుత్వం కొన్ని ప్లాట్లను తక్కువ ధరలకు వేలం వేసి విక్రయిస్తున్నారు. దీనిలో వాటిని కొనుగోలు చేసేందుకు పోటీ కూడా ఎక్కువగా ఉంటుంది. దీనిలో భాగంగా మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలోని ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలోని రాజీవ్ స్వగృహ ప్లాట్లకు వేలం వేయగా దాదాపు రూ.100 కోట్ల వరకు ఆదాయం వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు.ప్రతి ఒక్కరి కల సొంత ఇల్లు. దీనిని నిజం చేసుకోవడానికి చాలామంది తమ కష్టార్జితంలో కొంత భాగాన్ని పొదుపు చేస్తూ ఉంటారు. సాధారణంగా.. వేతనం పొందే వ్యక్తులు నెలవారీ ఆదాయంలో 30 శాతం వరకు ఆదా చేసి.. ఆ తర్వాత స్థలం లేదా ఇంటిని కొనుగోలు చేస్తుంటారు. ఇదిలా ఉంటే.. ఇల్లు కొనుగోలు చేసే వారికి అదనంగా ప్రభుత్వం తక్కువ ధరలకే ప్లాట్లను వేలం వేయడం వంటి కార్యక్రమాలు ఎంతో సహాయంగా నిలుస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలోని రాజీవ్ స్వగృహ పథకం ద్వారా వేలం వేసిన ప్లాట్లకు తాజాగా భారీ స్పందన లభించింది. ఈ వేలంలో సుమారు రూ. 100 కోట్లకు పైగా ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు.మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని బహదూర్‌పల్లిలో ఉన్న రాజీవ్ స్వగృహ ప్లాట్ల వేలానికి అనూహ్యమైన స్పందన లభించింది. ఈ విషయాన్ని రాజీవ్ స్వగృహ మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతం వెల్లడించారు. మేడ్చల్ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ విలువ అంచనాలకు మించి పెరిగిందదంలో ఈ వేలం మరోసారి రుజువు చేసింది. మంగళవారం జరిగిన బహిరంగ వేలంపాటలో మొత్తం 68 ప్లాట్లకు గాను.. తొలి రోజు 50 ప్లాట్లకు వేలం నిర్వహించారు. రాత్రి 8 గంటల వరకు జరిగిన ఈ వేలంపాటలో గరిష్టంగా చదరపు గజం ధర రూ. 46,500 పలికినట్లు గౌతం తెలిపారు. వేలం నిర్వహించిన 50 ప్లాట్ల విక్రయం ద్వారా సుమారు రూ. 100 కోట్ల మేర ఆదాయం వచ్చిందని మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతం తెలిపారు.సుమారు 119 మంది ఈ ప్లాట్లను కొనుగోలు చేయడానికి పోటీ పడ్డారు. సగటున ప్రతీ ఒక్క ప్లాట్‌కు 30 మందికి పైగా పోటీ పడ్డారంటే.. వీటికి ఎంత డిమాండ్ ఉందో అర్థం చేసుకోవచ్చు. అంతే కాకుండా.. ఈ ప్లాట్లు ఔటర్ రింగ్ రోడ్డుకు(ఓఆర్ఆర్) అతి సమీపంలో ఉ ండటం కూడా ఈ భారీ డిమాండ్‌కు ఒక కారణంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న నిపుణులు చెబుతున్నారు. వేలంలో విక్రయించబడని ఈ ప్లాట్లు 200 నుంచి 1000 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్నాయి. వీటిలో కార్నర్ ఫ్లాట్‌కు రూ. 30,000.. మిడిల్, ఇతర ఫ్లాట్లకు రూ. 27,000 కనీస ధరగా నిర్ణయించారు. ఈప్రభుత్వం ఈ రకమైన వేలం ప్రక్రియను చేపట్టడం వల్ల ప్రభుత్వ ఖజానాకు గణనీయమైన ఆదాయం వస్తుంది. మరోవైపు.. రియల్ ఎస్టేట్ వ్యాపార మార్కెట్‌లో పెరుగుతున్న ధరల నేపథ్యంలో.. ప్రభుత్వం తక్కువ ధరలకే ఈ ప్లాట్లను వేలం వేయడం వల్ల సామాన్య ప్రజలకు కూడా సొంతింటి కలను నిజం చేసుకునే అవకాశం లభిస్తుంది. ముఖ్యంగా.. అభివృద్ధి చెందుతున్న నగరాలకు దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో భూముల ధరలు పెరగడం.. మౌలిక సదుపాయాలు మెరుగుపడటంతో ఇటువంటి వేలం పాటలు విజయవంతమవుతున్నాయి. హైదరాబాద్‌లోని ఔటర్ రింగ్ రోడ్డు చుట్టుపక్కల ప్రాంతాలు, ముఖ్యంగా మేడ్చల్, శంషాబాద్, నార్సింగి, కీసర వంటి ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి.

# ఎరువుల దుకాణం - పీ హెచ్ సీ లను పరిశీలించిన కలెక్టర్

జయశంకర్ భూపాలపల్లి,

జయశంకర్ భూపాలపల్లిలోని చెల్పూర్ గ్రామంలో గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో నడుస్తున్న ఎరువుల విక్రయ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. యూరియా ఎంత ధరకు విక్రయిస్తున్నారో రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టాకు రిజిస్టర్లు, రోజువారీ నిల్వల వివరాలు పరిశీలించి సరైన విధంగా నిర్వహణ జరుగుతుందో లేదో తనిఖీ చేశారు. పట్టాలు లేని రైతులకు ఆదారికార్డు నమోదు చేస్తూ ఎరువులు ఇవ్వాలని సూచించారు. ఎరువుల నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని రైతులు ఎలాంటి ఆందోళన పడొద్దని, అవసరం మేర కొనుగోలు చేసుకోవాలని తెలిపారు. తదుపరి గ్రామంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని కూడా పరిశీలించిన కలెక్టర్, అందిస్తున్న వైద్య సౌకర్యాలను పరిశీలించారు. ఔషధాల నిల్వలు, రోగులకు ఇచ్చే సేవల గురించి సమగ్రంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు నాణ్యత పాటించాలని సూచించారు. ఎలాంటి వ్యాధులకు చికిత్స కు వస్తున్నారని వైద్యాధికారి ని అడిగి తెలుసుకున్నారు. జ్వరం ప్రబలిన ప్రాంతంలో వైద్య కేంద్రాలు నిర్వహించాలని, ఇంటింటి సర్వే నిర్వహించి వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా లాబ్, మందుల గది, జనరల్ వార్డులను పరిశీలించారు. ప్రహరి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మహిళలసాధికారత కోసమే మిషన్ శక్తి: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



వైయస్సార్ కడప జిల్లా, ఆగస్టు 7(భారత శక్తి ): మహిళల భద్రత, సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం 'మిషన్ శక్తి' కార్యక్రమాన్ని ప్రారంభించిందనీ

జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్నారు.

స్థానిక కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో మిషన్ శక్తి కార్యక్రమం అమలుపై జిల్లా స్థాయి మిషన్ శక్తి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్, కమిటీ చైర్మన్ డా. శ్రీధర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...మిషన్ శక్తిలో 'సంబల్' మరియు 'సమర్థ్య' ఉప పథకాలను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. "సంబల్" పథకం మహిళల భద్రతకు, "సమర్థ్య" పథకం మహిళల సాధికారత కోసం ఏర్పాటు చేసిందన్నారు. వన్ స్టాప్ సెంటర్లు (%ూజ%) ద్వారా చట్టపరమైన కౌన్సెలింగ్, మానసిక-సామాజిక కౌన్సెలింగ్లు అందించాలని అలాగే చైల్డ్ మ్యారేజ్ నిర్మూలనకు అవగాహన కల్పించాలన్నారు.సమర్థ్య పథకంలో భాగంగా బాధిత మహిళలకు పునరావసం కల్పించే శక్తి సదన్ లు కడపలో 3 మైదుకూరులో 1 పనిచేస్తున్నాయని తెలిపారు. జిల్లాలో శక్తి సధన్లను బలోపేతం చేసి మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి నైపుణ్య శిక్షణలు, ఉపాధికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.బాలికల రక్షణ, విద్య, లింగ నిర్ధారణను నివారించేందుకే 'బేటీ బచావో.. బేటీ పడావో' పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తోందన్నారు.ఈ పథకం కింద బాలికల పుట్టుపుట్టిన దశ నుండే సంరక్షణ కల్పించేందుకు ఐసిడీఎస్, ఆరోగ్య, విద్యా శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు.'మిషన్ శక్తి' లో భాగంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన పథకం కింద మొదటిసారి ప్రసవానికి 5వేలు రూపాయలు , రెండవ ప్రసవంలో ఆడపిల్ల జన్మిస్తే 6వేలు రూపాయలు అందిస్తోందని తెలిపారు. మహిళల పరిరక్షణకు 181 ఉమెన్ హెల్ప్ లైన్ వినియోగించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. పోష్ ఆక్ట్ కింద నమోదైన మూడు కేసులను పరిష్కరించామని తెలిపారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాలు, దేవాలయాలు, రైల్వే స్టేషన్, హాస్పిటల్స్ లలో మదర్ బ్రెస్ట్ ఫీడింగ్ రూమ్స్ ను ఏర్పాటు చేయాలన్నారు. మహిళలు, పిల్లల సమస్యలను తెలియచేయడానికి కార్యాలయాల్లో పాఠశాలల్లో సి బాక్సులను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో మహిళల కోసం చేపడుతున్న ప్రాజెక్టులు, స్కిల్స్ డెవలప్మెంట్ కార్యక్రమాల పురోగతిపై చర్చించారు.మహిళల హక్కులు, రక్షణ కోసం మిషన్ శక్తినీ సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ మరియు మహిళా సాధికారిత అధికారి పి రమాదేవి, సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి, డీఈవో శంషుద్దీన్,స్టెప్ సీఈవో సాయి గ్రేస్, సీపీవో హాజరత్తయ, కమిటీ సభ్యులు,తదితరుల పాల్గొన్నారు.

# భైంసా సబ్ కలెక్టర్‌గా అజ్మీరా సాంకేత్ కుమార్ బాధ్యతలు స్వీకరణ.



ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, (భారతశక్తి) ఆగస్టు 7:నిర్మల్ జిల్లా భైంసా సబ్ కలెక్టర్‌గా అజ్మీరా సాంకేత్ కుమార్ గురువారం ఉదయం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ నుండి బయలుదేరిన ఆయన మార్గ మధ్యంలో బాసర శ్రీ జ్ఞానసరస్వతి దేవస్థానాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.తర్వాత భైంసా సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆర్డీవో కోమల్ రెడ్డి ఆయనకు అధికారికంగా బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, సర్ఫరాజ్ అహ్మద్, ఇతర మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలతో ఘనంగా స్వాగతం పలికారు.బాధ్యతల స్వీకరణ అనంతరం ఆర్డీవో కార్యాలయంలో పని చేస్తున్న సిబ్బందితో సమావేశమై, వారికి సంబంధించిన సెక్షన్ పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా నియోజకవర్గ పరిధిలోని వివిధ శాఖల అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు కూడా ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి, భవిష్యత్ పరిపాలనలో అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తానని సబ్ కలెక్టర్ అజ్మీరా సాంకేత్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భైంసా తహసీల్దార్ ప్రవీణ్ కుమార్. ఆర్డీవో కోమల్ రెడ్డి. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యా వికాసం లేని చోట సమాజ వికాసం జరగదు..

## కార్పొరేట్ విద్యా నియంత్రణ జేఏసీ చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు.

ఎల్బీనగర్ ఆగస్టు 7 (భారత శక్తి):హస్తినాపురం కార్పొరేట్ విద్యా నియంత్రణ జేఏసీ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 91వ జయంతి చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. జయంతిని ఉద్దేశించి ఆయన అభిప్రాయాలను వ్యక్తం చేస్తు, వెనుకబడిన ప్రాంతాల సత్వర అభివృద్ధికి విద్య ఒక చోదక శక్తిగా పనిచేస్తుందని, ప్రతి ఒక్కరికి ఉచిత ,నిర్బంధ,సమాన విద్య, ప్రభుత్వ మే ప్రధాన బాధ్యతగా తీసుకోవాలని , అభిప్రాయపడ్డారని, ఆయన సేవలను కొనియాడారు. కానీ ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలకు విరుద్ధంగా తెలంగాణలో విద్య ప్రైవేట్ పరమై, కార్పొరేట్ కబంధహస్తాల్లో విలవిల లాడుతుందని, ప్రభుత్వాలకు విద్యపై చిత్తశుద్ధి లేక పాఠశాల విద్య నుండి , ప్రైవేటు యూనివర్సిటీల వరకు పెద్ద ఎత్తున విద్యా వ్యాపారం జరుగుతుందని,పేదలకు విద్య ఆర్థిక భారమై, విద్యకు దూరమవుతున్నారని, దీన్ని అడ్డుకోవడానికి తెలంగాణలో ప్రతి పౌరుడు ఆలోచించాల్సిన అవసరం ఉందని,కార్పొరేట్ విద్యను తెలంగాణ పొలిమేర దాటించాలని, ప్రైవేట్ విద్యను రద్దుచేసి,ప్రభుత్వమే విద్యను నిర్వహించాలని, విద్య వికాసం లేని చోట సమాజం వికాసం జరగదని ,చెన్నోజు శ్రీనివాసులు అన్నారు.



ఈ కార్యక్రమంలో కార్పొరేట్ విద్యా నియంత్రణ జేఏసీ చీఫ్ అడ్వైజర్ గంగుల నరసింహారెడ్డి, బచ్చు రామకృష్ణ ,యోగేష్ యాదవ్ , పొదిళ్ల శ్రీనివాస్, బొల్లంపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్‌పై..ఈ దాటవేత వైఖరి ఎందుకు..



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 06 (భారత శక్తి ): తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థలు, విద్య, ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు తెలంగాణ శాసనసభలో ప్రవేశపెట్టి కొన్ని నెలలు కావస్తోంది. కానీ బీసీ బిల్లుకు స్థానిక నేతలు జైకొట్టినా కేంద్రంలోని బీజేపీ మాత్రం మోకాలడ్డుతూ ఉంది. ప్రస్తుతం రాష్ట్రంలో బీసీలకు ఉన్న రిజర్వేషన్లను 42% పెంచుతూ ఆమోదించిన బిల్లు చట్ట రూపం దాల్చాలంటే పార్లమెంటులో 2/3 మెజారిటీతో బిల్లుకు ఆమోదం పొందాల్సి ఉంది.రాష్ట్రం తరఫున బీసీ బిల్లు ఆమోదం తెలిపిన కేంద్రం ఎందుకు ఆలస్యం చేస్తోందనీ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.ఢిల్లీ, జంతర్ మంతర్ లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకు న్యాయం కోరుతూ నిర్వహించిన కాంగ్రెస్ పోరుబాట మహాధర్నా సభలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడమే లక్ష్యంగా,సీఎం రేవంత్ రెడ్డి,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో రాష్ట్ర అసెంబ్లీలో బిల్లు ఆమోదించి, కేంద్రానికి నివేదించామని,కేంద్రం ఇప్పటికీ ఆ బిల్లును ఆమోదించకుండా కాలయాపన చేయడం బాధాకరం అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ మా హక్కు అని,దాన్ని సాధించుకోవడానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు.అసెంబ్లీలో బీసీ బిల్లుకు మద్దతు తెలిపిన రాష్ట్ర బీజేపీ నేతలు ఢిల్లీలో యూ టర్న్ తీసుకోవడం పట్ల విప్ స్పందిస్తూ,బిజేపీ నేతలు ఎవరి ఒత్తిడితో తమ వైఖరిని మార్చుకున్నారు, వారి మౌనం బీసీలను నిరాశపరిచింది అంటూ నిలదీశారు.అలాగే బీసీ బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చే వరకూ పోరాటం ఆగదని, ఇది తాత్కాలిక ఉద్యమం కాదని, బీసీల న్యాయహక్కులను సాధించేవరకు కాంగ్రెస్ పార్టీ వెనక్కి వేళ్లదని స్పష్టం చేశారు.

ఈ నాటకాలను బీసీలు గమనించాలి:త్వరలో జరిగే స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని కాంగ్రెస్ చెబుతోంది. బీజేపీ మాత్రం పట్టించుకోవడం లేదు. కావాలనే బీసీ రిజర్వేషన్ విషయంలో దాటవేత వైఖరిని ప్రదర్శిస్తుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. మైనారిటీ రిజర్వేషన్లను అడ్డంపెట్టి బీసీలకు అన్యాయం చేయడానికి బీజేపీ ప్రయత్నిస్తోంది. త్వరలో బీసీ రిజర్వేషన్‌పై మద్దతు తెలపకపోతే క్షేత్ర స్థాయిలో కమలం పార్టీ ఉనికి కనుమరుగు అవుతుందని,కేంద్రాన్ని ఒప్పించాల్సిన బాధ్యత తెలంగాణ బీజేపీ లపై ఉందని అని పద్దారు, ఇప్పటికైనా బీజేపీ దొంగ నాటకాన్ని బీసీలు గమనించాలి. బీసీలకు వెన్నుపోటు పొడుస్తున్న బీజేపీ నాయకులను స్థానిక ఎన్నికల్లో బీసీలు బుద్ధి చెప్పాలని కోరారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

వైయస్సార్ కడప జిల్లా, ఆగస్టు 7(భారత శక్తి) : రోడ్డు భద్రత చర్యల ఆంక్షలను జిల్లాలో మరింత కఠినతరం చేసి..రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబందిత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని బోర్డు రూమ్ హాలులో.. జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో జిల్లా రహదారుల భద్రతా సమన్వయ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్, కమిటీ చైర్మన్ డా. శ్రీధర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్న రహదారులపై ఎన్ఫోర్స్మెంట్ చర్యలను కఠినతరం చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రధాన రహదారుల్లో డివైడర్లను బ్రేక్ చేసి.. వాహన ప్రమాదాలకు అవకాశం కల్పిస్తున్న వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయాలన్నారు. రియల్టర్లు, రాజకీయ ప్రమేయాలకు స్పందించకుండా రోడ్డు భద్రతా ఆంక్షలను పాటించాలన్నారు. ఎన్ఫోర్స్ మెంట్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఎక్కడయినా ప్రమాదాలు సంభవించ కుండా చూడాలన్నారు. ఇంజనీరింగ్ శాఖల వారీగా వారి సంభందిత రహదారులపై తాజాగా జరిగిన ప్రమాదాలను విశ్లేషించి, వాటి నివారణకు తీసుకోవలసిన చర్యలను వివరించారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయాల్లో.. 108 వాహన సేవలు సకాలంలో అందేలా సంబందిత వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా విద్యా సంస్థల వద్ద స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు, అలాగే ప్రతి పెట్రోల్ బ్యాంకులు, కమర్షియల్ కాంప్లెక్స్ ల వద్ద సిసి కెమేరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. మలుపుల వద్ద బ్యారికెడ్, స్టాపర్స్, ప్రమాద సంకేత సూచికలను పొందుపరచాలన్నారు. జాతీయ రహదారుల్లో రోడ్డు సేఫ్టీ కన్సల్టెంట్ ను నియమించుకుని రోడ్డు ప్రమాదాల పై అనాలిసిస్ చేసి ప్రమాదాలను అరికట్టాలన్నారు.అలాగే స్పీడ్ లిమిట్ డిస్ప్లే బోర్డ్స్ లను ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే అథారిటీ అధికారులను ఆదేశించారు.అతివేగం, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్,సీట్ బెల్ట్ లేకుండా వాహనం నడపడం, పరిమితికి మించి ఆటోలు నడపడం, బస్సులు ఇతర వాహనాలలో అధిక లోడుతో సరుకు, ఇతర సామగ్రి రవాణా చేసే వారిపై.. కఠిన చర్యలు



తీసుకోవలసిందిగా రవాణ శాఖ అధికారులను ఆదేశించారు. ట్రాన్స్ పోర్ట్, పోలీసు శాఖల ఆధ్వర్యంలో అంతర్ జిల్లా సరిహద్దుల చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలన్నారు. గువ్వల చెరువు ఘాట్ రోడ్డు ప్రమాదాలపై టోల్ గేట్ ల వద్ద పాంప్లేట్ ముద్రించి ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. గువ్వల చెరువు ఘాట్ దిగే మలువు వద్ద రోడ్డును విస్తరించాలన్నారుడ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి కేసులు ఫైల్ చేయాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో కమర్షియల్, అధిక జన సంచార ప్రాంతాల్లో రోడ్డు భద్రతా చర్యల్లో ఆయా మున్సిపల్ కమిషనర్లు భాగస్వామ్యం కావాలన్నారు. ప్రజల ప్రాణ భద్రత కోసం రూల్స్ అతిక్రమించే వారిపై ఫైన్లు, కేసులు నమోదు చేయాలన్నారు. అన్ని విద్యా సంస్థల్లో రహదారుల భద్రతకు అవసరమైన నియంత్రణ చర్యలు, అత్యవసర సహాయక చర్యలు, నియమ నిబంధనలు మొదలైన వాటిపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, కమిటీ సభ్యులైన రోడ్ సేఫ్టీ ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు జి.వి రమణ, , వైద్య ఆరోగ్యశాఖ, ఆర్ అండ్ బి శాఖ అధికారులు, విద్యుత్ శాఖల ఎస్.ఈ.లు, మున్సిపల్ కమిషనర్లు, నేషనల్ హైవేస్ అథారిటీ అధికారులు, ట్రాఫిక్, పోలీసు, రవాణా శాఖ అధికారులు,కమీటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రిసైడింగ్ అధికారులకు బ్యాలెట్ బాక్స్ లపై శిక్షణ




వైయస్సార్ కడప జిల్లా, ఆగస్టు 7(భారత శక్తి):పులివెందుల ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల నేపథ్యంలో ప్రిసైడింగ్ అధికారులకు బ్యాలెట్ బాక్స్ వినియోగంపై పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకోవాలని జెడ్పి సీఈవో %డ% రిటర్నింగ్ అధికారి ఓబులమ్మ అన్నారు. కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలు నందు ప్రిసైడింగ్ అధికారులకు,ఏపీవో లకు బ్యాలెట్ బాక్స్ ల వినియోగంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో సి.ఓబుళమ్మ, పులివెందుల అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ వెంకటపతి, ఒంటిమిట్ట అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ రంగస్వామి, డివిషనల్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ వి.విజయలక్ష్మి, వి.రామాంజనేయులు , రిసోర్స్ పర్సన్స్ ,తదితరులు పాల్గొన్నారు.

# గర్గుల్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..









కామారెడ్డి,(భారత శక్తి ప్రతినిధి) ఆగస్టు 07: కామారెడ్డి మండలంలోని గర్గుల్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలోని మౌలిక వసతులను, రోగులకు అందుతున్నటువంటి సేవలను గురించి ఆరా తీశారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర భవనానికి విద్యుత్ సరఫరా గురించి వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే నీటి వసతి కల్పన గురించి,కల్పించుట గురించి కావలసిన ఏర్పాట్లు చేయాలని గ్రామ కార్యదర్శిని, మండల పరిషత్ అభివృద్ధి అధికారిని ఆదేశించారు. రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.రాత్రి వేళల్లో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ భవన సముదాయ ప్రాంతంలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీసు వారిని ఆదేశించారు.ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంకు వచ్చే రోగుల యొక్క ఔట్ పేషంట్ వివరాలు రోజువారీగా నివేదికలు రిజిస్టర్ లో అబ్స్ట్రాక్ట్ రూపంలో వ్రాసి పెట్టాలని సూచించారు.కావలసినటువంటి ఇతర మౌలిక సదుపాయాల గురించి తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించినారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి. చంద్రశేఖర్, జిల్లా ఉపవైద్య, ఆరోగ్యశాఖ అధికారి దోమకొండ డాక్టర్ ప్రభు దయా కిరణ్, మండల వైద్యాధికారి డాక్టర్ జోహార్ ఇతర వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల మంజూరులో పారదర్శకత పాటించాలి..



ఎల్బీనగర్, ఆగష్టు 07 (భారత శక్తి):రేషన్ కార్డుల మంజూరులో పారదర్శకత పాటించి వేగవంతంగా అందించాలని సరూర్ నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి కోరారు. ఈ మేరకు గురువారం సరూర్ నగర్ అసిస్టెంట్ సివిల్ సప్లయ్ అధికారి పుల్లయ్యను కలిసి విన్నవించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, సంక్షేమ పథకాలను కూడా ఓటు బ్యాంక్ రాజకీయానికి తాకట్టు పెట్టడం దురదృష్టకరమన్నారు. కనీసం ఫుడ్ సప్లై ఆఫీసర్ల వద్ద ఒక డివిజన్ నుంచి ఎంతమంది అప్లై చేసారు, ఎన్ని మంజూరయ్యాయి, ఎన్ని తిరస్కరించబడ్డాయి.. వాటి కారణాలేంటి అనే సమాచారం ప్రజలకు అందుబాటులో లేకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. సరూర్ నగర్ డివిజన్‌లో అసలైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు వచ్చేంతవరకు తాను ముందుకుపోతానని తెలిపారు.

## చేనేత ఉత్పత్తులు మరింత ఆదరణ పొందేలా ఉండాలి..




ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)ఆగష్టు7: మార్కెట్ లో డిమాండ్ కు అనుగుణంగా చేనేత ఉత్పత్తులను తీసుకురావాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ చేనేతలకు సూచించారు.గురువారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో కాళోజీ సెంటర్ నుండి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ వరకు చేనేత నడక ( హ్యాండ్లూమ్ వాక్) కార్యక్రమాన్ని నిర్వహించారు. చేనేత నడక ను జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ప్రారంభించారు.ర్యాలీ అనంతరం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో చేనేత కార్మికులు, చేనేత సహకార సంఘాల అధ్యక్షులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో 800 మంది నేత కార్మికులు ఉన్నారని,చేనేత రంగాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. చేనేత రంగాన్ని ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేస్తోందన్నారు. చేనేత కార్మికులకు రుణమాఫీ కూడా ప్రభుత్వం చేసిందన్నారు. చేనేతను ప్రోత్సహించే విధంగా సలహాలు సూచనలు చేశారని తెలిపారు. చేనేత కార్మికులు తయారు చేస్తున్న బెడ్ షీట్స్, టవల్స్, ఇతరత్రాలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ఇంకా ఏవైనా ప్రైవేట్ సంస్థలు, ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఇతర సంస్థలు స్కూల్స్, గురుకులాలు, హాస్పిటల్స్ ఉన్నాయి కాబట్టి వాటికి కూడా డైరెక్ట్ గా చేనేత ద్వారా అందించే వీలు ఉందా అనేది ఆలోచిస్తామన్నారు. చేనేత ఉత్పత్తుల ప్రదర్శన అమ్మకాలకు సంబంధించిన టెస్కో స్టాల్స్ ను నెలకోసారి ఐడిఓసీలో పెట్టాలన్నారు. జిల్లాలో చేనేత ఉత్పత్తులు తయారవుతున్నాయని అందరికీ తెలియజెప్పేందుకు స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి దాదాపుగా 500 మంది వరకు ప్రజలు కలెక్టరేట్ కు వస్తుంటారని, జిల్లాలో చేనేత ఉత్పత్తులు తయారవుతున్న విషయం వారికి కూడా తెలియాలన్నారు. మార్కెట్ లో వేటికి మంచి ఆదరణ ఉందో వాటిని చేనేతలు ఉత్పత్తి చేయాలని సూచించారు. మార్కెట్లో వేటికి డిమాండ్ ఉందో వాటి గురించి చేనేత కార్మికులు తెలుసుకోవాలని కోరారు. చేనేత రంగాన్ని ప్రోత్సహించే విధంగా స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ ఇచ్చేవిధంగా సిద్ధంగా ఉన్నామన్నారు.ఈ సందర్భంగా చేనేత సంబంధించిన వివిధ రకాల ఉత్పత్తులను ప్రదర్శించారు. చేనేత ఉత్పత్తులకు ప్రాధాన్యతను ఇస్తామని ప్రతిజ్ఞ చేశారు. చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు. చేనేత పై నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో విజేతలైన విద్యార్థులను సత్కరించారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విజయలక్ష్మి, చేనేత సహకార సంఘాల అధ్యక్షులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## కరీంనగర్ శాసనసభ నియోజకవర్గ ఎన్నికల సమీక్ష సమావేశం..



కరీంనగర్ ప్రతినిధి,ఆగస్టు 7(భారత శక్తి):రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారం కరీంనగర్ శాసనసభ నియోజకవర్గ ఎన్నికల సమీక్ష సమావేశం నియోజకవర్గ ఈఆర్వో కరీంనగర్ నగర పాలక సంస్థ కార్యాలయంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, రెవెన్యూ డివిజనల్ అధికారి మహేష్ ఆధ్వర్యంలో వివిధ పార్టీ రాజకీయ పార్టీల నేతలు హాజరయ్యారు. ఎన్నికల అంశాల గురించి ఈ సమావేశంలో చర్చించారు. కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్, టీడీపీ, సిపిఎం నాయకులు మడుపు మోహన్ , గుగ్గిలపు రమేష్, నాంపల్లి శ్రీనివాస్, సత్తినేని శ్రీనివాస్, కళ్యాడపు ఆగయ్య, వాసుదేవరెడ్డి తదితరులు హాజరయ్యారు.

# గుడిమల్లంలో సత్ఫలితాలిస్తున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కృషి..




తిరుపతి జిల్లా ప్రతినిధి, 7 ఆగష్టు (భారత శక్తి ): ఏర్పేడు మండలం లోని గుడిమల్లంలో వున్న శ్రీపరశురామేశ్వర ఆలయానికి వచ్చిన భక్తులు, జూన్ 18 నుంచి ఈ నెల 6 వరకు హుండీలో సమర్పించిన కానుకల లెక్కింపులో 3లక్షల 48 వేల126 రూపాయలు వచ్చింది.అంటేనే ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కృషి సత్ఫలితాలుస్తోందని స్పష్టంగా తెలుస్తోంది.ఆసియా ఖండంలోనే తొలి శివాలయం అయిన శ్రీపరశురామేశ్వర ఆలయం ప్రాశస్త్యం గురించి, మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల నుంచి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి, గుడిమల్లం ఆలయం గురించి దేశంలోని పలు రాష్ట్రాల్లో విస్తృత ప్రచారం చేస్తూ వున్నారు. ఎమ్మెల్యే సూచనలతో ఆలయ మాజీ చైర్మన్ బత్తల గిరిబాబు, ఏర్పేడు మండల టిడిపి అధ్యక్షులు పేరం నాగరాజు నాయుడులు, ఆలయం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టారు. గుడి మల్లం ఆలయం గురించి తెలిపే పుస్తకాలు తయారు చేయించి, భక్తులుకు వి వి ఐ పి లకు స్వామి వారి విశిష్టతను తెలియజేస్తూ వున్నారు. ఈ ఆలయాన్ని దృష్టిలో ఉంచుకునే ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అంతర్జాతీయ విమానా శ్రయం వున్న రేణిగుంట నుంచి ఏర్పేడు మండలంలోని పాపానాయుడు పేట మీదుగా, గుడిమల్లం నుంచి శ్రీకాళహస్తి ఆలయానికి ఆరు లేన్ల రోడ్డు ఏర్పాటుకు సి ఎం చంద్ర బాబు నాయుడు సహకారంతో ప్రతిపాదనలు సిద్ధం చేస్తూ వున్నామని,

ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. అదే జరిగితే మండలం లోని మోదుగుల పాల్యేంకు చెందిన

సినీ హీరో, మాజీ రాజ్యసభ సభ్యులు పద్మశ్రీ డాక్టర్ మంచు మోహన్ బాబు ముసలిపేడు లో వున్న శ్రీ బత్తినయ్య కోనకు వెళ్లే మార్గంను తన సొంత నిధులువెచ్చించి కొండకు మెట్లు ఏర్పాటు చేసిన విషయం తేలిసిందే. అంతే కాకుండా తన కుమారుడు సినీ హీరో మంచు విష్ణు నటించిన భక్త కన్నప్ప చిత్ర యూనిట్ తో శ్రీ బత్తినయ్య స్వామిని ఇటీవల దర్శించుకోవడం గమనార్హం. అంటే ఎమ్మెల్యే కృషి ఫలించి ఈ మార్గంలో రవాణా సౌకర్యం మెరుగుపడితే ఈ ప్రాంతం ఆధ్యాత్మికంగా మరింత అభివృద్ధిచెందుతుందనడంలో సందేహం లేదు.గతంలో మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణా రెడ్డి దీప, దూప నైవేద్యాలకు నోచుకోని శ్రీకాళహస్తి ఆలయంలో ఆలయ పాలక మండలి చైర్మన్ హొదాలో రాహు కేతు పూజలు ప్రారంభించి విభూదీశ్వరుని ఏకంగా కోటేశ్వర స్వామిగా తీర్చి దిద్దారు. దీంతో రాహు కేతుపూజలకు విశేష ఆదరణ లభించడంతో రాహు కేతు క్షేత్రంగా అభివృద్ధి చేశారు.మాజీ మంత్రి బొజ్జల గోపాల కృష్ణా రెడ్డి తనయుడు అయిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అతి పురాతన శివాలయం అయిన గుడిమల్లం ఆలయాన్ని అభివృద్ధి చేసి తండ్రికి తగ్గ తనయుడుగా,చక్కని పరిపాలన దక్షునిగా తన నామాన్ని సార్ధకం చేసుకోనున్నారు. మొత్తం మీద బొజ్జల తండ్రి, కుమారులు నియోజకవర్గంలో భక్తి, ఆధ్యాత్మిక పరిమళాలను దశ దిశలా వ్యాప్తి చేయడం తోపాటు ఈ ప్రాంతంలోని నిరుద్యోగులకు విద్య, ఉద్యోగాలు కల్పనకు అవకాశం కల్పించడానికి చర్యలు చేపట్టారు. ఇప్పటికే మాజీ మంత్రి బొజ్జల గోపాల కృష్ణా రెడ్డి సాధించిన, వైసీపీ పాలనలో మూసివేసిన శ్రీకాళహస్తి దేవస్థానం అనుబంధంగా వున్న స్కిట్ కళాశాలను ఎమ్మెల్యే సి ఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సి ఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ బాబుల సహకారంతో పునః ప్రారభించి అందరి మన్నలు పొందారు. అలాగే గుడి మల్లం ఆలయం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తూ బొజ్జల మార్క్ పాలన అందిస్తూ వున్నారు.ఎమ్మెల్యే అంచనాలు కార్యరూపం దాల్చితే, గుడిమల్లం శ్రీకాళహస్తి మధ్యలో వున్న తొండమాన్ పురంలోని తొండ మాన్ చక్రవర్తి కోరిక మేరకు తిరుమల నుంచి సొరంగ మార్గం లో విచ్చేసి వెలసిన శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, బొక్కిసం పాల్యేంలో రావణాసుర సంహారం తో పాప ప్రక్షాళన కోసం సాక్షాత్తు శ్రీరాముడు ఏర్పాటు చేసిన రామ తీర్థం వున్న శ్రీ కొందండరామాలయం, మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణా రెడ్డి సహకారంతో ఏర్పడిన శ్రీ శుక బ్రహ్మాశ్రమం, కొత్తగా ఏర్పడనున్న శివమ్ టు శివమ్ రోడ్డు మార్గంలో వున్న శ్రీ అర్ధనారీశ్వరాలయాలు మరింత అభివృద్ధి జరిగే అవకాశం వుంది. పనిలో పనిగా ఎమ్మెల్యే స్వగ్రామం అయిన ఊరందూరులో వున్న శ్రీ నీలకంటేశ్వరాలయంతోపాటు ఏర్పేడులో వున్న శ్రీవ్యాసాశ్రమంకు భక్తుల సంఖ్య పెరిగి ఈ ప్రాంతం ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లు తుంది. మొత్తం మీద కూటమి ప్రభుత్వంలో నాడు గోపాలన్న ఆలయ చైర్మన్ గా, ఎమ్మెల్యేగా మంత్రిగా సువర్ణనాక్షరాలతో లిఖించే రీతిలో అభివృద్ధి చేసి అభివృద్ధి ప్రధాతగా నిలిచారు. నేడు మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణా రెడ్డి తనయుడు కూడా కూటమి ప్రభుత్వంలో గుడి మల్లం ఆలయాభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించి ఇప్పటికె మహారాష్ట్ర డిప్యూటీ సి ఎం కుమారుని ద్వారా భారీ విరాళాలు సేకరించారు. అలాగే సినీ, టీవీ సీరియల్స్ ఆర్టిస్టులు గుడి మల్లం ఆలయానికి విచ్చేస్తూ వున్నారు. అంటే భవిష్యత్ లో ఎమ్మెల్యే కృషితో గుడిమల్లం ఆలయం మరో శ్రీకాళహస్తి ఆలయం తరహాలో అభివృద్ధి చేస్తారని నియోజకవర్గం ప్రజలు ఆశిస్తూ వున్నారు.

# చేనేత వస్త్రాల గౌరవం ఎప్పటికీ తగ్గదు-జిల్లా కలెక్టర్..



కరీంనగర్ ప్రతినిధి,ఆగస్టు 7(భారత శక్తి):చేనేత వస్త్రాల గౌరవం ఎప్పటికీ తగ్గేదని, నేత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ నుండి కలెక్టరేట్ వరకు నేత కార్మికులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ఈ ర్యాలీని ప్రారంభించారు. అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. అనంతరం కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని చేనేత కార్మికులకు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ఉచిత పరీక్షలు చేయిస్తామని అన్నారు. ప్రతి కార్మికునికి ఆరోగ్య కార్డు అందించి సంవత్సరంలో నాలుగు సార్లు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. కంటి పరీక్షలు చేయించి అవసరమైన వారికి ఉచిత కంటి ఆపరేషన్లు చేయిస్తామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్యశ్రీ ద్వారా పది లక్షల రూపాయల ఉచిత వైద్య సహాయాన్ని కూడా పొందవచ్చని



తెలిపారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంలో చేనేత మహిళా కార్మికులు ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా లభించే బీపీ, షుగర్, థైరాయిడ్ వంటి మాత్రలు తీసుకోవాలని అన్నారు. నేత కార్మికులు కోరిన రుణాలు, గురుకులాల్లో వారి పిల్లలకు సీట్లు కేటాయింపు వంటి అంశాలను ప్రభుత్వానికి విన్నవిస్తామని అన్నారు. నేత కార్మికుల్లో అర్హులు ఉంటే కచ్చితంగా ఇందిరమ్మ మంజూరు చేస్తామని అన్నారు. అనంతరం చేనేత పురస్కారాలు అందుకున్న పలువురు నేత కార్మికులను కలెక్టర్ సన్మానించారు. చేనేత కార్మిక సంఘాలకు రుణాల మంజూరు చెక్కులు అందజేశారు. కలెక్టరేట్ ఆడిటోరియం వద్ద ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాల ప్రదర్శనను కలెక్టర్ సందర్శించి నేత వస్త్రాలను పరిశీలించారు. ఇక్కడ ఏర్పాటుచేసిన సాంప్రదాయ చేనేత మగ్గాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు విద్యాసాగర్ లు పాల్గొన్నారు.తల్లిపాలు అమృతం లాంటివి:తల్లిపాలు అమృతంతో సమానమని, ఇవి కేవలం బిడ్డ ఆకలి తీర్చడమే కాకుండా ఔషధంలా పనిచేస్తూ, రోగనిరోధక శక్తిని పెంచుతాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, మెప్మా సంయుక్త ఆధ్వర్యంలో కళాభారతిలో తల్లిపాల ప్రయోజనాలపై ఏర్పాటుచేసిన తల్లులు, స్వయం సహాయక సభ్యుల అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరై మాట్లాడారు. సాధారణ ప్రసవం అయినా, సిజేరియన్ చేసినా మొదటి గంటలోపు బిడ్డకు తప్పనిసరిగా తల్లిపాలు పట్టించాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సమయం వృధా చేయకూడదని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలు తల్లిపాల ఆవశ్యకతను ప్రతి మహిళకూ వివరించాలని సూచించారు. గర్భిణీలు, శిశువులకు ప్రభుత్వ ఆసుపత్రిల్లో మెరుగైన సేవలు అందుతున్నాయని తెలిపారు. వారి సంక్షేమం, ఆరోగ్యం కోసం వైద్య పరీక్షలు, వ్యాక్సినేషన్ కు సంబంధించిన ప్రత్యేక క్యాలెండర్ ను ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది రూపొందించి ఆ సేవలను అమలు చేస్తారని తెలిపారు. అందువల్ల ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ వారం రోజులుగా జిల్లాలో తల్లిపాల ఆవశ్యకత గురించి తెలియజేశామని అన్నారు. బిడ్డకు ఆరు నెలల పాటు తల్లిపాలు తప్ప వేరే ఆహారం, నీరు ఇవ్వరాదని అన్నారు. ఆరవ నెల నుండి అనుబంధ పోషకాహారం ప్రారంభించాలని తెలిపారు.అనంతరం చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. తల్లిపాల ఆవశ్యకతపై ప్రొఫెసర్ బీజు ఆధ్వర్యంలో చల్మెడ నర్సింగ్ కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన నాటకం, నృత్య రూపకం ఆకట్టుకున్నాయి. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, మెప్మా పీడీ వేణుమాధవ్ , సిడిపిఓ సబిత, స్వయం సహాయక సంఘాల సభ్యులు, తల్లులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలి..



కరీంనగర్ ప్రతినిధి,ఆగస్టు 7(భారత శక్తి):స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేసేలా చూడాలని, పార్టీ ఆదేశం మేరకు ఆగస్టు 10 నుండి 15 వరకు చేపట్టాల్సిన తిరంగా యాత్ర ప్రోగ్రాంలను సక్సెస్ చేయాలని బిజెపి నాయకులు, మాజీ మేయర్ సునీల్ రావు పిలుపునిచ్చారు. బిజెపి ఈస్ట్ జోన్ ఆధ్వర్యంలో గురువారం తిరంగా అభయాన్ సన్నాక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలతో కలిసి తిరంగా యాత్ర కార్యక్రమాలు నిర్వహించాలని, దేశభక్తి పూరిత కార్యక్రమాలు చేపట్టేలా ప్రోగ్రాములు నిర్వహిస్తూ , దేశ సమైక్యత సమగ్రత కోసం ప్రతిజ్ఞ చేయాలని సూచించారు. ఆపరేషన్ సింధూర్ దేశానికి గర్వకారణంగా నిలిచిందన్నారు. యావత్ ప్రపంచమే భారత్ ధైర్య సాహసాలు , శక్తి సామర్థ్యాలను చూసి నివ్వరపోయిందన్నారు. సింధూర్ తో దేశ ఖ్యాతి విశ్వంలో మార్మోగిపోతుందన్నారు. పంద్రాగస్టు వేడుకలను మరింత ఘనంగా నిర్వహించేలా పార్టీ నాయకత్వం కార్యక్రమాలను రూపొందించింది అన్నారు. మన త్రివిధ దళాలను ప్రశంసిస్తూ, వీరుల త్యాగాలను గుర్తిస్తూ ప్లకార్డులు ప్రదర్శించాలని సూచించారు. 13 నుండి 15వ తేదీ వరకు పార్టీ కార్యకర్తలు అందరి ఇంటిపై, కార్యాలయాల భవనాలపై త్రివర్ణ పతాకం ఎగరవేయాలని, సాధ్యమైనంతవరకు పిల్లల చేత జెండాలు ఎగర వేయించాలన్నారు. ఆగస్టు 12 నుండి 14 వరకు స్వాతంత్ర పోరాటకు స్మారక చిహ్నాలు, స్వాతంత్ర ఉద్యమంలో ప్రాముఖ్యత కలిగిన ప్రదేశాలు , యుద్ధ స్మారక చీనాల చుట్టూ పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని, అన్ని ప్రాంతాలలో స్వచ్ఛతా కార్యక్రమాలు చేపట్టి, మహనీయులకు పూలమాలలు వేసి నివాళులు అర్పించే ప్రోగ్రాములు నిర్వహించాలన్నారు. మాజీ సైనికులు, అమరవీరులు, మాతృభూమి సేవలో ప్రాణాలర్పించిన పోలీసుల ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను సన్మానించాలని, ఆగస్టు 14న విభజన గాయాల స్మృతి దినం సందర్భంగా తగిన బ్యానర్లు , ప్లకార్డులతో మౌన ప్రదర్శనలు , మీటింగ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రజా ప్రతినిధుల క్రియాశీలక భాగస్వామ్యం ఉండేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యం చేయడానికి పార్టీ శ్రేణులు అందరూ తగిన కృషి చేయాలన్నారు. ఇట్టి సమావేశంలో ఈస్ట్ జోన్ అధ్యక్షులు అవదుర్తి శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి మాసం గణేష్ , మాజీ కార్పొరేటర్ లెక్కల వేణు , పాశం తిరుపతి , రాజు , బెల్లం నరేందర్ , సాగర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ లో ఉత్కంఠ భరితంగా సీబీఎస్ఇ క్లస్టర్ 7 టేబుల్ టెన్నిస్ పోటలు..




కరీంనగర్ ప్రతినిధి, ఆగస్టు 7 (భారత శక్తి):క్రీడల ద్వారా విద్యార్థులకు గుర్తింపు లభిస్తుందని, విజయం సాధించడానికి ఆసక్తి పెంపొందించవచ్చని,అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం కొత్తపల్లి లోని అల్ఫోర్స్ హైస్కూల్ (సిబిఎస్ఇ) ప్రాంగణంలో నిర్వహిస్తున్నటువంటి టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ ఉద్దేశించి మాట్లాడారు. ప్రారంభించినటువంటి టోర్నమెంట్ ఉత్కంఠ భరితంగా కొనసాగుతున్నదని తెలిపారు. వివిధ పాఠశాల నుంచి విచ్చేసినటువంటి క్రీడాకారులు క్రీడా స్ఫూర్తి చాటుతూ క్రీడా రంగానికి వన్నెతెస్తున్నానని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని వారు తెలిపారు. ఈ క్రమంలో రెండో రోజులో భాగంగా నిర్వహించేటువంటి టీం ఈవెంట్లలో అండర్ 14 బాలికల విభాగంలో టీం ఈవెంట్లో విపిఎస్ పబ్లిక్ స్కూల్ టైం స్కూల్ పై ఒక పాయింట్ తేడాతో గెలిచింది.అండర్ 17 విభాగంలో శ్రీ ప్రకాష్ సినర్జీ స్కూల్ 3-0 పాయింట్ల తో సిఆర్ రెడ్డి పబ్లిక్ స్కూల్ పై గెలిచింది.అండర్ 19 విభాగంలో శ్రీ ప్రకాష్ సీనర్జీ పాఠశాల సర్ సిఆర్ రెడ్డి పబ్లిక్ స్కూల్ పై 0-3 పాయింట్ల తేడాతో గెలిచింది

# టీసీఎస్ ఉద్యోగులకు గుడ్‌న్యూస్..

# 1 నుంచి వేతనాల పెంపు



ఎ ఢిల్లీ: దేశంలోనే అతిపెద్ద ఐటీ సేవల కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ) తన ఉద్యోగులకు వేతనాల పెంపును ప్రకటించింది. సెప్టెంబరు 1 నుంచి ఈ పెంపు అమలు కానుంది. జూనియర్, మధ్య స్థాయి ఉద్యోగుల్లో దాదాపు 80% మందికి వేతనాల పెంపు ఉంటుంది. ఈ ఏడాది 12 వేల మంది ఉద్యోగులను తొలగిస్తామని టీసీఎస్ ప్రకటించిన వేళ వేతన పెంపు ప్రకటన చేయడం గమనార్హం. అయితే, ఏ స్థాయిలో వేతనాల పెంపు ఉంటుందనే విషయంపై కంపెనీ స్పష్టత ఇవ్వలేదు.

సీ3ఏ, దాని సమానమైన గ్రేడ్‌లలో అర్హులైన అసోసియేట్స్‌కు వేతన సవరణ ఉంటుందని ఉద్యోగులకు పంపిన ఇ-మెయిల్‌లో టీసీఎస్ సీహెచ్‌ఆర్‌ఓ మిలింద్ లక్కడ్, కాబోయే సీహెచ్‌ఆర్‌ఓ కె.సుదీప్ పేర్కొన్నారు. మరోవైపు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో 12,261 మంది ఉద్యోగులను అంతర్జాతీయంగా తొలగించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు టీసీఎస్ సీఈఓ కె.కృతివాసన్ ఇటీవల వెల్లడించిన సంగతి తెలిసిందే. అంతర్జాతీయ అనిశ్చితులు, ఏఐ టెక్నాలజీ మార్పుల కారణంగానే ఈ తొలగింపులు చేయాల్సి వస్తున్నట్లు తెలిపారు. మరోవైపు ఐటీ రంగంలో అతిపెద్ద సంస్థ అయిన టీసీఎస్ లేఆఫ్‌లు చేపడుతుండడంతో ఇతర కంపెనీలూ అదే బాటలో పయనించే అవకాశం ఉందన్న ఆందోళనలూ వ్యక్తమవుతున్నాయి.

# 750+ పరుగులు చేసినా

# 'టాప్ -10' నుంచి గిల్ ఔట్.. కారణమిదేనా?



: ఇంగ్లాండ్ - భారత్ ( ఐదో టెస్టు ముగిసిన రెండు రోజులకే ఐసీసీ ర్యాంకులు వెలువడ్డాయి. బౌలింగ్, బ్యాటింగ్‌లో ఇంగ్లాండ్ కంటే టీమ్‌ఇండియా ఆటగాళ్లే ఎక్కువ ఆధిపత్యం ప్రదర్శించారు. దీంతో ఐసీసీ ర్యాంకుల్లో ఆ ప్రభావం కనిపించినా.. ఒకేఒక్క ఆటగాడి విషయంలో ఇది తిరగబడటం గమనార్హం. అతడేమన్నా సరిగ్గా ఆడకుండా ఉన్నాడా? అంటే అదేం కాదు. ఈ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ అతడు. ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ నెగ్గిన ప్లేయర్. ఇప్పటికే అర్థమై ఉంటుందిగా అతడే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ . ఐసీసీ ర్యాంకుల్లో నాలుగు స్థానాలు దిగువకు పడిపోయాడు. సాధారణంగా బాగా ఆడితే ఆటోమేటిక్‌గా ర్యాంక్ పెరగాలి కానీ.. ఇలా జరిగిందేంటా? అని అభిమానుల్లో సందేహం మొదలైంది. అయితే, దీనికి కారణం ఉందని తాజా కథనాలను బట్టి తెలుస్తోంది.

ఒకే సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన రెండో కెప్టెన్‌గా శుభమన్ గిల్ నిలిచాడు. ఇంగ్లాండ్‌పై ఐదు టెస్టుల్లో 754 పరుగులు చేశాడు. క్రికెట్ దిగ్గజం డాన్ బ్రాడ్‌మన్ (801) తర్వాత గిల్‌దే రికార్డు. అయితే, ఐదో టెస్టుకు ముందు గిల్ ఐసీసీ ర్యాంకుల్లో 9వ స్థానంలో ఉన్నాడు. కానీ, చివరి మ్యాచులో అతడు కేవలం 32 పరుగులు మాత్రమే చేశాడు. ఇదే గిల్ ర్యాంక్‌పై గట్టి దెబ్బ కొట్టింది. ఇందులో కనీసం హాఫ్ సెంచరీ చేసి ఉన్నా అతడి రేటింగ్‌లో బాగా తేడా వచ్చేదే. మరోవైపు చివరి టెస్టులో సెంచరీ చేసిన యశస్వి జైస్వాల్ మూడు స్థానాలను మెరుగుపర్చుకోవడం గమనార్హం. గాయం కారణంగా దూరమైన రిషభ్ పంత్ ఒక స్థానం కిందికి పడిపోయాడు.

అట్కిన్సన్, టంగ్ విషయంలో ఇలా..

ఇంగ్లాండ్ - భారత్ మధ్య చివరి టెస్టులో ఐదు వికెట్ల ప్రదర్శన చేసిన ప్రతి బౌలరూ ఐసీసీ ర్యాంకుల్లో దూసుకురావడం విశేషం. ఇంగ్లాండ్ ఆటగాడు గస్ అట్కిన్సన్ కేవలం చివరి మ్యాచ్‌లోనే ఆడాడు. అయితే, ఐదు వికెట్ల ప్రదర్శన చేయడంతోపాటు మొత్తం 8 వికెట్స్ తీశాడు. దీంతో రెండు స్థానాలు మెరుగై కెరీర్‌లో తొలిసారి టాప్-10లోకి దూసుకొచ్చాడు. సిరీస్ ఆసాంతం అద్భుతంగా రాణించిన సిరాజ్ ఏకంగా 12 స్థానాలు దూసుకొచ్చి 15వ ర్యాంకులో నిలిచాడు. సిరాజ్ కూడా ఫైఫర్ తీశాడు. జోష్ టంగ్ కూడా చివరి మ్యాచ్‌లో 8 వికెట్లు తీశాడు. ఇందులో '5' వికెట్ల ప్రదర్శనా ఉంది. దీంతో 14 స్థానాలు మెరుగుపర్చుకొని 46వ ర్యాంకులోకి వచ్చాడు. అతడు మూడు మ్యాచుల్లో 19 వికెట్లు తీసి ఇంగ్లాండ్ తరఫున టాప్ వికెట్‌టేకర్‌గా నిలిచాడు.

# గంభీర్ కోచింగ్ చూశాక.. నాకప్పటి రోజులు గుర్తుకొచ్చాయ్: గ్యారీ కిరిస్టెన్



ఇంగ్లాండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌ను భారత్ 2-2తో సమం చేసింది. ఒకవేళ ఇందులోనూ ఓటమి పాలైతే ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు వచ్చేవే. వాటి ప్రభావం తన కోచ్ పదవి పైనా ఉండేది. కానీ, యువ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని టీమ్‌ఇండియా ఇంగ్లాండ్‌కు గట్టి పోటీనిచ్చిందనేది కాదనలేని వాస్తవం. అక్కడి పరిస్థితులపై అంతగా అవగాహన లేని కుర్రాళ్లతో కూడిన జట్టు అద్భుతాలే చేసింది. దీని వెనక కోచ్‌గా గంభీర్ పాత్ర కీలకమే. ఈక్రమంలో టీమ్‌ఇండియాతోపాటు కోచింగ్ బృందంపై మాజీ ప్రధాన కోచ్ గ్యారీ కిరిస్టెన్ ప్రశంసల వర్షం కురిపించాడు.

"భారత క్రికెట్ జట్టు ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌ను సమం చేయడం చాలా సంతోషంగా ఉంది. టీమ్‌ఇండియాకు ఇదొక గొప్ప సిరీస్. గంభీర్ కోచింగ్ బాగుంది. అతడి గురించి నాకు బాగా తెలుసు. ఈ యువ జట్టుతో అతడు సాధించిన ఘనత అద్భుతం. వారికి మద్దతుగా నిలుస్తూ మంచి ఫలితాలు రాబట్టాడు'' అని గ్యారీ వెల్లడించాడు.

అప్పుడు ఇషాంత్.. ఇప్పుడు అందర

''భారత జట్టుకు నేను కోచ్‌గా పనిచేసినప్పటి రోజులు మళ్లీ గుర్తుకొచ్చాయి. అప్పుడు లోయర్ ఆర్డర్‌లో ఇషాంత్ శర్మతో నెట్స్‌లో చాలా సమయం బ్యాటింగ్ ప్రాక్టీస్ చేయించా. అది ఆస్ట్రేలియాతో మ్యాచ్‌లో చాలా ప్రభావం చూపించింది. లక్ష్మణ్‌తో కలిసి జట్టును గెలిపించేందుకు ఉపయోగపడింది. ఇషాంత్ 48 బంతులు ఎదుర్కొన్నాడు. కోచ్‌గా నాకు చాలా సంతోషమేసింది. అసలు ఇషాంత్ అలా ఆడతాడని అతడూ ఊహించలేదు. ఇప్పుడు లోయర్ ఆర్డర్‌లో ఆకాశ్‌దీప్ కూడా హాఫ్ సెంచరీ సాధించాడు. ఇతర బ్యాటర్ల నుంచి అద్భుత పోరాటం చూశాం" అని గ్యారీ గుర్తుచేసుకున్నాడు. ఇంగ్లాండ్‌తో తొలి టెస్టు మినహా.. మిగతా మ్యాచుల్లో లోయర్ ఆర్డర్ పోరాడటం గమనార్హం.

2010లో ఆస్ట్రేలియాతో మ్యాచ్‌లో భారత్ లక్ష్యం 216 పరుగులు. కానీ, ఆసీస్ బౌలర్ల ధాటికి 124/8గా నిలిచింది. అలాంటి సమయంలో లక్ష్మణ్‌తో కలిసి ఇషాంత్ 81 పరుగుల భాగస్వామ్యం నిర్మించాడు. ఇషాంత్ 31 పరుగులు చేశాడు. విజయానికి మరో 11 పరుగులే అవసరమైన క్రమంలో.. ఇషాంత్ పెవిలియన్‌కు చేరాడు. అయితే, ప్రజ్ఞాన్ ఓజా (5)తో కలిసి లక్ష్మణ్ (73లి) అజేయంగా జట్టును గెలిపించాడు. చివరికి ఒక్క వికెట్‌తో టీమ్‌ఇండియా విజయం సాధించింది. గ్యారీ కిరిస్టెన్ మూడేళ్లపాటు ప్రధాన కోచ్‌గా వ్యవహరించాడు. ధోనీ నాయకత్వంలో టీమ్‌ఇండియా వన్డే ప్రపంచకప్‌ను నెగ్గింది కూడా కిరిస్టెన్ కోచింగ్ సమయంలోనే కావడం విశేషం.

# నేను సారీ చెప్పా.. మళ్లీ కలుద్దామంటూ పంత్ వాయిస్ నోట్ పంపాడు: క్రిస్ వోక్స్



ఇంగ్లాండ్ - భారత్ టెస్టు సిరీస్‌లో ఇద్దరు అందరి దృష్టిని ఆకర్షించారు. ఆ ఇద్దరూ గాయాలతోనే తమ జట్టు విజయం కోసం పోరాడారు. అందులో ఒకరు టీమ్‌ఇండియా ఆటగాడు రిషభ్ పంత్ కాగా.. మరొకరు ఇంగ్లాండ్ పేసర్ క్రిస్ వోక్స్. తీవ్రంగా గాయపడినా క్రీజ్‌లోకి వచ్చారు. పంత్‌కు పాదం గాయమైంది. క్రిస్‌వోక్స్ భుజం స్థానభ్రంశం కావడంతో ఒంటిచేత్తోనే బ్యాటింగ్ చేశాడు. ఐదు టెస్టుల సిరీస్ 2-2తో సమంగా నిలిచింది. చివరి మ్యాచ్ అనంతరం వోక్స్‌ను భారత క్రికెటర్లూ అభినందించారు. కెప్టెన్ గిల్, రిషభ్ పంత్ నుంచి తనకు సందేశాలు వచ్చాయని వోక్స్ వెల్లడించాడు.

"నొప్పితోనే బ్యాటింగ్‌కు రావడంపై శుభ్‌మన్ గిల్ నన్ను అభినందించాడు. సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నానని చెప్పాడు. ఐదో మ్యాచ్ ముగిసిన తర్వాత గిల్‌తో మాట్లాడా. నీకు ఇది గొప్ప సిరీస్‌గా నిలిచిపోతుందన్నా. బాగా ఆడావు. జట్టును ముందుండి నడిపించావని చెప్పా. బ్యాటింగ్‌లో రాణించి టీమ్‌కు మంచి సపోర్ట్ ఇచ్చావని అభినందించా. నేను బ్యాటింగ్‌కు రావాలనుకోవడం సరైందిగానే భావిస్తున్నా. ఇంకా 100 పరుగులు చేయాల్సిన తరుణంలో వెళ్లాల్సివచ్చినా బాధపడేవాడిని కాదు. కానీ, చివరికి మేం ఓడిపోవడం మాత్రం ఇప్పటికీ బాధిస్తుంది. నేనే కాదు ఇతర జట్ల ఆటగాళ్లూ ఇదే చేస్తారని అనుకుంటున్నా" అని వోక్స్ వెల్లడించాడు.

ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టాడు..

''నా ఫొటోకు రిషభ్‌పంత్ ఇన్‌స్టాగ్రామ్‌లో సెల్యూట్ ఎమోజీ పెట్టాడు. దానిని చూసి థాంక్యూ అని చెప్పా. మీ ప్రేమకు కృతజ్ఞుడిని. పాదం బాగానే ఉందని అనుకుంటున్నా అని రిప్లయ్ ఇచ్చా. దానికి పంత్ స్పందిస్తూ నాకు వాయిస్ మెసేజ్ పంపాడు. 'అంతా మంచే జరుగుతుందని ఆశిస్తున్నా. త్వరగా కోలుకోవాలి. తప్పకుండా మనం ఏదొక రోజు కలుద్దాం' అని పెట్టాడు. నేను కూడా పాదం అలా దెబ్బతిన్నందుకు సారీ చెప్పా" అని వోక్స్ తెలిపాడు. క్రిస్‌వోక్స్ బౌలింగ్‌లో రివర్స్ షాట్ కొట్టేందుకు యత్నించి పంత్ గాయపడిన సంగతి తెలిసిందే.


# గంభీర్ కోచింగ్ చూశాక.. నాకప్పటి రోజులు గుర్తుకొచ్చాయ్: గ్యారీ కిరిస్టెన్

: ఇంగ్లాండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌ను భారత్ 2-2తో సమం చేసింది. ఒకవేళ ఇందులోనూ ఓటమి పాలైతే ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు వచ్చేవే. వాటి ప్రభావం తన కోచ్ పదవి పైనా ఉండేది. కానీ, యువ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని టీమ్‌ఇండియా ఇంగ్లాండ్‌కు గట్టి పోటీనిచ్చిందనేది కాదనలేని వాస్తవం. అక్కడి పరిస్థితులపై అంతగా అవగాహన లేని కుర్రాళ్లతో కూడిన జట్టు అద్భుతాలే చేసింది. దీని వెనక కోచ్‌గా గంభీర్ పాత్ర కీలకమే. ఈక్రమంలో టీమ్‌ఇండియాతోపాటు కోచింగ్ బృందంపై మాజీ ప్రధాన కోచ్ గ్యారీ కిరిస్టెన్ ప్రశంసల వర్షం కురిపించాడు.


"భారత క్రికెట్ జట్టు ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌ను సమం చేయడం చాలా సంతోషంగా ఉంది. టీమ్‌ఇండియాకు ఇదొక గొప్ప సిరీస్. గంభీర్ కోచింగ్ బాగుంది. అతడి గురించి నాకు బాగా తెలుసు. ఈ యువ జట్టుతో అతడు సాధించిన ఘనత అద్భుతం. వారికి మద్దతుగా నిలుస్తూ మంచి ఫలితాలు రాబట్టాడు'' అని గ్యారీ వెల్లడించాడు.

అప్పుడు ఇషాంత్.. ఇప్పుడు అందరూ

''భారత జట్టుకు నేను కోచ్‌గా పనిచేసినప్పటి రోజులు మళ్లీ గుర్తుకొచ్చాయి. అప్పుడు లోయర్ ఆర్డర్‌లో ఇషాంత్ శర్మతో నెట్స్‌లో చాలా సమయం బ్యాటింగ్ ప్రాక్టీస్ చేయించా. అది ఆస్ట్రేలియాతో మ్యాచ్‌లో చాలా ప్రభావం చూపించింది. లక్ష్మణ్‌తో కలిసి జట్టును గెలిపించేందుకు ఉపయోగపడింది. ఇషాంత్ 48 బంతులు ఎదుర్కొన్నాడు. కోచ్‌గా నాకు చాలా సంతోషమేసింది. అసలు ఇషాంత్ అలా ఆడతాడని అతడూ ఊహించలేదు. ఇప్పుడు లోయర్ ఆర్డర్‌లో ఆకాశ్‌దీప్ కూడా హాఫ్ సెంచరీ సాధించాడు. ఇతర బ్యాటర్ల నుంచి అద్భుత పోరాటం చూశాం'' అని గ్యారీ గుర్తుచేసుకున్నాడు. ఇంగ్లాండ్‌తో తొలి టెస్టు మినహా.. మిగతా మ్యాచుల్లో లోయర్ ఆర్డర్ పోరాడటం గమనార్హం.

2010లో ఆస్ట్రేలియాతో మ్యాచ్‌లో భారత్ లక్ష్యం 216 పరుగులు. కానీ, ఆసీస్ బౌలర్ల ధాటికి 124/8గా నిలిచింది. అలాంటి సమయంలో లక్ష్మణ్‌తో కలిసి ఇషాంత్ 81 పరుగుల భాగస్వామ్యం నిర్మించాడు. ఇషాంత్ 31 పరుగులు చేశాడు. విజయానికి మరో 11 పరుగులే అవసరమైన క్రమంలో.. ఇషాంత్ పెవిలియన్‌కు చేరాడు. అయితే, ప్రజ్ఞాన్ ఓజా (5)తో కలిసి లక్ష్మణ్ (73లి) అజేయంగా జట్టును గెలిపించాడు. చివరికి ఒక్క వికెట్‌తో టీమ్‌ఇండియా విజయం సాధించింది. గ్యారీ కిరిస్టెన్ మూడేళ్లపాటు ప్రధాన కోచ్‌గా వ్యవహరించాడు. ధోనీ నాయకత్వంలో టీమ్‌ఇండియా వన్డే ప్రపంచకప్‌ను నెగ్గింది కూడా కిరిస్టెన్ కోచింగ్ సమయంలోనే కావడం విశేషం.



# కెరీర్లో ఉత్తమ ర్యాంకు

దుబాయ్: ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌లో అత్యధిక వికెట్లతో మెరిసిన భారత పేసర్ మహ్మద్ సిరాజ్ కెరీర్ అత్యుత్తమ ర్యాంకు సాధించాడు. బుధవారం ఐసీసీ ప్రకటించిన టెస్టు బౌలింగ్ జాబితాలో 12 ర్యాంకులు మెరుగైన సిరాజ్ 15వ స్థానంలో నిలిచాడు. నిరుడు జనవరిలో సిరాజ్ 16వ ర్యాంకు సాధించాడు. స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా నంబర్‌వన్ ర్యాంకును నిలబెట్టుకున్నాడు. బ్యాటింగ్‌లో యశస్వి జైస్వాల్ మూడు స్థానాలు మెరుగై అయిదో ర్యాంకు దక్కించుకున్నాడు. రిషబ్ పంత్ 8వ, శుభ్‌మన్ గిల్ 13వ స్థానాల్లో నిలిచారు. జో రూట్ (ఇంగ్లాండ్) నంబర్‌వన్ ర్యాంకింగ్‌తో కొనసాగుతున్నాడు.

హైదరాబాద్‌లో ఘనస్వాగతం

ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌లో హీరోచిత ప్రదర్శనతో ఆకట్టుకున్న భారత పేసర్ మహ్మద్ సిరాజ్ సొంతగడ్డపై అడుగుపెట్టాడు. బుధవారం శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న సిరాజ్‌కు అభిమానులు ఘన స్వాగతం పలికారు. సిరాజ్‌తో పాటు ఫీల్డింగ్ కోచ్ దిలీప్ ముందుగా లండన్ నుంచి ముంబయి చేరుకున్నారు. అక్కడి నుంచి హైదరాబాద్‌కు వచ్చారు. సిరాజ్ ఆటోగ్రాఫ్‌లు, సెల్ఫీల కోసం అభిమానులు ఎగబడగా.. అతను వేగంగా కారెక్కి ఇంటికి వెళ్లిపోయాడు.

# సిరాజ్ @ 15



దుబాయ్: ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌లో అత్యధిక వికెట్లతో మెరిసిన భారత పేసర్ మహ్మద్ సిరాజ్ కెరీర్ అత్యుత్తమ ర్యాంకు సాధించాడు. బుధవారం ఐసీసీ ప్రకటించిన టెస్టు బౌలింగ్ జాబితాలో 12 ర్యాంకులు మెరుగైన సిరాజ్ 15వ స్థానంలో నిలిచాడు. నిరుడు జనవరిలో సిరాజ్ 16వ ర్యాంకు సాధించాడు. స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా నంబర్‌వన్ ర్యాంకును నిలబెట్టుకున్నాడు. బ్యాటింగ్‌లో యశస్వి జైస్వాల్ మూడు స్థానాలు మెరుగై అయిదో ర్యాంకు దక్కించుకున్నాడు. రిషబ్ పంత్ 8వ, శుభ్‌మన్ గిల్ 13వ స్థానాల్లో నిలిచారు. జో రూట్ (ఇంగ్లాండ్) నంబర్‌వన్ ర్యాంకింగ్‌తో కొనసాగుతున్నాడు.

హైదరాబాద్‌లో ఘనస్వాగతం

ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌లో హీరోచిత ప్రదర్శనతో ఆకట్టుకున్న భారత పేసర్ మహ్మద్ సిరాజ్ సొంతగడ్డపై అడుగుపెట్టాడు. బుధవారం శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న సిరాజ్‌కు అభిమానులు ఘన స్వాగతం పలికారు. సిరాజ్‌తో పాటు ఫీల్డింగ్ కోచ్ దిలీప్ ముందుగా లండన్ నుంచి ముంబయి చేరుకున్నారు. అక్కడి నుంచి హైదరాబాద్‌కు వచ్చారు. సిరాజ్ ఆటోగ్రాఫ్‌లు, సెల్ఫీల కోసం అభిమానులు ఎగబడగా.. అతను వేగంగా కారెక్కి ఇంటికి వెళ్లిపోయాడు.

# పెద్ద సౌత్ స్టార్ నాకు క్షమాపణలు చెప్పాడు.. ఎందుకంటే: తమన్నా

అన్ని భాషల్లో స్టార్ హీరోల సరసన నటిస్తూ సినిమాలు, వెబ్ సిరీస్‌లతో అలరిస్తున్నారు నటి తమన్నా తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ తొలినాళ్లను గుర్తుచేసుకున్నారు. చిన్న వయసులోనే ఇండస్ట్రీకి వచ్చినట్లు తెలిపారు. ఆ సమయంలో ఎన్నో ఇబ్బందులు పడినట్లు చెప్పారు. అసౌకర్యంగా ఉందని చెప్పినందుకు తన స్థానంలో మరో నటిని ఎంపిక చేసినట్లు వెల్లడించారు.



"నేను ( చిన్న వయసులో ఇండస్ట్రీకి వచ్చాను కాబట్టి నాకేం తెలియదని అనుకునేవారు. నా విశ్వాసాన్ని దెబ్బతీయాలని చూశారు. ఇలా చాలాసార్లు జరిగింది. అవమానించడానికి ప్రయత్నించారు. పరిశ్రమకు వచ్చిన కొద్దికాలంలోనే ఓ పెద్ద సౌత్ స్టార్ సరసన నటించే అవకాశం వచ్చింది. ఆయనతో కొన్ని సన్నివేశాల్లో నటించేటప్పుడు అసౌకర్యంగా అనిపించింది. దర్శకనిర్మాతలకు నాకు ఇబ్బందిగా ఉందని, చేయలేనని చెప్పా. అప్పుడు ఆ అగ్రహీరో 'హీరోయిన్‌ను మార్చండి' అని నాపై కేకలు వేశాడు. ఎవరైనా మనల్ని అవమానించారని బాధపడుతూ మనం కూడా తిరిగి వాళ్లతో అలా ప్రవర్తించకూడదని మౌనంగా ఉన్నాను. ఆయన మాత్రం ఆరోజు సెట్‌లోనే అందరి ముందు పెద్దగా కేకలు వేశాడు. మరుసటిరోజు తనంతటతానే నా వద్దకువచ్చి క్షమాపణలు చెప్పాడు. తనకు కోపం వచ్చిందని అందుకే అరిచినట్లు తెలిపాడు. నాతో అలా ప్రవర్తించి ఉండకూడదని పశ్చాత్తాపపడ్డాడు" అని తమన్నా తెలిపారు. అయితే, ఆ బిగ్ సౌత్‌స్టార్ పేరు మాత్రం ఆమె చెప్పలేదు.

2005లో 'చాంద్ సా రోష్ చెహ్రా' అనే సినిమాతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చారు తమన్నా ( . ఆ తర్వాత 'శ్రీ' సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులను పలకరించారు. 'హ్యాపీడేస్'తో మంచి గుర్తింపు రావడంతో వరుస అవకాశాలు వచ్చాయి. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో అగ్రహీరోల సరసన నటించారు. తాజాగా 'రైడ్ 2'తో ఓ ప్రత్యేక పాటలో అలరించిన ఆమె ప్రస్తుతం నాలుగు హిందీ సినిమాల్లో నటిస్తున్నారు. ఇవన్నీ సెట్స్‌పై ఉన్నాయి. తెలుగులో ఇటీవల 'ఓదెల 2'తో శివశక్తిగా మెప్పించారు.

మరోవైపు తమన్నా తాజాగా చెప్పిన బ్యూటీ సీక్రెట్ నెట్టింట చర్చకు దారితీసింది. మొటిమలు తగ్గాలంటే సలైవా రాసుకోవాలని ఆమె సూచించారు. అందులో యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయని తెలిపారు. అవి మొటిమలతో పోరాడతాయని అయితే ఇది తన వ్యక్తిగత పర్సనల్ చిట్కా అని వెల్లడించారు. ఈ చిట్కాను పాటించొద్దంటూ పలువురు చర్మ వైద్యనిపుణులు సోషల్ మీడియాలో వీడియోలు చేయడంతో ఈ బ్యూటీ చిట్కా టాపిక్‌గా మారింది.

# నా మంచితనమే వాటికి సమాధానం- చిరంజీవి



చుక్కపల్లి సురేశ్, తేజ సజ్జా, చిరంజీవి, సంయుక్తా మేనన్

లసామాజిక మాధ్యమాల్లో వచ్చే విమర్శలపై తాను మాట్లాడకపోయినా తాను చేసిన మంచే మాట్లాడుతుందని కథానాయకుడు చిరంజీవి అన్నారు. ఫీనిక్స్ ఫౌండేషన్, చిరంజీవి ఛారిటబుల్ ట్రస్ట్ భాగస్వామ్యంలో బుధవారం హైదరాబాద్‌లో బ్లడ్ డొనేషన్ డ్రైవ్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి చిరంజీవి, తేజ సజ్జా, సంయుక్తా మేనన్ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిరు రక్తదానం చేసిన వాళ్లందరికీ ధన్యవాదాలు తెలిపారు. రక్తదానం పేరు చెప్పగానే తాను గుర్తొస్తున్నానంటే అది తన పూర్వజన్మ పుణ్యమన్నారు. ఓ జర్నలిస్ట్ రాసిన ఆర్టికల్ వల్లే తనకు బ్లడ్ బ్యాంక్ పెట్టాలనే ఆలోచన వచ్చిందని గుర్తు చేసుకున్నారు. ఈ క్రమంలోనే తనపై విమర్శలు చేసిన ఓ రాజకీయ నాయకుడి గురించి ప్రస్తావించారు. "నేను రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉంటున్నా. ఈ మధ్య ఓ నాయకుడు నన్ను అకారణంగా మాటలన్నాడు. ఆ తర్వాత ఆయన ఓ ప్రాంతానికి వెళ్తే ఓ మహిళ ఆయనకు ఎదురు తిరిగింది. 'చిరంజీవిని అన్నన్ని మాటలనాలని మీకెందుకు అనిపించింద'ని భావోద్వేగానికి గురైంది. ఆ తర్వాత ఆమె వివరాలు కనుక్కున్నా. ఒకప్పుడు చిరంజీవి బ్లడ్ బ్యాంక్ ద్వారా ఆమె బిడ్డ ప్రాణాలు నిలిచాయని అందుకే నేనంటే గౌరవమని తెలిపింది. ఆ మాటలు విని నా మది ఉప్పొంగింది. నేను చేసే మంచి పనులు, నాపై చూపే అభిమానుల ప్రేమే నా రక్షణ కవచాలు. నన్ను విమర్శించే వాళ్లకు నేను సమాధానమివ్వాల్సిన అవసరం లేదు. నా మంచితనమే మాట్లాడుతుంది. నాలా మంచి పనులు చేసే తమ్ముళ్లకు నేనెప్పుడూ సాయంగా ఉంటాను" అని చిరంజీవి చెప్పారు. ఈ కార్యక్రమంలో హీరో తేజ సజ్జా కూడా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా సేకరించిన రక్తాన్ని భారత ఆర్మీకి అందివ్వనున్నారు. ఈ కార్యక్రమంలో ఫీనిక్స్ గ్రూప్ ఛైర్మన్ చుక్కపల్లి సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

# సీతమ్మోరు లంకా దహనం చేస్తే ఎట్టుంటదో సూద్దురు

"పది మంది బతుకుల్ని నాశనం చేసే బతుకు బతుకేనా" అని ప్రశ్నిస్తోంది నటి అనుష్క. ఇప్పుడామె ప్రధాన పాత్రధారిగా క్రిష్ జాగర్లమూడి తెరకెక్కించిన చిత్రం 'ఘాటి'. యూవీ క్రియేషన్స్ సమర్పణలో రాజీవ్ రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి సంయుక్తంగా నిర్మించారు. విక్రమ్ ప్రభు, జగపతిబాబు, చైతన్యరావు తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా సెప్టెంబరు 5న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే బుధవారం ఈ చిత్ర ట్రైలర్‌ను విడుదల చేశారు. "ఈ ఘాట్లలో ఘాటీలు ఉంటారు సర్. బ్రిటిష్ కాలంలో కొండలు బద్దలు కొట్టి రక్తంతో రోడ్లు వేసేవాళ్లు. ఇప్పుడు గంజాయి మోసే కంచర గాడిదలు" అంటూ ఓ వ్యక్తి చెప్పే వాయిస్ ఓవర్‌తో మొదలైన ట్రైలర్.. ఈ చిత్ర కథ, పాత్రలపై ఓ స్పష్టత ఇచ్చింది. ఆంధ్రా – ఒడిశా సరిహద్దుల్లో జరిగే కథ ఇది. అనుష్క, విక్రమ్ ప్రభు గంజాయి స్మగ్లింగ్ చేసే ఘాటీలుగా కనిపించారు. వాళ్లు తాము చేస్తున్న పని తప్పని తెలుసుకుని ఆ నేర వృత్తి నుంచి బయటకొచ్చి.. గంజాయి ముఠాను నడిపించే వ్యవస్థపై తిరుగుబాటుకు సిద్ధపడినప్పుడు ఏం జరిగింది? వాళ్లకు ఎదురైన సవాళ్లేంటి? అన్నది ప్రచార చిత్రంలో ఆసక్తికరంగా చూపించారు. అనుష్క ( ఇందులో యాక్షన్ కోణంలో సాగే శక్తిమంతమైన పాత్రలో అలరించనుంది. "సీతమ్మోరు లంకా దహనం చేస్తే ఎట్టుంటదో సూద్దురుగాని" అంటూ ట్రైలర్ ఆఖర్లో వినిపించిన డైలాగ్ ఆకర్షణగా నిలిచింది. ఈ సినిమాకి సాగర్ నాగవెల్లి సంగీతమందించారు.




# అభిమాని పాదాలకు మొక్కిన రణ్‌వీర్ సింగ్

బాలీవుడ్ హీరో రణ్‌వీర్ సింగ్ ( జనాల హృదయాలను గెలుచుకున్నారు. అయితే ఈ ఘటన సినిమా సన్నివేశంలోనిది కాదు. నిజ జీవితంలో ఓ పెద్దావిడను గౌరవించి.. తన ప్రవర్తనతో ఆకట్టుకున్నారు. బుధవారం రాత్రి.. రణ్‌వీర్, ముంబయిలోని ఓ డబ్బింగ్ స్టూడియోకు వెళ్లారు. బయటకు వచ్చే క్రమంలో అక్కడే తనకోసం ఎదురుచూస్తున్న ఓ అభిమానిని గమనించారు.

ఆమె తన కన్నా వయసులో పెద్దావిడ కావడంతో.. వెంటనే ఆ అభిమాని పాదాలకు నమస్కరించారు రణ్‌వీర్. తర్వాత కాసేపు ఆమెతో ఆప్యాయంగా ముచ్చటించారు. అనంతరం ఆ అభిమానికి వీడ్కోలు పలికి రణ్‌వీర్‌సింగ్ అక్కడినుంచి వెళ్లిపోయారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. రణ్‌వీర్‌సింగ్ మంచితనానికి నెటిజన్లు ఫిదా అయ్యారు. ఆయన ఆ పెద్దావిడను గౌరవించిన విధానాన్ని పొగుడుతూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. లైక్‌లు కొడుతూ వీడియోను షేర్ చేస్తున్నారు. ఈ వీడియోలో ఆయన పొడవాటి జుట్టు, గుబురు గడ్డంతో కనిపించారు.



రణ్‌వీర్ సింగ్ ప్రస్తుతం 'ధురంధర్'తో ( బిజీగా ఉన్నారు. ఇదో థ్రిల్లర్, యాక్షన్ డ్రామా చిత్రం అని తెలుస్తోంది. ఈ సినిమాలో ఆయన ఓ స్పైగా కనిపించనున్నారు. పాకిస్థాన్‌లో భారత్ కోసం పనిచేసే అండర్ కవర్ ఏజెంట్ పాత్ర పోషించనున్నారని సమాచారం. ఈ చిత్రానికి సంబంధించి ఫస్ట్ లుక్ టీజర్ గత నెలలోనే విడుదలైంది. ఇందులో రణ్‌వీర్ లుక్స్ అదిరిపోయాయి. పొడవైన జుట్టు, చేతిలో గన్‌తో కనిపించారు. టీజర్‌ను బట్టి ఈ మూవీలో భారీ యాక్షన్ సన్నివేశాలున్నట్లు తెలుస్తోంది. సంజయ్ దత్ ఆర్.మాధవన్అక్షయ్ కన్నా, అర్జున్ రాంపాల్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. తమిళ నటి.. సారా అర్జున్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. 'ధురంధర్' డిసెంబర్ 5న థియేటర్లలో విడుదలవుతుందని చిత్రబృందం ప్రకటించింది. ఈ చిత్రానికి ఆదిత్య ధర్ దర్శకత్వం వహిస్తున్నారు.

# సాబ్... రెండో భాగం ఉంది




ప్రభాస్ చిత్రమంటే రెండు భాగాలు పక్కా అనేది పరిపాటిగా మారిపోయింది. ఇప్పటికే ఆయన 'కల్కి 2', 'సలార్ 2' సినిమాలు చేయాల్సి ఉన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న 'ది రాజాసాబ్'కి కూడా రెండో భాగమున్నట్లు ఇప్పటికే వార్తలొచ్చాయి. తాజాగా దీనిపై చిత్ర నిర్మాత టీజీ విశ్వప్రసాద్ స్పష్టత ఇచ్చారు. 'రాజాసాబ్ 2' ఉంటుందని.. కాకపోతే ఇది తొలి భాగానికి కొనసాగింపులా ఉండదని.. థీమ్, సెటప్ ఒకే తరహాలో ఉంటాయని విశ్వప్రసాద్ చెప్పారు. అనంతరం విడుదల తేదీ విషయమై స్పందిస్తూ.. ప్రభాస్ అభిమానులు, తెలుగు మార్కెట్ వర్గాలు ఈ సినిమా సంక్రాంతి సందర్భంగా జనవరి 9న తీసుకు రావాలని కోరుతున్నారని.. హిందీ ప్రేక్షకులు మాత్రం డిసెంబరు 5న విడుదల చేయాలని కోరుతున్నారని చెప్పారు. ఏదేమైనా తాము అనుకున్న తేదీకే సినిమాని తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామన్నారు. అక్టోబరు నాటికి మొత్తం చిత్రీకరణ పూర్తి కానుందని విశ్వప్రసాద్ తెలియజేశారు. ఈ సినిమాలో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ కథానాయికలుగా నటిస్తుండగా.. సంజయ్ దత్ ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. తమన్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు.

# ఆధునిక ప్రపంచంలో విషమ సంస్కృతి..

## (పసి మొగ్గలను చిదిమేస్తున్న భయంకర ఆచారం)

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్, ఆగష్టు 07 ( భారత శక్తి ) :
భారతదేశంలో, పురాతన కాలం నుండి బాల్య వివాహాలు ఆచరించబడుతున్నాయి, ఇక్కడ చిన్నపిల్లలు, టీనేజర్లు వారి శారీరక, మానసిక పరిపక్వతకు ముందే వివాహం చేసుకుంటారు. కొంతమంది తల్లిదండ్రులు బాల్య వివాహాలకు అంగీకరించడానికి అనేక కారణాలు ఉన్నాయి.. కొన్ని కారణాలు ఆర్థిక అవసరం కూడా.. వారి కుమార్తెలకు పురుషుల రక్షణ, పిల్లలను కనడం లేదా అణచివేసే సాంప్రదాయ విలువలు, నిబంధనలు కూడా ఒక కారణం కావచ్చు. కొన్ని సంస్థల అధ్యయనం ప్రకారం బాల్య వివాహం అనేది 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న అమ్మాయి లేదా అబ్బాయి వివాహం అని చెప్పబడింది.. అధికారిక వివాహాలు, అనధికారిక యూనియన్లు రెండింటినీ సూచిస్తుంది.. దీనిలో 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు వివాహం చేసుకున్నట్లుగా భాగస్వామితో నివసిస్తున్నారు.



భారతదేశంలో, బాల్య వివాహ నిషేధ చట్టం, 2006 ప్రకారం.. ఒక పిల్లవాడిని "పురుషుడు ఇరవై ఒక్క సంవత్సరాలు పూర్తి చేసుకోని వ్యక్తి, స్త్రీ పద్దెనిమిది సంవత్సరాలు పూర్తి చేసుకోని వ్యక్తి" అని నిర్వచించారు. చట్టబద్ధమైన వయస్సు పరిమితి కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల మధ్య జరిగే ఏదైనా వివాహం చెల్లదని ఈ చట్టం ప్రకటిస్తుంది. మైనర్ల మధ్య బాల్య వివాహాలను అనుమతించడం లేదా నిర్వహించడం లేదా పెద్దలతో మైనర్లను వివాహం చేసుకోవడం వంటి వివిధ నేరాలకు శిక్షలను కూడా ఈ చట్టం అందిస్తుంది. అయినప్పటికీ, దేశవ్యాప్తంగా బాల్య వివాహం ఇప్పటికీ విస్తృతంగా ఉంది. ముఖ్యంగా రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, జార?ండ్, ఛత్తీస్‌గఢ్, బీహార్, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు ఇప్పటికీ మహిళల సగటు వివాహ వయస్సు చట్టబద్ధమైన పద్దెనిమిది సంవత్సరాల కంటే తక్కువగా ఉన్నాయి. బాల్య వివాహం ఎక్కువగా జరిగే రాష్ట్రాలు కూడా అధిక జనాభా కలిగి ఉంటాయి. భారతదేశంలో బాల్య వివాహం జనాభా నియంత్రణకు తీవ్రమైన ప్రభావాలను కలిగి ఉంది.. ఎందుకంటే కౌమార వధువులకు అధిక సంతానోత్పత్తి, అనేక అవాంఛిత గర్భాలు వచ్చే అవకాశం ఉంటుంది..

బాల్య వివాహ చట్టం, 2006 :
భారతదేశంలో చాలా కాలంగా బాల్య వివాహం ఒక సమస్యగా ఉంది. సాంప్రదాయ, సాంస్కృతిక, మతపరమైన ఆచారాలలో దాని మూలాలు ఉన్నందున దీనిని ఎదుర్కోవడం కష్టతరమైన పోరాటం. బాల్య వివాహం వరకట్నం, బాల్య వితంతువు వంటి ఇతర సమస్యలతో కూడా ముడిపడి ఉంది. ఇది పోషకాహార లోపం, తల్లుల ఆరోగ్యం సరిగా లేకపోవడం, అధిక సంతానోత్పత్తి, అందువల్ల అధిక జనాభాతో కూడా ముడిపడి ఉంది. ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశం ఏమిటో తెలుసుకుందాం..

ఈ చట్టం ప్రకారం ఇరవై ఒక్క సంవత్సరాలు నిండని మగ పిల్లవాడు, పద్దెనిమిది సంవత్సరాలు నిండని ఆడ పిల్లవాడు. బాల్య వివాహం అనేది ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగే ఒప్పందం, వీరిలో ఒకరు లేదా ఇద్దరూ బిడ్డలు. ఈ చర్యకు ముందు లేదా తరువాత జరిగిన బాల్య వివాహాన్ని వివాహ సమయంలో బాలుడిగా ఉన్న వ్యక్తి రద్దు చేయవచ్చు. కానీ బాలుడిగా ఉన్న వ్యక్తి పరిపక్వత చెంది రెండవ సంవత్సరం పూర్తి కావడానికి ముందే వివాహం రద్దు చేయబడాలి.


భర్త అయితే, ఆమె తిరిగి వివాహం చేసుకునే వరకు ఆమె భరణానికి అతను లేదా అతని కుటుంబం బాధ్యత వహించాలని కోర్టు నిర్ణయించవచ్చు. భరణ%శీ%మొత్తాన్ని జిల్లా కోర్టు నిర్ణయిస్తుంది. వివాహం నుండి ఎవరైనా పిల్లలు జన్మించినట్లయితే, బిడ్డ ఎక్కడ నివసిస్తుంది..? ఏ తల్లి దండ్రులతో, సందర్శనలను ఎలా నిర్వహిస్తారనేది పిల్లల ఉత్తమ ప్రయోజనం కోసం కోర్టు విచక్షణ. బిడ్డకు భరణం అందించాలని కూడా పార్టీలలో ఒకరిని కోర్టు నిర్ణయించవచ్చు. వివాహం రద్దయ్యే ముందు గర్భం దాల్చిన ప్రతి బిడ్డను చట్టబద్ధమైన బిడ్డగా పరిగణిస్తారు.

పద్దెనిమిది సంవత్సరాలు పైబడిన పురుషుడు బాల్య వివాహం చేసుకుంటే రెండు సంవత్సరాల జైలు శిక్ష, లేదా రూ. లక్ష వరకు జరిమానా విధించబడుతుంది. బాల్య వివాహం జరిపించే, నిర్వహించే లేదా దర్శకత్వం వహించే వ్యక్తికి కూడా అదే శిక్ష విధించబడుతుంది. వేరే విధంగా నిరూపించబడకపోతే, పిల్లల తల్లిదండ్రులు లేదా సంరక్షకులు బాల్య వివాహాన్ని నిరోధించడంలో విఫలమయ్యారని భావిస్తారు.. అందువల్ల వారు కూడా జవాబుదారీగా ఉంటారు.



ఒక పార్టీ నుండి పిటిషన్ లేకుండా కూడా బాల్య వివాహం చెల్లదని భావించే కొన్ని పరిస్థితులు ఉన్నాయి. ఒక పిల్లవాడిని ఆమె లేదా అతని తల్లి దండ్రులు లేదా సంరక్షకుల నుండి దూరంగా నిర్బంధించి, వేరే ప్రదేశానికి వెళ్లమని బలవంతం చేసి, వివాహం చేసి అమ్మేసినా, లేదా వివాహం చేయించి, ఆ తర్వాత వారిని అనైతిక ప్రయోజనాల కోసం ఉపయోగించుకున్నా లేదా అక్రమ రవాణా చేసినా, ఆ వివాహం చెల్లదు. ఒక అధికారి లేదా ఏ వ్యక్తి అయినా దరఖాస్తు చేసుకున్న తర్వాత, ఒక సంస్థ లేదా వ్యక్తుల సంఘం సభ్యుడు సహా ఏ వ్యక్తిపైనైనా అనుమానిత బాల్య వివాహాన్ని నిషేధిస్తూ నిషేధాజ్ఞ జారీ చేసే అధికారం కోర్టుకు ఉంది. కోర్టు తనంతట తానుగా అనుమానిత బాల్య వివాహానికి వ్యతిరేకంగా చర్య తీసుకోవచ్చు, కానీ ఆ నిషేధానికి ప్రతిస్పందించడానికి ఆ వ్యక్తి లేదా సంఘానికి సమయం ఇవ్వాలి. నోటీసు లేదా నిషేధాన్ని విస్మరించడం శిక్షార్హమైన నేరం. నిషేధం తర్వాత కూడా వివాహం జరిగితే, అది స్వయంచాలకంగా రద్దు అవుతుంది.

ఈ చట్టం ప్రకారం బాల్య వివాహ నిషేధ అధికారిని నియమించాల్సి ఉంటుంది. బాల్య వివాహ నిషేధ అధికారి తమ అధికార పరిధిలో బాల్య వివాహాలు జరగకుండా చూసుకోవడానికి ఆయన బాధ్యత వహిస్తారు. కోర్టులను ఆశ్రయించడం, ప్రజలకు వ్యతిరేకంగా సాక్ష్యాలను సేకరించడం, బాల్య వివాహాల ప్రతికూల ప్రభావాల గురించి అవగాహన కల్పించడం, బాల్య వివాహాలకు సంబంధించిన డేటాను సేకరించడం వంటివి ఆయన బాధ్యత. ఈ చట్టంలో బాల్య వివాహ నిషేధ అధికారిని ప్రభుత్వ సేవకుడిగా పరిగణిస్తారు.



ఈ చట్టం యొక్క నియమాలను సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించాలి. ఈ చట్టం హిందూ వివాహ చట్టం, 1955 ను దాని నిబంధనలకు అనుగుణంగా సవరించాలని, బాల్య వివాహ నిరోధక చట్టం, 1929 ను రద్దు చేయాలని కోరుతుంది. అయితే ఎన్ని చట్టాలు వచ్చినా.. సమాజంలో మార్పు రావాలి.. ముఖ్యంగా తల్లి దండ్రుల్లో మార్పు రావాలి.. తమ ఆర్థిక స్థోమత గుర్తెరిగి అధిక సంతానానికి ఫుల్ స్టాప్ పెట్టాలి.. ఆడపిల్లలకు భరోసా ఇవ్వాలి.. చదువు చెప్పించాలి.. సమాజంపై చట్టాలపై అవగాహన కల్పించాలి.. యుక్తవయసు వచ్చాక పిల్లలకు తమ శరీరంపై అవగాహన కలుగుతుంది.. దాంపత్య జీవితం అంటే ఏమిటో తెలుస్తుంది.. గర్భం దాల్చడం, పిల్లల్ని కనడం లాంటి విషయాలను సులువుగా అర్థం చేసుకోగలుగుతారు..

అప్పుడు ఆరోగ్య సంరక్షణ కూడా సాధ్యం అవుతుంది.. చదువుతో సమాజాన్ని అర్థం చేసుకోవడం వలన ఎలా జీవించాలో తెలుస్తుంది.. ఇలాంటి అవగాహనా కార్యక్రమాలను చేపట్టాలని " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ " సంకల్పించింది.. దీనికి మీరంతా చేయూతనిస్తే బాల్య వివాహాలను అరికట్టడం పెద్ద కష్టమేమీ కాదు..



## మెడికల్ కాలేజీలో గంజాయి కలకలం.. 9 మంది విద్యార్థులకు డ్రగ్స్ పాజిటివ్

12లో

హైదరాబాద్: ఆగష్టు 07 ( భారత శక్తి ) :
నగరంలోని మెడిసిటీ మెడికల్ కాలేజీలో గంజాయి కలకలం రేపింది. 'ఈగల్' పోలీసులు నిర్వహిస్తోన్న ఆపరేషన్‌లో కాలేజీకి గంజాయి సరఫరా చేస్తున్న ఇద్దరిని అరెస్టు చేశారు. ఈ క్రమంలో డ్రగ్స్ కొనుగోలు చేస్తున్న 82 మంది వినియోగదారులను పోలీసులు గుర్తించారు. వారిలో 32 మంది మెడిసిటీ మెడికల్ కాలేజీ విద్యార్థులు ఉన్నట్లుగా తేలింది.

24 మంది విద్యార్థులకు డ్రగ్స్ టెస్టు చేయగా.. 9 మందికి పాజిటివ్ వచ్చింది. వీరిలో ఇద్దరు అమ్మాయిలు ఉన్నారు. వీరంతా హాస్టల్‌లో ఉంటూ చదువుకుంటున్నారు. దీంతో ఈగల్ పోలీసులు, మెడిసిటీ కాలేజీ యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. డ్రగ్స్ వాడినట్లు తేలిన 9 మంది విద్యార్థులను డీ-అడిక్షన్ సెంటర్‌కు పంపించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు విద్యాసంస్థల్లో ఆకస్మిక తనిఖీలు కొనసాగిస్తామని ఈగల్ అధికారులు వెల్లడించారు.

కర్ణాటకలోని బీదర్‌కు చెందిన జరీనా బాను, అరఫాత్ అహ్మద్‌ఖాన్ గంజాయిని హైదరాబాద్‌కు తీసుకొచ్చి పలువురు పెడ్లర్లతో సరఫరా చేయిస్తున్నారు. నిందితుల బ్యాంక్ ఖాతాలు పరిశీలించగా.. రూ. 1.5కోట్ల అనుమానాస్పద లావాదేవీలు వెలుగులోకి వచ్చాయి. అందులో రూ. 26లక్షలు హైదరాబాద్‌కు చెందిన 51 మంది పెడ్లర్లు, మిగిలిన నగదు.. దాదాపు 100 మంది మధ్య లావాదేవీలు జరిగినట్లు అధికారులు గుర్తించారు. ఆ వంద మందిలో ఈ 32 మంది మెడికల్ విద్యార్థులు ఉన్నట్లు తెలిపారు.



## అడ్డదారుల్లో ఉద్యోగాలు రావు.. 3038 పోస్టుల భర్తీకి కసరత్తు

హైదరాబాద్: టీజీఎస్‌ఆర్టీసీలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఉద్యోగార్థుల్ని కొందరు మోసం చేస్తున్నట్లుగా యాజమాన్యం దృష్టికి వచ్చిందని ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతి మేరకు తమ సంస్థలో 3038 పోస్టుల భర్తీకి సంబంధించిన కసరత్తు మొదలైనట్లు ప్రకటించారు. ఈ పోస్టులకు ప్రభుత్వ నియామక బోర్డుల ద్వారా నోటిఫికేషన్ త్వరలోనే వెలువడనుందన్నారు. ఈ నియామక ప్రక్రియ మెరిట్ ఆధారంగా పారదర్శకంగా జరుగుతుందని ఆయన ఓ ప్రకటనలో వెల్లడించారు. "అడ్డదారుల్లో ఎవరికీ కూడా ఉద్యోగాలు రావు. ఉద్యోగాలు ఇప్పిస్తామని ప్రలోభాలకు గురిచేసి డబ్బులు వసూలు చేసే దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని ఉద్యోగార్థులకు విజ్ఞప్తి చేస్తున్నాం. ఆర్టీసీలో ఉద్యోగాల పేరిట ఎవరైనా మిమ్మల్ని సంప్రదిస్తే వెంటనే యాజమాన్యం దృష్టికి తీసుకొచ్చి, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సంస్థ సూచిస్తోంది" అని పేర్కొన్నారు.

## బీసీ రిజర్వేషన్లను ఆ రెండు పార్టీలు అడ్డుకుంటున్నాయి: సీఎం



దిల్లీ:ఆగష్టు 07 ( భారత శక్తి ) :
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీ మేరకు తమ ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరిలో కులగణన చేపట్టిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి () తెలిపారు. ఆ సర్వే లెక్కల ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు) ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, పలువురు మంత్రులతో కలిసి సీఎం మాట్లాడారు.

"బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు రూపొందించి రాష్ట్రపతికి పంపాం. ఆ రిజర్వేషన్లపై పోరాడేందుకే దిల్లీకి వచ్చాం. జంతర్ మంతర్ వద్ద మహా ధర్నా నిర్వహించి కేంద్రాన్ని నిలదీశాం. గల్లీలో కాదు.. దిల్లీలోనే తేల్చుకుందామని దేశ రాజధానికి వచ్చాం. ఈ ధర్నాకు 100 మంది ఎంపీలు మద్దతు ఇచ్చారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ రాకుండా ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్‌షా అడ్డుకున్నారు. ఆ అపాయింట్‌మెంట్ కోసం మంత్రివర్గం మొత్తం ఎదురు చూస్తోంది. రాష్ట్రపతిని కలిసే అవకాశం మాకు ఇవ్వకపోవడం శోచనీయం. ముస్లిం రిజర్వేషన్ల సాకుతో ఓబీసీ రిజర్వేషన్లను అడ్డుకునేందుకు భాజపా చూస్తోంది. ముస్లింలకు రిజర్వేషన్లు ఇవ్వొద్దని ఆ పార్టీ భావిస్తే అలాగే చట్టం చేయండి.

కాంగ్రెస్‌ను దెబ్బతీయాలని భాజపా)తో భారత రాష్ట్ర సమితి (%దీ=ా%) అంటకాగుతోంది. భాజపా తప్పిదాలను భారత రాష్ట్రసమితి నేతలు ఎందుకు ప్రశ్నించడం లేదు. మా ధర్నాలో ఆ పార్టీ రాజ్యసభ ఎంపీలు పాల్గొనలేదు సరికదా.. మమ్మల్ని అవహేళన చేస్తున్నారు. తాటిచెట్టంత పెరిగితే కాదు.. ఆవగింజంత అవగాహన కూడా ఉండాలి. బీసీ రిజర్వేషన్లను ఆ రెండు పార్టీలు అడ్డుకుంటున్నాయి. వారిని బీసీ ద్రోహులుగా తెలంగాణ సమాజం భావిస్తోంది. ఏ సమస్యను దీర్ఘకాలం వాయిదా వేసినా అది మిమ్మల్నే బలితీసుకుంటుంది. ఇప్పటికైనా ఈ బిల్లులకు ఆమోదం తెలపాలి. 42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధించాలని దిల్లీకి వచ్చాం. మూడు రోజులుగా ప్రయత్నాలు చేస్తున్నాం.

కేంద్రం నుంచి ఏమాత్రం సహకారం అందడం లేదు. భారత రాష్ట్ర సమితి బీసీలకు నైతిక మద్దతు కూడా ఇవ్వడం లేదు. ఆ రెండు పార్టీలకు క్షేత్రస్థాయిలో ప్రజలు గుణపాఠం చెప్పేలా కాంగ్రెస్ భవిష్యత్ కార్యాచరణ ఉంటుంది" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## జస్టిస్ వర్మకు సుప్రీంకోర్టులో చుక్కెదురు: పిటిషన్ కొట్టివేత..

తన ఇంట్లో భారీ మొత్తంలో లెక్కలో లేని సొమ్ము బయటపడిన కేసులో అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్‌వర్మకు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. తనపై నిర్వహించిన అంతర్గత దర్యాప్తు నివేదికను సవాలు చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టేసింది. భారీ మొత్తంలో నగదు బయటపడటంతో ఆయన్ను తొలగించాలని సదరు నివేదిక సిఫార్సు చేసిన విషయం తెలిసిందే. జస్టిస్ వర్మ పక్షాన వాదనలు వినిపించేందుకు సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, ముకుల్ రోహత్గి హాజరయ్యారు.

తాజాగా సుప్రీంకోర్టు నిర్ణయంతో పార్లమెంట్‌లో ఆయనపై అభిశంసన చేపట్టేందుకు మార్గం సుగమమైంది. జస్టిస్ వర్మను విధుల నుంచి తొలగించాలని నాటి సీజేఐ సంజీవ్‌ఖన్నా రాష్ట్రపతి, ప్రధానికి సిఫార్స్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా జస్టిస్ వర్మ పిటిషన్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా, ఏజీ మాషితో కూడిన ధర్మాసనం వాదనలు విన్నది. అనంతరం జస్టిస్ వర్మ పిటిషన్‌ను సమర్థించలేమని తేల్చిచెప్పింది.

## కేంద్ర ఎన్నికల సంఘం అధికారులతో భారత రాష్ట్ర సమితి నేతల భేటీ

%దిల్లీ: కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) అధికారులతో భారత రాష్ట్ర సమితి ప్రతినిధి బృందం భేటీ అయింది. ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆధ్వర్యంలో నేతలు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఎన్నికల సంస్కరణలపై ఇప్పటికే సమర్పించిన వివిధ అభ్యర్థనలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి సంబంధిత అంశాలపై ఈ భేటీలో భారత రాష్ట్ర సమితి నేతలు తమ అభిప్రాయాలను ఈసీఐకి తెలిపినట్లు సమాచారం.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy